www.prajapaksham.in

PRAJAPAKSHAM ★★★

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

8th ANNIVERSARY 22nd October, 2026

సంపుటి 09, సంచిక: 309 | శుక్రవారం | 09-10-2026 | ఖమ్మం

Published from: **Khammam, Hyderabad, Karimnagar, Mahabubnagar**

పేజీలు: 12+8 | వెల రూ. 5.00











# పారని 'పాతికేళ్ళ' పాచిక

ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వ అధికార పదవులు చేపట్టి బుధవారానికి పాతికేళ్ళు పూర్తయ్యాయి. తొలుత 2001 అక్టోబర్ 7న ఆయన గుజరాత్ ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణస్వీకారం చేశారు. ఆ తరువాత మొత్తం నాలుగుసార్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించి, 2014 నుంచి ప్రధాని పదవిలో వరుసగా మూడవసారి కొనసాగుతున్నారు. పాతికేళ్ళ పాటు నిరంతరం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు నేతృత్వం వహించటం ఒక విశేషమే. ఈ సందర్భంగా విజయాలు, వైఫల్యాలను నెమరువేసుకోవడం సహజం. అందుకే ప్రభుత్వాధినేతగా పదవి నధిరోహించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా న్యూఢిల్లీలో ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో భారతీయ జనతా పార్టీ 'వికసిత్ భారత్ సంకల్ప్ సభ' పేరుతో సమావేశం నిర్వహించింది. అయితే, 'సర్' పేరుతో కోట్లాది ఓట్లు గండికొడుతుండడంపై దేశవ్యాప్తంగా మోదీ సర్కార్‌పై నిరసనలు వెల్లువెత్తిన తరుణంలో ఈ వేడుకలు జరిగాయి. అడ్డగోలుగా ఓట్ల తొలగింపును వ్యతిరేకిస్తూ, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్‌ను తొలగించాల్సిందేనని ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ సహితంగా విపక్ష ఇండియా కూటమి ఎంపిలు గత రెండు మూడు రోజులుగా రాజధాని వీధులను నిరసనలతో హోరెత్తిస్తున్నారు. సంవత్సరానికి పైగా పార్లమెంటు లోపల, బైట ఈ అంశం నలుగుతున్నప్పటికీ, ఒక్కసారిగా కూడా దీనిపై పెదవి విప్పని ప్రధాని మోదీ.. నేరుగా ఆయనపైనే వేలెత్తి చూపుతున్న నిరసన సెగలు ఢిల్లీకి తాకడంతో వికసిత్ భారత్ సంకల్ప సభలోనైనా స్పందిస్తారేమోనని పలువురు ఆసక్తిగా ఎదురు చూశారు. కానీ, ఆయన షరామాములుగానే స్పందించలేదు.

ఆ సభలో మోదీ చేసిన ప్రసంగం ఏ మాత్రం స్ఫూర్తిదాయకంగా, చివరకు ఆయన అభిమానులను ఉత్సాహపరిచే విధంగా కూడా లేదు. ఎందుకంటే, ఆయన పెద్దపెద్ద లక్ష్యాలు పెట్టుకోవాలని, అందుకే 2047 నాటికి వికసిత్ భారత్ సాధించాలనే రొటీన్ డైలాగులనే వల్లె వేశారు. అప్పటికి మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుదామని, ఆత్మ నిర్భరత సాధిద్దామని, అంతర్జాతీయ మాన్యుఫాక్చరింగ్ హబ్‌గా దేశాన్ని తీర్చిదిద్దుమని, ఒలింపిక్స్‌కు అతిథ్యమిద్దామని, అంతరిక్షంలోకి స్వంతంగా అడుగుపెడతామని సుదూర స్వప్నాలను చూపించారు. వీటిని నినాదాలుగా మలిచి 'వీ విల్ డూ ఇట్ (మనం సాధిస్తాం)' అని సభికులతో అనిపించారు. ఎవరైనా తొలిసారిగా ప్రధాని పదవి చేపట్టినప్పుడు ఈ మాటలే అంటే గొప్పగానే అనిపిస్తాయి. కానీ, మోదీకిది వరుసగా మూడవ అవకాశం. గతంలో చేసిన అనేక బాసలను అమలు చేసేందుకు, పై మూడు లక్ష్యాలను చేరేందుకు ఆయన పదవిలో ఉన్న పుష్కర కాలం పెద్ద సమయమే. కానీ, అవేవి ఇప్పటికీ నెరవేరుతున్న దిశగా లేవు. తప్పుడు గణాంకాలతో ప్రపంచంలో నాలుగవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారామని గతంలో ఈ ప్రభుత్వం పెద్ద ఎత్తున ఉత్సవాలు చేసింది. ప్రధానికి జయజయనాదాలు పలికింది. ఆ తరువాత ఆరవ స్థానానికి జారిపోయాం. జిడిపి సుమారు రూ.323 లక్షల కోట్లకు పెరిగిన మాట వాస్తవమే. అంతకంటే వేగంగా అప్పు కూడా రూ.214 లక్షల కోట్లకు చేరవవుతోంది. పెరిగిన ఆర్థిక వ్యవస్థకు మించి అసమానతలు విపరీతంగా పెరిగిపోయాయి. ప్రపంచ శతకోటీశ్వరుల జాబితాలో అదానీ, అంబానీల స్థానం వేగంగా పైకి ఎగబాకుతోంది. ఏటా రెండు కోట్ల ఉద్యోగాల ఇస్తామన్న మాట అటుంచి, ఉన్న ఉద్యోగాలు ఊడిపోవడమే కాకుండా, నిరుద్యోగం విపరీతంగా పెరిగిపోయింది. 2022 నాటికి అందరికీ పక్కా ఇళ్ళు, రైతుల ఆదాయం రెట్టింపు వంటి వాగ్దానాలు నీటి మూటలయ్యాయి. 'ఉట్టికి ఎగరలేనమ్మ స్వర్గానికెగిరినట్లు', తమ వైఫల్యాలను దాపున ఉంచి, పెద్ద పెద్ద లక్ష్యాలు ఉండాలంటూ, మనందరికీ 2047 నాటికి లక్ష్యాలను చూపిస్తున్నారు. పన్నెండేళ్ళలో ఇచ్చిన మాటలు నిలబెట్టుకోని వారు, మరో రెండు పుష్కరాల తరువాత చేతికి చందమామను ఇస్తామంటే నమ్మేదెవరు? అందుకే ప్రధాని ప్రసంగానికి వారి పార్టీ కార్యకర్తల నుంచి కూడా కరతాళ ధ్వనులు పెద్దగా వినపడలేదు.

నీట్ లీకేజ్ వ్యవహారంలో జంతర్ మంతర్‌లో జరిగిన కాక్రోచ్‌ల ఉద్యమం ద్వారా పాతికేళ్లుగా దుర్భేద్యంగా తీర్చిదిద్దుకున్న మోదీ ఇమేజిని జెన్ జీ, జెన్ ఆల్ఫా తరం పది రోజుల్లోనే బుగ్గిచేసింది. నాటి నుంచి ప్రధాని మోదీ ప్రతిష్టను పునర్నిర్మించేందుకు కాషాయదళం ప్రయాసపడుతోంది. అందులో భాగంగా గత నెల 17న మోదీ జన్మదినం రోజున 'ఆశీర్వాద్ దియా' పేరుతో దేశమంతటా ప్రమిదలు వెలిగించే కార్యక్రమాన్ని బిజెపి నాయకులు, కార్యకర్తలు పోటీలు పడి నిర్వహించారు. ఆ పార్టీ మిత్రపక్షం టిడిపి కూడా బిజెపితో ధీటుగా ఆ కార్యక్రమాన్ని చేసుకుంది. స్వయంగా టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ దీపాలు వెలిగించి ప్రధానికి శుభాకాంక్షలు తెలిపారు. ఆ రోజు నుంచి అక్టోబర్ 17 వరకు నెలరోజుల పాటు 'సేవా సంకల్ప్ అభియాన్' పేరుతో దేశవ్యాప్తంగా కార్యక్రమాలు చేపట్టి, మోదీ ఇమేజీ మరమ్మతు పనిని చేపట్టింది బిజెపి. ఈ లోగానే ఒక జాతీయ దినపత్రికలో ఎన్నికల ప్రధాన కమిషనర్ ఏకపక్ష తీరు, ఓట్ల తొలగింపుపై వచ్చిన సంచలన కథనంలో మరోసారి కేంద్ర ప్రభుత్వంతో పాటు, మోదీ ప్రతిభను దెబ్బతీసింది.

అందులో భాగంగానే మోదీ పాతికేళ్ళగా పదవీ రూఢుడైన ఘట్టాన్ని మరో ఘనతగా చెప్పుకునేందుకు విజయ్ సంకల్ప్ సభను నిర్వహించారు. అయితే, మోదీ పేరిట ఘనతల సభను నిర్వహించటం కొత్తేమీ కాదు. స్వతంత్ర భారతదేశంలో ఎన్నికైన ప్రధానమంత్రులలో నెహ్రూ కంటే మోదీ అత్యధిక కాలం ప్రధానిగా కొనసాగుతున్న పేరుతో గతంలో కూడా బిజెపి ఒకసారి ఉత్సవాలు చేసింది. అలాగే ఇందిరాగాంధీ కంటే వరుసగా అత్యధిక కాలం ప్రధానిగా ఉన్నారంటూ మరోసారి ఉత్సవం జరుపుకున్నారు. నిజానికి వారిరువురు మోదీ కంటే అత్యధిక కాలమే ప్రధానమంత్రులుగా ఉన్నారు. నెహ్రూ స్వాతంత్ర్యం వచ్చినప్పటి (1947 ఆగస్టు 15) నుంచి లెక్కవేస్తే మరణించే వరకూ ఏకధాటిగా 16 సంవత్సరాలకు పైగా (6,130 రోజులు), ఇందిరాగాంధీ మధ్యలో ఒకసారి ఓడిపోయినప్పుడు మినహా దాదాపు 17 ఏళ్ళు (5,829 రోజులు), ప్రస్తుతం మోదీ 12 ఏళ్ళుకు పైగా (సుమారు 4,519 రోజులు) ప్రధాని పదవిలో కొనసాగుతున్నారు. చెప్పుకునేందుకు ఏమీ లేక, గతంలో చెప్పుకున్న విషయాలనే అటు తిప్పి ఇటు తిప్పి మరోసారి కొత్తగా చెప్పుకునేందుకు చేసిన ప్రయత్నానికి ఈసారి స్పందన కరువైంది. 'అతి సర్వత్రా వర్జయేత్' !



## అధికార యంత్రాంగం పారదర్శకంగా ఉండాలి

**ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగి, అధికార యంత్రాంగం పారదర్శకంగా ఉంటే, ప్రజలతో ఎన్నుకున్న ప్రభుత్వానికి ధోకా ఉండదు. రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తే సుప్రీంకోర్టు దానిపై విచారణ జరపాలి. ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగి, ప్రభుత్వాలు జవాబుదారీగా ఉండి, అధికార యంత్రాంగం పారదర్శకంగా ఉన్నంత వరకు, ప్రజల యొక్క, ప్రజల కోసం, ప్రజల చేత ఏర్పడిన ప్రభుత్వం భూమిపై నశించదు. ప్రతిపక్షం స్పందిస్తుంది, బాధ్యతాయుతంగా ఉంటుంది. దానివద్ద ఒక స్పష్టమైన ప్రత్యామ్నాయ కార్యక్రమం ఉంది.... ఈ మొత్తం వ్యవహారం రాజ్యాంగ పరిధిలోనే జరగాలి,**

– బిజెపి సీనియర్ నాయకుడు మురళీ మనోహర్ జోషి



## భారతీయ కళా సాంస్కృతిక రంగాలలో బహుముఖ ప్రజ్ఞాశాలి
# బి.నరసింగరావుకు గౌరవ డాక్టరేట్

కళ చిరస్థాయిది, జీవితం స్వల్పమైనది. మనిషి జీవితం పరిమితమైనదైనా, అతను సృష్టించిన కళ, ఆలోచన, సృజనాత్మక కృషి తరతరాలకు నిలిచిపోతుందనే భావనకు ఈ లాటిన్ సూక్తి ప్రతీక. భారతీయ కళా–సాంస్కృతిక రంగంలో తన బహుముఖ ప్రజ్ఞతో విశిష్టమైన ముద్రవేసిన ప్రముఖ సినీ దర్శకుడు బి.నరసింగరావుకు డా.బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, హైదరాబాద్‌లో బుధవారం గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయడం ఆయన సుదీర్ఘ కళా, సాంస్కృతిక ప్రయాణానికి తగిన గుర్తింపుగా నిలిచింది. సినీ దర్శకుడు, కథా రచయిత, నిర్మాత, నటుడు, కవి, సంగీత దర్శకుడు, చిత్రకారుడు, ఫొటోగ్రాఫర్, సాంస్కృతిక చరిత్రకారుడు, కళా వస్తువుల సేకరణ, జానపద వారసత్వ పరిరక్షకుడు, మానవతావాది— ఇలా అనేక రంగాల్లో తనదైన ముద్ర వేసిన నరసింగరావు భారతీయ కళారంగంలోని అరుదైన బహుముఖ ప్రజ్ఞాశాలిగా గుర్తింపు పొందారు.

నేటి కాలంలో వ్యక్తులు ఒకే వృత్తి లేదా ఒకే రంగానికి పరిమితమవుతున్న పరిస్థితుల్లో, నరసింగరావు ప్రయాణం అందుకు భిన్నంగా సాగింది. సినిమా, నాటకం, సాహిత్యం, సంగీతం, చిత్రకళ, ఫొటోగ్రఫీ, జానపద కళలు, సాంస్కృతిక చరిత్ర, కళా వస్తువుల పరిరక్షణ వంటి విభిన్న రంగాలను ఆయన తన సృజనాత్మక ప్రయాణంలో భాగం చేసుకున్నారు. కళను కేవలం వినోద సాధనంగా కాకుండా, సమాజాన్ని ఆలోచింపజేసే, చైతన్యపరిచే, సాంస్కృతిక విలువలను పరిరక్షించే శక్తిగా ఆయన భావించారు. నరసింగరావు కళా ప్రయాణానికి రంగస్థలం పునాది వేసింది. ఫైన్ ఆర్ట్స్ విద్యార్థిగా ఉన్న సమయంలోనే సామూహిక కళా వ్యక్తీకరణ, సామాజిక స్పృహ కలిగిన సాంస్కృతిక కార్యక్రమాల పట్ల ఆయన ఆసక్తి పెంచుకున్నారు. 1960లలో ఆర్ట్ లవర్స్ అనే సంస్థను స్థాపించి యువ కళాకారులను, సామాజిక స్పృహ కలిగిన సృజనాత్మక వ్యక్తులను ఒక వేదికపైకి తీసుకువచ్చారు. తెలంగాణలోని అనేక ప్రాంతాల్లో ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించారు. తదనంతరం ఈ సాంస్కృతిక ఉద్యమం 'జన నాట్య మండలి'గా విస్తరించింది. తెలుగు ప్రాంతాల్లో వేలాది ప్రదర్శనలు, సమూహ కళా కార్యక్రమాలు, అక్కడికక్కడే ప్రదర్శించే నాటికలు నిర్వహించబడటానికి ఈ వేదిక దోహదపడింది. ప్రజలకు చేరువయ్యే కళారూపాల ద్వారా సామాజిక అవగాహన, సాంస్కృతిక చైతన్యం కలిగించాలన్నది ఈ ప్రయాణంలో ప్రధాన ఉద్దేశంగా నిలిచింది.

నరసింగరావు కళా సృజనలో ప్రయోగాత్మకతతో పాటు మానవీయ విలువలు, సామాజిక బాధ్యత, స్థానిక సంస్కృతి పట్ల గౌరవం స్పష్టంగా కనిపిస్తాయి. ముఖ్యంగా తెలంగాణ జానపద కళలు, జీవన విధానాలు, సాంస్కృతిక వారసత్వాన్ని నమోదు చేసి భద్రపరచడంలో ఆయన చేసిన కృషి ప్రాధాన్యతను సంతరించుకుంది. భారతదేశ సాంస్కృతిక పునరుజ్జీవనంలో రాజా రామ్మోహన్ రాయ్, జగదీశ్ చంద్రబోస్, ప్రఫుల్ల చంద్ర రే, రవీంద్రనాథ్ ఠాగూర్ వంటి మహనీయులు తమ తమ రంగాల సరిహద్దులను దాటి జ్ఞానం, సృజనాత్మకత, మానవతావాదాన్ని సమన్వయం చేశారు. సమకాలీన భారతదేశంలో బి.నరసింగరావు కూడా ఆ బహుముఖ సృజనాత్మక సంప్రదాయానికి కొనసాగింపుగా నిలిచారని పలువురు కళా, సాంస్కృతిక రంగాల ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు. గౌరవ డాక్టరేట్ ఒక విద్యా బిరుదు మాత్రమే కాదు. ఒక వ్యక్తి జీవిత ప్రయాణం, విలువలు, సమాజానికి చేసిన సేవ, సృజనాత్మక కృషి,అందించిన స్ఫూర్తికి ఇచ్చే గౌరవం. ఈ దృష్టిలో బి. నరసింగరావుకు డా.బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రదానం చేసిన గౌరవ డాక్టరేట్ విశేష ప్రాధాన్యతను సంతరించుకుంది. నిరాడంబరత, వినయం, సృజనాత్మకతతో కూడిన ఆయన వ్యక్తిత్వం వివిధ వర్గాల ప్రజల అభిమానాన్ని, గౌరవాన్ని సంపాదించుకుంది. ఈ గౌరవం ఆయన సుదీర్ఘ కళా ప్రయాణంలో మరో ముఖ్యమైన మైలురాయి మాత్రమే కాకుండా, తెలంగాణతో పాటు భారతీయ కళా–సాంస్కృతిక రంగానికి లభించిన గౌరవంగా అని కూడా భావించవచ్చు.

ఎం.ఎస్.బాబు

# రాజ్యాంగ భావనలకు వ్యతిరేకమైన ఆర్‌ఎస్‌ఎస్ క్రీడ

**సునీల్ ముఖోపాధ్యాయ్**
రచయిత, జర్నలిస్టు

(నిన్నటి తరువాయి)

భారత ప్రజలు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో నిమగ్నమై ఉండగా 2004 జనవరి 23న మధ్యప్రదేశ్ ప్రభుత్వం గోవధను నిషేధిస్తూ ఒక ఆర్డినెన్స్‌ను జారీ చేసింది. ఈ ఆర్డినెన్స్ కోసం స్పష్టంగా ఆనాటి రాష్ట్ర ముఖ్యమంత్రి, ఆర్‌ఎస్‌ఎస్‌కు చెందిన సాధ్వి ఉమా భారతి చొరవచూపించారు. గోవధను మహాపాపంగా పరిగణించే మనుస్మృతి, దానిని పాల్పడి న వారికి కఠిన శిక్షను విధిస్తుందని ఆ ఆర్డినెన్స్ పేర్కొంది. తద్వారా, స్వతంత్ర భారతదేశ చరిత్రలో మొదటిసారిగా ఒక ప్రభుత్వం చట్టం ద్వారా మనుస్మృతిని అమలు చేసింది.

ఆర్‌ఎస్‌ఎస్– బిజెపి కూటమి ఇప్పుడు మహిళా శక్తిని గొప్పగా చెప్పుకుంటోంది. అయితే, 2023లో పార్లమెంటులో మహిళలకు మూడింట ఒక వంతు సీట్లు కేటాయించే బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందినప్పటికీ, బిజెపి ప్రభుత్వం దాని అమలును లోక్‌సభలో సీట్ల పునర్విభజనతో ముడిపెట్టి జాప్యం చేస్తోంది. తద్వారా మొత్తం ప్రక్రియను గందరగోళానికి గురిచేస్తోంది. వారు మహిళలకు మూడింట ఒక వంతు సీట్ల కేటాయింపును నిలిపివేస్తున్నారు. ఆర్‌ఎస్‌ఎస్– బిజెపిలకు ఇది సహజమే. వారు విశ్వసించే మనుస్మృతి ప్రకారం, మహిళలకు సమాన హక్కుల మాట అటుంచి, కనీసం ఎటువంటి హక్కులూ గుర్తించబడవు. మహిళల విషయంలో మను నియమాలు చాలా స్పష్టంగా ఉన్నాయి. మహిళలు తమ కుటుంబంలోని పురుషుడి ఆధీనంలోనే ఉండాలి. వారు ఏదైనా ఇంద్రియ సుఖాలను అనుభవించాలన్నా, పురుషుడి నియంత్రణలోనే ఉండాలి. స్త్రీ బాల్యంలో తండ్రి ఆధీనంలో, యవ్వనంలో భర్త ఆధీనంలో, వృద్ధాప్యంలో కుమారుని ఆధీనంలో ఉండాలి. మనుస్మృతిలో మహిళల గురించి చెప్పబడిన మరింత భయంకరమైన విషయం ఏమిటంటే, స్త్రీ ఎప్పటికీ స్వతంత్రంగా ఉండటానికి అర్హురాలు కారు.

అటువంటి ప్రబోధం కంటే తీవ్రమైన, ప్రమాదకరమైన ముగింపు ఇంకేముంటుంది? మనువు కాలంలో స్త్రీలను అణచివేయడం సాధ్యమైతే, ఈ రోజు కూడా అది సాధ్యమేనా? ప్రాచీన కాలంలో ఖానా, లీలావతి వంటి మహిళా పండితులు మనకు ఉండేవారు. ఆధునిక కాలంలో మహిళా ప్రధానమంత్రులు లేదా దేశాధినేతల సంఖ్య తక్కువ కాదు. మన ఉపఖండంలోనే, భారతదేశానికి ఇందిరా గాంధీ, పాకిస్తాన్‌కు బెనజీర్ భుట్టో, శ్రీలంకకు సిరిమావో బండారనాయకే, చంద్రికా బండారనాయకే, డాక్టర్ హరిణి అమరసూరియ (ప్రస్తుతం ప్రధానిగా ఉన్నారు), బంగ్లాదేశ్‌కు షేక్ హసీనా ప్రధానమంత్రులుగా లేదా దేశాధినేతలుగా ఉన్నారు.

ప్రపంచవ్యాప్తంగా, మహిళా శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు, కార్పొరేట్ డైరెక్టర్లు మొదలైన వారి సంఖ్య నిష్పత్తిలో తక్కువగా ఉండవచ్చు, కానీ అది ఏమాత్రం తక్కువ కాదు. నెహ్రూ మంత్రివర్గంలోని న్యాయశాఖ మంత్రి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, 'హిందూ కోడ్ బిల్లు'ను రూపొందించారు. మహిళలు ఆస్తి హక్కులతో సహా వివిధ హక్కులను అనుభవించే విధంగా హిందూ పర్సనల్ లాను సంస్కరించడమే ఈ బిల్లు లక్ష్యం. దీనికి వ్యతిరేకంగా, ఆర్‌ఎస్‌ఎస్ 'హిందూ కోడ్ బిల్లు' వ్యతిరేక కమిటీని ఏర్పాటు చేసింది. మహిళలకు ఈ హక్కులు ఇవ్వడం ద్వారా 'పురుషులలో తీవ్రమైన మానసిక ప్రతిచర్య' ఏర్పడుతుందని, 'వారిలో మానసిక అనారోగ్యం, బాధలు తలెత్తుతాయని' గోల్వాల్కర్ ప్రకటించారు.

### ఆర్‌ఎస్‌ఎస్‌కే ఎందుకీ మినహాయింపు

భారతదేశంలో రాజకీయ, సాంస్కృతిక, మతపరమైన, వాణిజ్య లేదా మరే ఇతర సంస్థనైనా ఏర్పాటు చేయాలంటే, నిర్దిష్ట నిబంధనలను పాటించడం, సంస్థను రిజిస్టర్ చేసుకోవడం, సంబంధిత ప్రభుత్వ శాఖకు ఆడిట్ చేయబడిన ఆదాయవ్యయ నివేదికలను సమర్పించడం తప్పనిసరి. కేవలం ఆర్‌ఎస్‌ఎస్‌కు మాత్రమే ఈ నిబంధనల నుండి మినహాయింపు ఎందుకు ఇచ్చారో అర్థం చేసుకోవడం కష్టం. ఇప్పటివరకు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గానీ, కాంగ్రెస్ ప్రభుత్వం గానీ లేదా వామపక్షాల మద్దతుతో ఏర్పడిన ప్రభుత్వం గానీ, రాజ్యాంగం ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఈ సంస్థను ఎన్నడూ ఒత్తిడి చేయలేదు. ప్రస్తుతం, కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా చొరవ తీసుకుంది. ఇక్కడ ఒక విషయాన్ని గుర్తుంచుకోవాలి: స్వామి వివేకానంద స్థాపించిన హిందూ మతపరమైన సంస్థ 'రామకృష్ణ మిషన్' 1860లోనే రిజిస్ట్రేషన్ చేయబడింది. మన దేశంలోని క్రైస్తవ, ఇతర మతపరమైన సంస్థలన్నీ కూడా నమోదై ఉన్నాయి.

ఆర్‌ఎస్‌ఎస్ సంస్థ రోజువారీ కార్యకలాపాల కోసం, అలాగే ఢిల్లీ, అనేక ఇతర నగరాల్లో భారీ భవనాలతో కూడిన కార్యాలయాల నిర్మాణం కోసం చేసిన ఖర్చులపై ఎప్పుడైనా ఆడిట్ జరిగిందా? ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు ఎటువంటి రాజ్యాంగ పదవిలో లేనప్పటికీ, ప్రభుత్వం వారికి ప్రత్యేక భద్రతా సదుపాయాలను ఎందుకు కల్పిస్తోంది? భారత ప్రజలు ఈ ప్రశ్నలను అడగకూడదా?

> *అందుకే, దేశంలోని ప్రగతిశీల ప్రజలందరికీ, శ్రామిక వర్గ ప్రజలందరికీ, అన్ని మతాలు, వర్గాలు, తెగలు, కులాలు, తరగతుల ప్రజలకు మను అనుచరుల నుంచి రాజ్యాంగాన్ని కాపాడే పోరాటం అత్యంత ఆవశ్యకమైంది. రాజ్యాంగం మనగడ సాగించకపోతే, రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు కూడా ఉండవు. మహిళలు హక్కులు లేని మను యుగానికి తిరిగి వెళ్లవలసి వస్తుంది. మైనారిటీలను దేశం నుంచి వెలివేస్తారు లేదా ద్వితీయ శ్రేణి పౌరులుగా జీవించవలసి వస్తుంది. దళితులు, ఆదివాసులు ప్రస్తుతం అనుభవిస్తున్న రాజ్యాంగ ప్రయోజనాలన్నింటినీ కోల్పోతారు. మంచి నాగరిక, ప్రజాస్వామ్య భారతదేశం దీనిని కోరుకోదు, ఎందుకంటే ఇది భారతదేశ సంస్కృతికి విరుద్ధం. ప్రజలు పదే పదే వెనక్కి చూస్తూ ఉంటే ఎన్నటికీ ముందుకు సాగలేరు. రాజ్యాంగాన్ని సవరించడం ద్వారా దేశాన్ని, సమాజాన్ని మను యుగానికి తిరిగి తీసుకెళ్లాలన్న ఆర్‌ఎస్‌ఎస్ – బిజెపి ద్వయం ప్రయత్నాన్ని అడ్డుకోవాలి.*

భారతదేశపు ప్రాచీన సంస్కృతి, విలువలు, స్వాతంత్ర్య పోరాట అనుభవాల ఆధారంగా భారత రాజ్యాంగాన్ని రూపొందించారు. కాబట్టి, స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనకుండా, ఇప్పుడు అమెరికా, ఇజ్రాయెల్‌ల ముందు తలవంచే, భారతదేశాన్ని హిందూ రాజ్యంగా మార్చాలని కలలు కనే మనువాద ఆర్‌ఎస్‌ఎస్‌కు ఈ రాజ్యాంగాన్ని పాటించడం నిజంగా కష్టం. గోల్వాల్కర్ స్వయంగా 'బంచ్ ఆఫ్ థాట్స్'లో ఇలా రాశారు : మన దేశం అనే భావన ప్రాంతీయ జాతీయవాదం, సామూహిక ముప్పు అనే ఆలోచన ఆధారంగా సృష్టించబడింది. ఈ భావనలు మనల్ని నిజమైన హిందూ అసిత్వాన్ని సానుకూల, స్ఫూర్తిదాయక సారం నుంచి దూరం చేసి, 'స్వాతంత్ర్య ఉద్యమాలను' ఆచరణాత్మకంగా బ్రిటిష్ వ్యతిరేక ఉద్యమాలుగా మార్చాయి. బ్రిటిష్ వారిని వ్యతిరేకించడాన్ని దేశభక్తి, జాతీయవాదంతో సమానం చేశారు. ఈ ప్రతీఘాత దృక్పథం వినాశకరమైన ప్రభావం మొత్తం స్వాతంత్ర్య పోరాటంపై, నాయకులపై, సామాన్య ప్రజలపై ఒకే మాదిరిగా పడింది. (పే. 138)

### సార్వజనీన ఓటుహక్కుకు, సమాఖ్యకు ఆర్‌ఎస్‌ఎస్ వ్యతిరేకం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తాను ఆర్‌ఎస్‌ఎస్ ప్రచారకుడినని గర్వంగా చెబుతారు. ఆయన గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, బ్రిటిష్ వార్తా సంస్థ 'రాయిటర్స్'కు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో, తనను తాను 'భారత జాతీయవాది'గా కాకుండా 'హిందూ జాతీయవాది'గా అభివర్ణించుకున్నారు. ఎందుకు?

సార్వజనీన ఓటు హక్కు, సమాఖ్య వ్యవస్థ మన రాజ్యాంగంలోని రెండు మౌలిక అంశాలు. ఆర్‌ఎస్‌ఎస్ ఈ రెండింటినీ వ్యతిరేకిస్తుంది. భారత రాజ్యాంగ పరిషత్తు రాజకీయ సమానత్వాన్ని, అంటే ఒక వ్యక్తికి ఒక ఓటును నిర్ణయించినప్పుడు, 1949 నవంబర్ 30న 'ఆర్గనైజర్' పత్రిక సంపాదకీయం ఇలా పేర్కొంది – 'వయోజనులందరికీ ఓటు హక్కు ఇవ్వడం తమకు ఇష్టం లేదని స్పష్టం చేసింది.

సామాన్య ప్రజలకు రాజకీయాల గురించి ఆలోచించి, వివేకవంతంగా ఓటు వేయాల్సిన తలనొప్పి ఉండేది కాదు. దీనిని పరిగణనలోకి తీసుకుంటే, మనం సార్వత్రిక వయోజన ఓటు హక్కు పట్ల అతిగా ఉత్సాహం చూపలేము. తీవ్రమైన ఆర్థిక అసమానతలు ఉన్న దేశంలో, రాజకీయ ఆర్థిక శాస్త్రాన్ని వర్తింపజేయడం రాజకీయ అస్థిరతకు దారితీసే ప్రమాదం ఉంది.'

1961లో జాతీయ సమగ్రత మండలి మొదటి సమావేశంలో తన ప్రసంగంలో గోల్వాల్కర్, ఆర్‌ఎస్‌ఎస్ సమాఖ్య వ్యవస్థను వ్యతిరేకిస్తుందని కూడా స్పష్టం చేశారు. ఆయన ఉద్దేశ్యంలో ' నేడు ప్రభుత్వ సమాఖ్య స్వరూపం వేర్పాటువాద ధోరణులకు కారణం కావడమే కాకుండా వాటిని పోషిస్తోంది. ఎందుకంటే మనం ఒకే జాతి అనే సత్యాన్ని అది అంగీకరించకుండా, దానికి బదులుగా దానిని నాశనం చేస్తోంది. రాజ్యాంగాన్ని ప్రక్షాళన చేసి, కేంద్రీకృత ప్రభుత్వ వ్యవస్థను స్థాపించడానికి దానిని సమూలంగా పెకిలించివేయాలి.' అని పేర్కొన్నారు.

### రాజ్యాంగాన్ని తిరగరాయాలి : గోల్వాల్కర్

గోల్వాల్కర్ తన 'బంచ్ ఆఫ్ థాట్స్'లో ఇలా రాశారు. అత్యంత ముఖ్యమైన, ప్రభావశీలమైన చర్య ఏమిటంటే, మన రాజ్యాంగంలోని సమాఖ్య నిర్మాణం గురించిన అన్ని చర్చలను మన మనస్సుల నుండి పూర్తిగా తుడిచివేయడం, భారతదేశంలో అన్ని స్వయం పరిపాలిత లేదా పాక్షిక స్వయం పరిపాలిత రాజ్యాలను ఒకే దేశం కిందకు తీసుకురావడం, 'ఒకే దేశం, ఒకే రాజ్యం, ఒకే శాసనసభ, ఒకే కార్యనిర్వాహక వర్గం' అనే వ్యవస్థను ప్రకటించడం. తద్వారా విభజనవాద, ప్రాంతీయ, సంకుచిత, భాషా ఆధారిత, లేదా ఏ విధమైన అహంకారానికైనా మన బలమైన ఐక్యతకు హాని చేసే అవకాశం ఉండదు. అందువల్ల, మన రాజ్యాంగాన్ని పునఃపరిశీలించి,తిరిగి రాయాలి.(పే. 227)

కాబట్టి, ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలోని బిజెపి, ఇతర సంస్థలు రాజ్యాంగాన్ని మార్చే క్రీడలో ఎందుకు పాలుపంచుకుంటున్నాయో అర్థం చేసుకోవడం కష్టం కాదు. వారు ఎన్నికలు, పరిపాలన, న్యాయవ్యవస్థ, విద్య, ప్రాథమికంగా అన్నిటినీ నియంత్రణలోకి తీసుకుని, ఆచరణాత్మకంగా ఒక నియంతృత్వాన్ని స్థాపించాలనుకుంటున్నారు.

అందుకే, దేశంలోని ప్రగతిశీల ప్రజలందరికీ, శ్రామిక వర్గ ప్రజలందరికీ, అన్ని మతాలు, వర్గాలు, తెగలు, కులాలు, తరగతుల ప్రజలకు మను అనుచరుల నుంచి రాజ్యాంగాన్ని కాపాడే పోరాటం అత్యంత ఆవశ్యకమైంది. రాజ్యాంగం మనగడ సాగించకపోతే, రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు కూడా ఉండవు. మహిళలు హక్కులు లేని మను యుగానికి తిరిగి వెళ్లవలసి వస్తుంది.

మైనారిటీలను దేశం నుంచి వెలివేస్తారు లేదా ద్వితీయ శ్రేణి పౌరులుగా జీవించవలసి వస్తుంది. దళితులు, ఆదివాసులు ప్రస్తుతం అనుభవిస్తున్న రాజ్యాంగ ప్రయోజనాలన్నింటినీ కోల్పోతారు. మంచి నాగరిక, ప్రజాస్వామ్య భారతదేశం దీనిని కోరుకోదు, ఎందుకంటే ఇది భారతదేశ సంస్కృతికి విరుద్ధం.

ప్రజలు పదే పదే వెనక్కి చూస్తూ ఉంటే ఎన్నటికీ ముందుకు సాగలేరు. రాజ్యాంగాన్ని సవరించడం ద్వారా దేశాన్ని, సమాజాన్ని మను యుగానికి తిరిగి తీసుకెళ్లాలన్న ఆర్‌ఎస్‌ఎస్ — బిజెపి ద్వయం ప్రయత్నాన్ని అడ్డుకోవాలి.

# శ్రమను గౌరవించని సమాజంలో అభివృద్ధి సాధ్యమా?

దేశం అభివృద్ధి చెందుతోంది. నగరాలు విస్తరిస్తున్నాయి. కొత్త రహదారులు వస్తున్నాయి. ఆకాశహర్మ్యాలు పెరుగుతున్నాయి. సాంకేతికత పరుగులు పెడుతోంది. ఆర్థిక వ్యవస్థ వేగంగా ఎదుగుతోంది. ఇవన్నీ నిజమే కావచ్చు. కానీ ఈ అభివృద్ధి మధ్యలో కష్టపడి పనిచేసే మనిషి ఎక్కడ ఉన్నాడు? అతని జీవితం ఎంత మారింది? అతని కుటుంబానికి భద్రత ఎంత పెరిగింది? అతని పిల్లల భవిష్యత్తు ఎంత మెరుగైంది? అనే ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా అభివృద్ధి గురించి గొప్పలు చెప్పుకోవడం అద్దం ముందు నిలబడి మనల్ని మనమే పొగుడుకోవడమే.

పొలంలో విత్తనం వేసేది రైతు. ఎండనకా, వాననకా పంటను కాపాడేది రైతు. కలుపు తీసేది కూలీ. పంటను కోసేది కూలీ. ధాన్యాన్ని మోసేది కూలీ. నగరాల్లో భవనాలు నిర్మించేది కార్మికుడు. రోడ్లపై తారు పోసేది కార్మికుడే. మన ఇళ్లను శుభ్రం చేసేది, మన చెత్తను తొలగించేది, మన సౌకర్యాల కోసం తెల్లవారుజామునే పనిలోకి వెళ్లేది కూడా శ్రమజీవే. కానీ సమాజం అతని శ్రమను ఉపయోగించుకుంటుంది తప్ప, అతని జీవితాన్ని గౌరవించడానికి మాత్రం వెనుకాడుతుంది. ఇదే మన అభివృద్ధి నమూనాలోని అసలు వైరుధ్యం.

ఒక మనిషి రోజంతా కష్టపడుతున్నాడు. అయినా నెలాఖరులో అతని చేతిలో మిగిలేది అప్పులే. మరోవైపు శ్రమతో సంబంధం లేని వారి సంపదపై సంపద పెరుగుతోంది. ఒక కుటుంబం తరతరాలుగా ఆస్తులను వారసత్వంగా పొందుతోంది. ఇంకొక కుటుంబం తరతరాలుగా అప్పులను వారసత్వంగా మోస్తోంది.

ఒకరి పిల్లలకు ప్రైవేట్ విద్య, మెరుగైన వైద్యం, సురక్షితమైన జీవితం అందుబాటులో ఉంటే, మరొకరి పిల్లలు కనీస అవసరాల కోసం కూడా పోరాడాల్సి వస్తోంది. సమాజంలో అసమానత ఇంత స్పష్టంగా కనిపిస్తు న్నా దాన్ని సహజమైన విషయంగా చూడటం మరింత ప్రమాదకరం.

పేదరికం అనేది కేవలం డబ్బు లేకపోవడం కాదు. అవకాశాలు లేకపోవడం కూడా పేదరికమే. భూమి లేకపోవడం, స్థిరమైన ఉపాధి లేకపోవడం, నాణ్యమైన విద్య అందకపోవడం, వైద్యం ఖరీదైపోవడం, అప్పుల నుంచి బయటపడలేకపోవడం— ఇవన్నీ పేదరికాన్ని తరతరాలకు కొనసాగించే కారణాలే. ఒక కుటుంబం అనారోగ్యానికి అప్పు చేస్తుంది. ఆ అప్పు తీర్చడానికి మరో అప్పు చేస్తుంది. అధిక వడ్డీ ఆ కుటుంబ ఆదాయాన్ని మింగేస్తుంది. చివరకు కష్టపడేది కుటుంబమే అయినా, కష్టఫలం మాత్రం అప్పుదారుడి చేతుల్లోకి వెళ్తుంది. ఇదే దోపిడీకి ఆధునిక రూపం.

మార్కెట్‌లో ప్రతి వస్తువుకు ధర ఉంటుంది. కానీ ఆ వస్తువును తయారు చేసిన మనిషి శ్రమకు మాత్రం ఎప్పుడూ న్యాయమైన ధర ఉండదు. రైతు పండించిన పంటకు ధర నిర్ణయించేది అతను కాకపోవచ్చు. కార్మికుడి వేతనాన్ని నిర్ణయించే శక్తి అతని చేతుల్లో ఉండకపోవచ్చు. అసంఘటిత రంగంలోని కూలీకి పని ఉన్న రోజే ఆదాయం. పని లేని రోజు జీవితం నిలిచిపోవాల్సిందే. ఈ అనిశ్చితి మధ్య కూడా మనం అతని శ్రమను చౌకగా కొనాలని చూస్తే, మనం అభివృద్ధి చెందుతున్నామా లేక అసమానతను మరింత బలపరుస్తున్నామా అన్న ప్రశ్న తప్పదు.శ్రమను గౌరవించడం అంటే కూలీని చూసి జాలి పడటం కాదు. రైతును చూసి సానుభూతి చూపడం కాదు. కార్మికుడిని ఒకరోజు సన్మానించడం అంతకన్నా కాదు. శ్రమకు న్యాయమైన ప్రతిఫలం ఇవ్వడం, పని చేసే మనిషికి భద్రత కల్పించడం, అతని హక్కులను రక్షించడం, అతని పిల్లలకు సమాన అవకాశాలు కల్పించడం— ఇదే నిజమైన శ్రమ గౌరవం. కష్టపడే మనిషి తన జీవితాన్ని మార్చుకునే అవకాశం పొందినప్పుడే సమాజం ముందుకు వెళ్తుంది.

ఈరోజు మనం అభివృద్ధిని కొలిచే ప్రమాణాలను కూడా ఒకసారి పరిశీలించాలి. ఎన్ని ఫ్లైఓవర్లు నిర్మించాం? ఎన్ని పరిశ్రమలు వచ్చాయి? ఎంత పెట్టుబడి వచ్చింది? అనే లెక్కలతో పాటు ఎన్ని కుటుంబాలు అప్పుల నుంచి బయటపడ్డాయి? ఎందరు కూలీలకు స్థిరమైన ఉపాధి వచ్చింది? రైతు ఆదాయం ఎంత స్థిరపడింది? సామాన్యుడికి వైద్యం, విద్య ఎంత అందుబాటులోకి వచ్చాయి? అనే ప్రశ్నలు కూడా అడగాలి. ఎందుకంటే కాంక్రీట్ భవనాల ఎత్తు పెరిగినంత మాత్రాన మనిషి జీవితం ఎత్తుకు ఎదిగినట్లు కాదు.

సమాజంలో సంపద పెరగడం అవసరమే. కానీ ఆ సంపద సృష్టిలో భాగస్వాములైన ప్రజల జీవితాలు కూడా మెరుగుపడాలి. అభివృద్ధి ఫలాలు కొద్దిమందికే పరిమితమైతే అది ఆర్థిక వృద్ధి కావచ్చు, కానీ సామాజిక అభివృద్ధి కాదు. ప్రజల కొనుగోలు శక్తి పెరగాలి. ఉపాధి భద్రత పెరగాలి. కష్టజీవికి గౌరవం పెరగాలి. పేద కుటుంబంలోని పిల్లవాడికి కూడా తన తల్లిదండ్రుల పేదరికాన్ని వారసత్వంగా మోసే పరిస్థితి ఉండకూడదు.

చివరికి ప్రశ్న ఒక్కటే— ఈ సమాజాన్ని నిజంగా నడిపించేది ఎవరు? సంపదను కూడబెట్టిన కొద్దిమందా? లేక ఆ సంపదను సృష్టించే కోట్లాది శ్రమజీవులా? సమాధానం మన కళ్లముందే ఉంది. అయినా శ్రమజీవి జీవితాన్ని అంచునే ఉంచి అభివృద్ధి గురించి మాట్లాడటం ఎంతకాలం కొనసాగుతుంది? మనిషి శ్రమకు విలువలేని చోట సంపద ఉండవచ్చు, సాంకేతికత ఉండవచ్చు, భవనాలు ఉండవచ్చు. కానీ సమానత్వం ఉండదు. న్యాయం ఉండదు. నిజమైన అభివృద్ధి ఉండదు.

శ్రమను గౌరవించే సమాజమే స్థిరమైన సమాజం. శ్రమకు న్యాయం చేసే అభివృద్ధే ప్రజల అభివృద్ధి. కష్టజీవి జీవితం మారనంత వరకు అభివృద్ధి కథ అసంపూర్ణంగానే మిగులుతుంది అనేది ఈనాటి పాలకులు గుర్తురుగాలి.

మన్నారం నాగరాజు
సామాజిక రాజకీయ విశ్లేషకులు.

www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

ప్రజాపక్షం 8th ANNIVERSARY 22nd October, 2026

PRAJAPAKSHAM ★★★

సంపుటి 09, సంచిక: 309 | శుక్రవారం | 09-10-2026 | ఖమ్మం

Published from: **Khammam, Hyderabad, Karimnagar, Mahabubnagar**

పేజీలు: 12+8 | వెల రూ. 5.00

## బిహార్‌లోనూ 'సర్' మంటలు 07

- సిఇసి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని ఇండియా కూటమి నేతల నిరసన ప్రదర్శన
- ర్యాలీగా లోక్‌భవన్‌కు వెళ్తుండగా అడ్డుకున్న పోలీసులు, తోపులాట

# 'సర్'పై ఆగ్రహ జ్వాలలు

## కాంగ్రెస్, వామపక్షాలు, టిజెఎస్ ఆధ్వర్యంలో చలో లోక్‌భవన్

- అడ్డుకున్న పోలీసు బలగాలు
- బారికేడ్లలను తోసుకొని ముందుకు వెళ్లిన ఆందోళనకారులు
- తోపులాటలు : ఉద్రిక్తత
- నాయకులు, కార్యకర్తల నిర్బంధం, పలు స్టేషన్లకు తరలింపు

ప్రజాపక్షం/హైదరాబాద్

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను నిరసిస్తూ చీఫ్ ఎన్నికల కమిషన్ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్, వామపక్షాలు, టిజెఎస్ తదితర పార్టీల శ్రేణులు ఆగ్రహ జ్వాలలు వ్యక్తం చేశాయి. ఓట్ల సవరణ ప్రక్రియలో అక్రమాలకు పాల్పడ్డారని కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఇండి యా కూటమి ఇచ్చిన 'సేవ్ డెమోక్రసీ' పిలుపులో భాగం గా కాంగ్రెస్, సిపిఐ, సిపిఐ(ఎం), టిజెఎస్, ఎంసిపిఐ యు, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్, ఎస్‌యుసిఐ, ఆల్ ఇండియా పార్వర్డ్ బ్లాక్, ఆర్ఎస్‌పి, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీల ఆధ్వర్యంలో బుధవారం నెక్లెస్ రోడ్డులో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహం నుంచి తరువాయి 8లో








# ఇసిని సంస్కరించాల్సిందే

- ఓటరు హక్కులను పునరుద్ధరించాలి
- దేశాన్ని హైజాక్ చేస్తున్న మోదీ- షా, జ్ఞానేశ్
- హే..మహాత్మా! వారికి జ్ఞానోదయం కలిగించు
- రాజ్‌ఘాట్ వద్ద బైఠాయించి 'ఇండి కూటమి' నేతల ప్రార్థన
- కుట్రదారులకు న్యాయస్థానంలో శిక్షపడేట్లు చేస్తాం : రాహుల్‌గాంధీ
- జ్ఞానేశ్ త్వరగా రాజీనామా చేయడం మంచిది : సిపిఐ ఎంపి సందోష్ కుమార్

**న్యూఢిల్లీ:** ఎన్నికల సంఘాన్ని సంస్కరించాలని, ఓటరు హక్కులు పునరుద్ధరించాలని,జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని కోరుతూ ఇండియా కూటమి నాయకులు,ప్రతిపక్ష ఎంపీలు వరుసగా మూడోరోజు గురువారం కూడా ఢిల్లీలో నిరసన ప్రదర్శనలు కొనసాగించారు. ఓటు దొంగతనం కుట్ర నేరంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్ షా,ఆర్ఎస్ఎస్ నేత మోహన్ భగవత్,ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్,దేశాన్ని హైజాక్ చేస్తున్నారని ప్రతిపక్ష నాయకులు విమర్శించారు.'ఇండియా కూటమి' నాయకులు మహాత్మాగాంధీ సమాధి రాజ్‌ఘాట్‌వద్ద బైఠాయించారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి, సిఇసి జ్ఞానేశ్ కుమార్‌కు జ్ఞానోదయం కలిగించాలని,దేశంలోని ప్రతి ఓటరు హక్కును, దేశ తరువాయి 8లో





## సాహిత్యంలో అన్నే కార్సన్‌కు 'నోబెల్'

**స్టాక్‌హోమ్ :** ప్రసిద్ధ కెనడియన్ రచయిత్రి, కవయిత్రి అన్నే కార్సన్ ఈ ఏడాది ప్రతిష్టాత్మక సాహిత్య నోబెల్ బహుమతిని గెలుచుకున్నారు. క్లాసికల్ సాహిత్య సంప్రదాయంతో సృజనాత్మక సంభాషణ జరుపుతూ, సమకాలీన సాహిత్యానికి సరికొత్త రూపాలను సృష్టించిన ఆమె ధైర్యవంతమైన, వినూత్నమైన రచనలకు ఈ పురస్కారం దక్కినట్లు స్వీడిష్ అకాడమీ ప్రకటించింది.ఈ ఏడాది నోబెల్ బహుమతి కింద సుమారు 1.2 మిలియన్ అమెరికన్ డాలర్లు అందజేస్తారు. ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారానికి సంబంధించిన ప్రకటన తనను ఎంతగానో ఆశ్చర్యపరిచిందని ఆన్ కార్సన్ తెలిపారు. ఆమె రచించిన ఎరోస్ ది బిట్టర్‌స్వీట్, పద్య నవల 'ఆటోబయోగ్రఫీ ఆఫ్ రెడ్ వంటివి ప్రపంచవ్యాప్తంగా ఎంతో గుర్తింపు పొందాయి. నైతికత, దుఃఖం, కోరిక వంటి మానవీయ భావోద్వేగాలను శాస్త్రీయ దృక్పథంతో జోడించి తరువాయి 8లో

## 'ఒబిసి' కాలమ్ లేకుండా జనగణన వద్దు




- కులగణనపై కేంద్రం తక్షణమే స్పష్టత ఇవ్వాలి
- బిసిల పోరాటాలకు సిపిఐ సంపూర్ణ మద్దతు : డి.రాజా

ప్రజాపక్షం/హైదరాబాద్

జనగణనలో ఓబిసి కాలమ్ చేర్చకుండా ముందుకు వెళ్లవద్దని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఓబిసి కులగణనపై దేశవ్యాప్తంగా ఆందోళన వ్యక్తమవుతున్న నేపథ్యంలో జనగణన ప్రక్రియను తక్షణమే నిలిపివేసి, అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలను తెలుసుకునేందుకు ఢిల్లీలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. బిసిల కులాల వారీ లెక్కలు సేకరించాలన్న డిమాండ్ న్యాయమైనదని, దీనిపై జరుగుతున్న పోరాటానికి సిపిఐ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ప్రకటించారు. ఢిల్లీలోని తరువాయి 8లో

## 'సర్' వద్దు.. రద్దు చేయాల్సిందే..

- బెంగళూరులో 'పీపుల్స్ ట్రిబ్యునల్' పేరిట నిరసన
- ఇసిసి జ్ఞానేశ్ దిగిపోవాలని నటుడు ప్రకాష్‌రాజ్, యూట్యూబర్ ధ్రువ్ రాథీ, సిజెపి వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే డిమాండ్



బెంగళూరులో జరిగిన కార్యక్రమంలో అభివాదం చేస్తున్న అశుతోష్ రాంకా (సిజెపి) ధృవ్ రాఠీ(ప్రముఖ ఇన్‌ఫ్లూయెన్సర్), ప్రకాశ్ రాజ్, అభిజీత్ దిప్కే (సిజెపి), సౌరభ్ దాస్, ఐషీ (ఎస్ఎఫ్ఐ), రత్నా సింగ్, విరాజ్ దెవాంగ్ (ఎఐఎస్ఎఫ్)

**బెంగళూరు :** ఎన్నికల ఓటర్ల జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ (సర్)లో జరిగిన అవకతవకల ఆరోపణలపై ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష పార్టీలు, యువజన, విద్యార్థి, పౌర సంఘాలు దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనకు సాగిస్తున్నారు. అందులో భాగంగా గురువారం కర్నాటకలోని బెంగళూరులోని ఫ్రీడమ్ పార్క్ వద్ద వివిధ పౌర సంఘాల సంస్థలు 'పీపుల్స్ ట్రిబ్యునల్' పేరుతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నటుడు, కార్యకర్త ప్రకాష్ రాజ్, యూట్యూబర్ ధ్రువ్ రాథీ, కాక్రోచ్ జనతా పార్టీ (సిజెపి) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే పాల్గొన్నారు. మహిళలు, విద్యార్థులతో సహా పెద్ద సంఖ్యలో నిరసనకారులు తరువాయి 8లో



## ఓటు కోసం కొత్తగా 4,88,417 దరఖాస్తులు

- 'సర్‌లో' అభ్యంతరాలు, క్లెయిమ్స్‌లకు ముగిసిన గడువు
- వివరాలు వెల్లడించిన రాష్ట్ర సిఇఒ కార్యాలయం

ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా కొత్త ఓటు కోసం 4,88,417 మంది దరఖాస్తు చేసుకున్నారు. రాష్ట్రంలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్)లో అభ్యంతరాలు క్లెయిమ్స్‌ల గడువు బుధవారంతో ముగిసింది. ఎస్ఐఆర్‌కు సంబంధించిన వివరాలను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సిఇఒ) కార్యాలయం వెల్లడించింది. ఈ ఏడాది తరువాయి 8లో




08

## ఫ్రాన్స్‌లో నిరసనలు ఉధృతం

లక్షలమంది విద్యార్థులు,కార్మికులు,టీచర్లు,పేరెంట్స్ వీధుల్లోకి.. ● వలస సమస్యే దీనికి కారణం : ట్రంప్

## నేడే ఆర్‌టిసి 'గుర్తింపు సంఘం' ఎన్నికలు

- పోటీలో 12 సంఘాలు.. 34,899 మంది ఓటర్లు
- ఉదయం 5 నుంచి సాయంత్రం 6 వరకు పోలింగ్.. 17న ఫలితాలు

ప్రజాపక్షం/హైదరాబాద్




తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టిజిఎస్ఆర్‌టిసి)లో దాదాపు పదేళ్ల నిరీక్షణకు తెరపడింది. కార్మికుల తీర్పునకు రంగం సిద్ధమైంది. గుర్తింపు కోసం 12 కార్మిక సంఘాలు.. కూటములుగా విడిపోయి హోరాహోరీగా తలపడుతున్నాయి. దాదాపు 34,899 మంది ఉద్యోగులు తమ ఓటుతో ఎవరి వెంటే ఉన్నారో తేల్చనున్నారు. వేతన సవరణ, పెండింగ్ బకాయిలు, ఉద్యోగ భద్రత, కారుణ్య నియామకాలు, పదవీ విరమణ ప్రయోజనాలు, ఆర్‌టిసి విలీనం వంటి సమస్యలపై సంఘాలు ఇచ్చిన హామీలకు కార్మికులు బ్యాలెట్ ద్వారా సమాధానం ఇవ్వనున్నారు. నేడు ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు రహస్య బ్యాలెట్ పద్ధతిలో పోలింగ్ జరుగుతుంది. ప్రతి ఉద్యోగి రెండు ఓట్లు వేయనున్నారు. ఒకటి రాష్ట్ర స్థాయి గుర్తింపు సంఘం కోసం.. మరొకటి రీజియన్ స్థాయి తరువాయి 8లో



## ప్రముఖ నటుడు నానా పటేకర్ కన్నుమూత

**పనాజి :** భారతీయ చిత్ర పరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. ప్రముఖ విలక్షణ నటుడు నానా పటేకర్ కన్నుమూశారు. గోవాలోని తన నివాసంలో తీవ్రమైన గుండెపోటు రావడంతో 75 ఏళ్ల వయసులో ఆయన తుదిశ్వాస విడిచారు. నాలుగు దశాబ్దాలకు పైగా అద్భుతమైన నటనతో యావత్ దేశ ప్రేక్షకులను అలరించిన నానాపటేకర్ మరణంపై చిత్ర ప్రముఖులు విచారం వ్యక్తం చేస్తున్నారు. గురువారం తెల్లవారుజామున మూడున్నర గంటలకు తనకు తరువాయి 8లో

# రహదారుల పరిశుభ్రత, భద్రతపై ప్రత్యేక దృష్టి

### అక్రమ ఆక్రమణలు తొలగించి ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించాలి

### అధికారులను ఆదేశించిన కలెక్టర్



**ప్రజాపక్షం/హనుమకొండ:** నగరంలో రహదారుల వెంట ఉన్న ఆక్రమణలను తక్షణమే తొలగించి, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేకాధికారి చాహత్ బాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు.గురువారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేకాధికారి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్నతో కలిసి నగరంలోని కల్లుమండువా జంక్షన్, చింతగట్టు క్యాంపు, రామారం, కాకతీయ యూనివర్సిటీ రెండవ గేట్, ప్రధాన రహదారి తదితర ప్రాంతాల్లో పర్యటించి రహదారుల పరిస్థితి, ట్రాఫిక్, ఆక్రమణలు, పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించారు.రహదారికి ఇరువైపులా ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలిగించే విధంగా ఏర్పాటు చేసిన బిల్ బోర్డులు, ఫ్లెక్సీలు, డబ్బాలు తదితర ఆక్రమణలను గుర్తించి వెంటనే తొలగించాలని టౌన్ ప్లానింగ్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఇంజనీరింగ్ విభాగాల అధికారులను ఆదేశించారు.రహదారుల వెంట ఆక్రమణల కారణంగా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడటమే కాకుండా ప్రమాదాలకు అవకాశం ఉన్నందున, ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా ఆక్రమణల తొలగింపు చర్యలు చేపట్టి పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు, వాహనదారులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన రాకపోకలు కల్పించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.అదేవిధంగా నగరంలోని పారిశుద్ధ్య నిర్వహణను కూడా కలెక్టర్ పరిశీలించారు. రహదారులు, ప్రధాన కూడళ్లు, పరిసర ప్రాంతాల్లో నిత్యం పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తూ నగరాన్ని మరింత పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. డివైడర్లు, మీడియన్స్ మరమ్మతులు ఉన్నట్లయితే వెంటనే చేయించాలన్నారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వెంకన్న మాట్లాడుతూ రహదారుల వెంట ఆక్రమణలను గుర్తించి తొలగించడంతో పాటు, ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా సంబంధిత విభాగాల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సందర్భంగా సిఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎస్ఈ రాజ్ కుమార్, సీహెచ్వో లక్ష్మి రెడ్డి, సిటీ ప్లానర్ రవీందర్ రెడేకర్,డిఎఫ్ఓ శంకర్ లింగం, ఈఈ రవికుమార్ తో పాటు ఇంజనీరింగ్, పారిశుద్ధ్య, టౌన్ ప్లానింగ్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## టిబి నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం కీలకం



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** 2030 నాటికి దేశాన్ని టీబీ రహితంగా మార్చే లక్ష్యంతో జిల్లాలో 12 గ్రామపంచాయతీలు టీబి రహిత గ్రామపంచాయతీలుగా 12 గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందని, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సూచించారు. గురువారం ఐడీఓసీలో జిల్లా వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన టీబీ రహిత గ్రామ పంచాయతీల సన్మానం, జోష్ బృందాల ప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అధిక ముప్పు ఉన్న గ్రామాలను గుర్తించి మొబైల్ ఎక్స్‌రే వాహనాల ద్వారా విస్తృతంగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టీబీ నిర్ధారణ అయిన వారికి నాలుగు నెలల పాటు ఉచిత వైద్యం, మందులు అందిస్తున్నామని చెప్పారు. బాధితులతో సన్నిహితంగా ఉండే వారికి వ్యాధి సోకకుండా మూడు నెలల పాటు ముందస్తు రక్షణ మందులను కూడా ఉచితంగా అందిస్తున్నట్లు వివరించారు. టీబీ బాధితులు చికిత్స పూర్తయ్యే వరకు ప్రతి నెలా రూ.1,000 చొప్పున పోషణ భత్యం అందిస్తున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. గ్రామాల్లో టీబీ కేసులను తొలిదశలోనే గుర్తించడంతో పాటు ప్రజల్లో వ్యాధిపై అవగాహన పెంచేందుకు మై భారత్ వాలంటీర్లతో కలిసి జాయింట్ స్క్వాడ్, జోష్ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టీబీ లక్షణాలు కనిపించిన వెంటనే సమీపంలోని ప్రభుత్వ వైద్య కేంద్రాల్లో ఉచిత పరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు సూచించారు. టీబీని తొలిదశలో గుర్తించి, వైద్యుల సూచనల మేరకు పూర్తి చికిత్స తీసుకుంటే పూర్తిగా నయం చేసుకోవచ్చని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అనంతరం టీబీ రహిత గ్రామాలుగా ఎంపికైన 12 గ్రామ పంచాయతీల సర్పంచులను ఎమ్మెల్యే, అధికారులు శాలువాలు, ప్రశంసాపత్రాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, జిల్లా వైద్యాధికారి డా॥ మధుసూదన్, వైద్యులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** రూ.50 వేల కోసం వ్యక్తిని హత్య చేసిన కేసులో నిందితుడికి జీవిత ఖైదు పడింది. ఈ మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జె. జీవన్ కుమార్ గురువారం తీర్పు వెలువరించారు. కేసు వివరాలు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం పెద్దకోమటిపల్లి గ్రామానికి చెందిన పెరుగు రమేష్ (26) కు, పర్లపెల్లి గ్రామానికి చెందిన అక్కపెల్లి మల్లయ్యతో పరిచయం ఉంది. 2020 సెప్టెంబర్ 4న మల్లయ్య తన వ్యక్తిగత అవసరాల కోసం ఆకినపల్లి గ్రామంలోని తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంకు నుంచి రూ.50 వేల నగదు డ్రా చేసుకున్నాడు. అనంతరం రమేష్‌కు చెందిన ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి బయలుదేరాడు.మరుసటి రోజు పర్లపెల్లి గ్రామ శివారులోని మల్లయ్య వ్యవసాయ క్షేత్రం లోని బావిలో అతడి మృతదేహం లభ్యమైంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మొగుళ్లపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసు కోర్టులో సుమారు ఐదేళ్ల పాటు విచారణ కొనసాగింది. సాక్ష్యాధారాలను పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి, నిందితుడు పెరుగు రమేష్‌కు జీవిత ఖైదుతో పాటు రూ.4 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.

## గుర్తు తెలియని వాహనం ఢీ కొని మహిళ మృతి



**ప్రజాపక్షం/రాయపర్తి:** గుర్తు తెలియని వాహనం ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని మైలారం గ్రామంలోని వరంగల్..ఖమ్మం జాతీయ రహదారిపై గురువారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన వంగ సరస్వతి(48) గ్రామంలోని కిరాణ దుకాణంకు వెళుతుండగా గుర్తు తెలియని వాహనం వెనుక నుండి ఢీకొట్టడంతో తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వర్ధన్నపేట హాస్పటల్‌కు తరలించారు. మృతురాలి కూతురు నవ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ముత్యం రాజేందర్ తెలిపారు.

## గోదావరిలో పడి బాలుడు మృతి



**ప్రజాపక్షం/వాజేడు:** గోదావరి నదిలో పడి ఆరేళ్ల బాలుడు మృతి చెందిన విషాద ఘటన ములుగు జిల్లా వాజేడు మండలంలో గురువారం చోటుచేసుకుంది పూసూర్ గ్రామానికి చెందిన కుమ్మరి వెంకటేష్ రజిత దంపతుల ఒక్కగానొక్క కుమారుడు కుమ్మరి హేమంత్ (6) గోదావరిలో పడి మృతి చెందాడు అదే గ్రామానికి చెందిన జాడి రేవంత్ తెలిపిన వివరాల ప్రకారం గురువారం ఉదయం హేమంత్ రేవంత్ ఇద్దరు కాలకృత్యలు తీర్చుకునేందుకు ఊరు బయట గోదావరి ఒడ్డుకు వెళ్లారు అనంతరం నీళ్ల బాటిల్ తీసుకురావడానికి వెళ్లిన హేమంత్ గోదావరి నది వైపు వెళ్లగా ప్రమాదవశాత్తు కాలు జారి నదిలో పడిపోయాడు ఈ ఘటనను చూసిన రేవంత్ భయంతో అక్కడి నుంచి ఇంటికి వెళ్లిపోయినట్లు తెలిపాడు హేమంత్ ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు రేవంత్ హేమంత్ తల్లిదండ్రుల అడగగా గోదావరిలో పడిపోన విషయం చెప్పడంతో దీంతో గ్రామస్తులు వెంటనే గొదావరి వద్దకు చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు కొంతసేపటి అనంతరం బాలుడి మృతదేహాన్ని గుర్తించి బయటకు తీశారు సమాచారం అందుకున్న రెవెన్యూ పోలిసు సిబ్బంది సంఘటనా స్థలానికి చెరుకుని వివరాలు సేకరించి విచారణ చేపట్టారు పోస్టుమార్టం నిమిత్తం ఏటూరు నాగారం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## ‘కాంగ్రెస్’ జాతీయ రహదారిపై ధర్నా




**ప్రజాపక్షం/ములుగు:** కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్‌ను వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం ములుగు జిల్లా కేంద్రంలో నిరసన ర్యాలీ, ధర్నా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఢిల్లీలో సిఈసికి వ్యతిరేకంగా నిరసన చేపట్టిన కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీలను అరెస్టు చేయడాన్ని ఖండించారు. ఎన్నికల సంఘం బిజెపికి అనుకూలంగా వ్యవహరిస్తూ ఓట్లను తొలగిస్తుందని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ఈ మేరకు జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పైడాకుల అశోక్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం తీరుపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోందని అన్నారు. ఓట్ల తొలగింపు వ్యవహారంపై సమగ్రంగా స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, కళ్యాణి, చంద్రకళ, బైరెడ్డి భగవాన్‌రెడ్డి, జక్కుల రేవంత్ యాదవ్, రాజేందర్ గౌడ్, వంగ రవియాదవ్, పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలను తనిఖీ

### ఐటిడిఏ పిఒ లెనిన్ వత్సల్ టోప్పో

**ప్రజాపక్షం/వెంకటాపూర్:** మండలంలోని బూర్గుపేట గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలను ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో సందర్శించి పాఠశాలలోని విద్యా పరిస్థితులు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా తరగతి గదులను సందర్శించిన పీఓ విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యసన స్థాయి, విద్యా ప్రగతిని తెలుసుకున్నారు. విద్యార్థుల నోట్‌బుక్స్, పాఠ్య పుస్తకాలు, తరగతి బోధనకు సంబంధించిన అంశాలను పరిశీలించి, విద్యార్థులు చదువుపై మరింత శ్రద్ధ చూపాలని సూచించారు. పాఠశాల రికార్డులు, విద్యా సంబంధిత పుస్తకాలు, ఇతర నిర్వహణ అంశాలను కూడా పరిశీలించి, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు సమర్థవంతంగా అందేలా చూడాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థుల క్రమశిక్షణ, హాజరు, ఆరోగ్యం వసతి సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని పీఓ లెనిన్ వత్సల్ టోప్పో సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అనుకూలమైన విద్యా వాతావరణం కల్పించేలా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

## భూగర్భ జలాలను సంరక్షిస్తూ ఆయిల్‌పామ్ సాగు

### కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచన



**ప్రజాపక్షం/వరంగల్:** ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితుల్లో ఆయిల్‌పామ్ రైతులు భూగర్భ జలాలు, నీటి వనరులను సంరక్షించుకుంటూ బిందు సేద్యం ద్వారా శాస్త్రీయ యాజమాన్య పద్ధతులు పాటించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. తక్కువ నీటితో అధిక లాభాలు పొందే పంటల వైపు రైతులు దృష్టి సారించాలని, జిల్లాలో ఎగుమతులకు అవకాశమున్న పంటలను ప్రోత్సహించాలని అన్నారు. గీసుకొండ మండలం కొనాయిమాకులలోని పిడిఆర్ గార్డెన్స్‌లో గురువారం వరంగల్ జిల్లా ఆయిల్‌పామ్ రైతుల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు. అధిక నీటి వినియోగం అవసరమయ్యే పంటల వైపు వెళ్లకుండా, నీటి పొదుపు పద్ధతులను అవలంబించాలని తెలిపారు. ఆయిల్‌పామ్ సాగులో ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులపై జాతీయ ఆయిల్‌పామ్ పరిశోధన సంస్థ, పెదవేగి, ఏలూరు జిల్లా నుంచి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం.వి. ప్రసాద్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు వివరించారు. ముఖ్యంగా నీటి యాజమాన్యం, ఎరువుల యాజమాన్యం, పరాగసంపర్క కీటకాల వినియోగం, గెలల అభివృద్ధి తదితర అంశాలపై అవగాహన కల్పించారు. శాస్త్రవేత్త రాజు పోషకాల యాజమాన్యంపై రైతులకు సూచనలు అందించారు. జిల్లా ఉద్యానాధికారి ఆర్. శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని మరింత పెంచడంతో పాటు రైతుల ఆర్థికాభివృద్ధికి ఉద్యానశాఖ అందిస్తున్న రాయితీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆయిల్‌పామ్ అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, వెంకట్‌రెడ్డి, ఉద్యాన అధికారులు రాకేష్, జ్యోతి, మానస, జిల్లాలోని వివిధ మండలాల నుంచి సుమారు 400 మంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన

### కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశం



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ఎల్ నినో ప్రభావం వల్లయాసంగి (రబీ) సీజన్‌లో నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటల సాగును పెద్ద ఎత్తున చేపట్టేలా రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం క్యాంపు కార్యాలయంలో యాసంగిలో పంటల సాగు కార్యాచరణ ప్రణాళికపై వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరి సాగుపై అధికంగా ఆధారపడకుండా జొన్న, మినుములు, పెసర్లు, కూరగాయలు, ఉద్యానవన పంటల సాగును ప్రోత్సహించాలని సూచించారు. నీటి లభ్యతను పరిగణనలోకి తీసుకుని పంటల ప్రణాళిక రూపొందించాలని, భూములు బీడుగా ఉండకుండా ప్రత్యామ్నాయ పంటలు, పప్పుధాన్యాలు, కూరగాయల సాగు వైపు రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. ప్రత్యామ్నాయ పంటల ప్రయోజనాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, గ్రామస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులతో సమావేశాలు నిర్వహించి సాగు ప్రణాళికపై సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. గత రబీ సీజన్‌లో సాగు పరిస్థితులను సమీక్షించి, లోటుపాట్లను అధిగమించేలా ఈసారి ముందస్తు కార్యాచరణ చేపట్టాలని సూచించారు. యూరియా పంపిణీలో ఎదురవుతున్న సమస్యలు, అడ్డంకులపై సమగ్ర నివేదిక సిద్ధం చేసి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, సాంకేతిక సలహాలు సకాలంలో అందేలా శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. నానో డీఏపీ, నానో యూరియా వినియోగంతో పంటలకు అవసరమైన పోషకాలు సమర్థంగా అందడంతో పాటు దిగుబడులు పెరిగే అవకాశం ఉందన్నారు. కోరమండల్ సంస్థ ప్రతినిధులు కూడా గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి బాబూరావు, ఉద్యానవన శాఖ అధికారి తిరుపతి, వ్యవసాయ శాఖ ఏడీఎలు శ్రీపాల్, రమేష్, కోరమండల్ సంస్థ అగ్రోనమిస్ట్ వినోద్, జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ‘క్షయ’ నిర్మూలనకు సమష్టి కృషి



**ప్రజాపక్షం/జనగామ:** క్షయ వ్యాధి నిర్మూలనకు సమిష్టిగా కృషి చేయాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు వ్యాధి లక్షణాలు, ఉన్న వారిని తొలి దశలోనే గుర్తించి వైద్య సేవలు అందించాలన్నారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో టిబి ముక్త్ పంచాయత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. క్షయ వ్యాధి ఒక తీవ్రమైన అంటు వ్యాధి అని దీనిపై ప్రజలకు సరియైన అవగాహన అవసరమన్నారు. క్షయ వ్యాధి ప్రధానంగా దగ్గు, తుమ్ముల ద్వారా వెలువడే తుంపర్ల ద్వారా ఒకరి నుండి మరొకరికి వ్యాపించే అవకాశం ఉంటుందన్నారు. టివిలో సాధారణ టిబితో పాటు మల్టీ డ్రగ్ రెసిస్టెంట్ టివి వంటి రకాలు ఉన్నాయని, వ్యాధి నిర్ధారణ అయిన వారికి వైద్యుల సూచనల మేరకు నిర్ణీత కాలంలో పాటు మందులు క్రమం తప్పకుండా వినియోగించాలని సూచించారు. డోట్స్ వంటి చికిత్సావ ఇధానాల ద్వారా రోగులకు నిరంతర వైద్య పర్యవేక్షణ అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామ స్థాయిలో టిబితో పాటు హెచ్ఐవి పరీక్షలకు కూడా విస్తృతంగా నిర్వహించాలని, పరీక్షల విషయంలో వంద శాతం లక్ష్యాన్ని సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. టిబి బాధితులకు మందులతో పాటు పౌష్టికాహారం ఎంతో అవసరమని,న రోగులకు అవసరమైన ప్రోటీన్‌తో కూడినిన పౌష్టికాహారం అందేలా చూచనలు చేయాలన్నారు. చికిత్స మద్యలో నిలిపివేయరాదని, వైద్యుల సూచనలు తప్పక పాటించాలన్నారు. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, ఆకల లేక పోకపోవడం వంటి లక్షణాలు కొనసాగుతున్నట్లు అయితే తప్పనిసరిగా సమీపంలోని హాస్పటల్‌కు వెల్లి డాక్టర్‌ను సంప్రదించాలన్నారు. టిబి లక్షనాలు, వ్యాధి నిర్ధారణ, చికిత్స, పోషకాహారం, వ్యాధి నివారణ తదితర అంశాలపై గ్రామ స్థాయిలో ప్రజలకు విస్తృంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ వాణిశ్రీ, ప్రోగ్రామింగ్ అధికారి మల్లికార్జున్‌రావు, జనగామ ఆర్‌డిఓ గోపిరాం, జిల్లా పరిషత్ సిఈఓ బాలరామరావు, సిపిఓ చినకోట్యానాయక్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి విక్రమ్, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి మురళీధర్‌రావు, అదనపు డిఆర్‌డిఏ అధికారి సూరి పాల్గొన్నారు.

## పేదింటి ఆడపడుచులకు కల్యాణలక్ష్మి వరం

### 264 మందికి రూ.2.64 కోట్ల చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** పేదింటి ఆడపడుచుల పెళ్ళిళ్లకు కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలు అండగా నిలుస్తున్నాయని మాజీ మంత్రి కొండా సురేఖ అన్నారు. వరంగల్ 21వ డివిజన్‌లోని ఏ1 ఫంక్షన్‌హాల్‌లో గురువారం 264 మంది లబ్దిదారులకు రూ.2,64,30,624 విలువైన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలకు ప్రభుత్వం భరోసా కల్పిస్తుందన్నారు. నిరుపేద కుటుంబాల సంక్షేమం, సమాన న్యాయం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో విద్య, వైద్యం, సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్నట్లు చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంపు, రూ.500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు అందజేస్తున్నామని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాశ్, కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్, మాజీ కార్పొరేటర్ ఎండి పుర్ఖాన్, తహసీల్దార్లు శ్రీకాంత్, ఎండి ఇక్బాల్, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## ‘మీ ప్రయాణం’ యాప్ ద్వారా ఉద్యోగుల హాజరు నమోదు చేయాలి

### అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్. మహేందర్ జి



**ప్రజాపక్షం/ములుగు:** ప్రభుత్వ ఉద్యోగుల సమయపాలన, పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించేందుకు ప్రవేశపెట్టిన 'మీ ప్రయాణం' యాప్ ద్వారా అధికారులు, సిబ్బంది హాజరు నమోదు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) సిహెచ్ మహేందర్ సూచించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో వివిధ శాఖల నోడల్ అధికారులు, ఉద్యోగులకు యాప్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయి నుండి క్షేత్రస్థాయి వరకు పనిచేస్తున్న అఇకారులు, ఉద్యోగులు యాప్ వినియోగంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. రెగ్యులర్, కాంట్రాక్ట్, పొరుగు సేవల ఉద్యోగుల వివరాలను సంబంధిత శాఖల నోడల్ అధికారులు త్వరితగతిన నమోదు చేయాలని ఆదేశించారు. ఉద్యోగులు కార్యాలయానికి వచ్చినప్పుడు, విధులు ముగించుకుని వెళ్లేటప్పుడు చరవాణిలోని యాప్ ద్వారా ముఖ గుర్తింపుతో హాజరు నమోదు చేసుకోవాలని సూచించారు. ముఖ గుర్తింపుతో పాటు కార్యాలయ ప్రదేశాన్ని ధృవీకరించే సదుపాయం యాప్‌లో ఉందని తెలిపారు. ఇతరుల తరుపున హాజరు నమోదు చేయడాన్ని నివారించేందుకు ఈ విధానం ఉపయోగపడుతుందన్నారు. శాఖాధిపతులు తమ పరిధిలోని ఉద్యోగుల హాజరు వివరాలను పర్యవేక్షించడంతో పాటు నివేదికలను పరిశీలించే అవకాశం యాప్‌లో ఉందని పేర్కొన్నారు. ఉద్యోగులు కార్యాలయ వేళల్లో ప్రజలకు అందుబాటులో ఉండి సేవలను సకాలంలో అందించాలని సూచించారు. ఉద్యోగుల పేర్లు, ఉద్యోగ గుర్తింపు సంఖ్య, శాఖ, హోదా, చరవాణి నంబర్ తదితర వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని చెప్పారు. సాంకేతిక సమస్యలు తలెత్తితే సంబంధిత నోడల్ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సందేహాల నివృత్తికి 'మీ ప్రయాణం' యాప్ జిల్లా నోడల్ అధికారి, ఈడిఎం దేవేందర్‌ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్‌రావు, ఐటిడిఏ ఎస్‌డిసి ప్రతాప్, నోడల్ అధికారి ఈడిఎం దేవేందర్, సాంకేతిక బృందం ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

SHRIRAM Finance
వాహనముల బహిరంగ వేలం ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియచేయునది ఏమనగా ఈ క్రింది వాహనములు వాయిదాలు సకాలంలో చెల్లించని కారణంగా స్వాధీన పరుచుకున్న వాహనములు ఉన్నవి ఉన్నట్లుగా వేలం ద్వారా విక్రయించుటకు నిర్ణయించనైనది.

| S.No | VEHICLE NO | MAKE & MODEL | YEAR |
|---|---|---|---|
| 1 | TG24T1523 | EICHER PRO 3019 BS6 FBT | 2024 |
| 2 | TS03EF-1208 | JOHN DEERE 5310 HARVESTER | 2015 |
| 3 | TS03UB9137 | TATA ACE MEGA XL | 2017 |

AUCTION DATE : 10-10-2026
VENUE : SHRIRAM AUTOMAL WARANGAL, PUNNEL CROSS ROAD, BOLLIKUNTA, WARANGAL
గమనిక : ప్రకటన తేది నుండి బండి అమ్ముడు అయే వరకు వర్తించును
SHRIRAM FINANCE LIMITED
H.No 15-1-237, Shop No. 1, 2 & 3, 2nd Floor Warangal City Center, Beside Guarduan Hospital, Opp : L B College, Mulugu Road, Cell : 9700100937, 9989313186

## వైద్యసేవల్లో నిర్లక్ష్యానికి తావుండొద్దు : కలెక్టర్ అంకిత్



ప్రజాపక్షం/భద్రాద్రికొత్తగూడెం:జిల్లాలో ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలను అందించేందుకు వైద్యసిబ్బంది అంతా సమన్వయంతో విధులు నిర్వహించాలని కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. గురువారం వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించన శాఖాధికారులతో సమీక్ష నిర్వహించి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓపి సమయాలను వైద్యులతో పాటు సిబ్బంది అంతా పాటించాలని, అత్యవసర వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం వాటిల్లకుండా వైద్యులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పాల్వంచ, రామవరం, అశ్వారావుపేట భద్రాచలం బూర్గంపాడు తదితర ప్రాంతాల్లో వైద్యసేవల పరిస్థితిని సమీక్షిస్తూ ప్రతీ అంశాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి ప్రాంగణాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, వైద్యసేవలను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ మందులు సిద్దంగా ఉంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిసిహెచ్ఎస్ రవిబాబు, జిల్లా ఏరియా ఆస్పత్రుల సూపరింటెండెంట్‌లు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలు పంపిణీ



ప్రజాపక్షం/సత్తుపల్లి:ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో ఆంగ్ల భాషపై అవగాహన, మాట్లాడే నైపుణ్యాలను పెంపొందించేందుకు ఆశా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలను అందుబాటులోకి తీసుకువచ్చారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఈ పుస్తకాలు ఉపయోగపడనున్నాయి.గురువారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్ సమక్షంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర, ఐఎఎస్ స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలను ఆవిష్కరించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆంగ్ల భాషలో మాట్లాడే నైపుణ్యాలను పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి అజయ్ యాదవ్, తహశీల్దార్ పున్న సత్యనారాయణ, ఎంపిడిఒ నాగేశ్వరరావు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నకేశవరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, నాయకులు కమల్ పాషా మహ్మద్, పట్టణ కాంగ్రెస్ నాయకులు, వార్డు కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు, ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

## నాణ్యమైన దర్యాప్తుతోనే నేరస్తులకు శిక్ష




ప్రజాపక్షం/భద్రాద్రికొత్తగూడెం:ప్రతీ కేసులో నాణ్యమైన దర్యాప్తు చే యడం ద్వారానే నిజమైన నేరస్తులకు శిక్ష పడుతుందని, బాధితులకు న్యా యం జరుగుతుందని ఎస్‌పి రోహిత్ రాజ్ అన్నారు. గురువారం నిర్వహించిన నెలవారీ సమీక్షలో ఆయన మాట్లాడారు. గంజాయి రవాణా విక్రయా లు నియోగంపై ప్రత్యేక నిఘా పెంచాలన్నారు. గంజాయి సేవించే వారిని గుర్తించి డి అడిక్షన్ సెంటర్లకు తరలించాలన్నారు. ఫోక్సో ఎస్‌సి ఎస్‌టి మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం 2026 సం. పలు పతకాలు సాధించిన పోలీస్ అధికారులు, సిబ్బందికి ఎస్పీ పతకాలు అందజేసి అభినందించారు.

## ఆలయ శంకుస్థాపన ఏర్పాట్లు పరిశీలన



ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ శంకుస్థాపన ఏర్పాట్లను ఖమ్మం కార్పోరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య పరిశీలించారు. గురువారం అల్లిపురం కొత్తగూడెం సమీపంలో నూతనంగా నిర్మించనున్న ఆలయ శంకుస్థాపన ఏర్పాట్లను కమిషనర్ పరిశీలించారు. ఈనెల 12న శంకుస్థాపన (భూమిపూజ) జరగనున్న నేపథ్యంలో అతిథులు, భక్తులు ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు సూచించారు. కార్యక్రమం సజావుగా జరిగేలా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ అనిల్, సొసైటీ చైర్మన్ రావూరి సైదుబాబు, అధికారులు, నల్లమల ఆనంద్ పాల్గొన్నారు.

## ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ఠ నిఘా

ఇవిఎం గోడౌన్ నెలవారీ తనిఖీ చేసిన కలెక్టర్



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘాతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డితో కలిసి నెలవారి తనిఖీ చేశారు. ఇవిఎం గోడౌన్ సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. అగ్నిమాపక పరికరాలు, సిసి కెమెరాలను పరిశీలించి అవి పనిచేస్తున్నవి లేనివి అడిగి తెలుసుకున్నారు. అత్యవసర సైరన్ మోగుతున్నది పరిశీలించారు. భద్రతా సిబ్బంది షిఫ్టుల వారి గురించి అడిగి తెలుసుకున్నారు. భద్రతా లోపాలు లేకుండా చూడాలన్నారు. తనిఖీ రిజిస్టర్లలో కలెక్టర్ సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ ఎంఎ రాజు, డిటి అన్సారీ, అధికారులు పాల్గొన్నారు.

# వేగంగా సీతారామ, సత్తుపల్లి ట్రంక్ పనులు

- భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలి
- రైతులకు పరిహారం అందించాలి
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి మంత్రి తుమ్మల విజ్ఞప్తి



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ఉమ్మడి ఖమ్మంజిల్లాలో సాగునీటి అవసరాలను తీర్చడంతో పాటు రైతుల భూములను సస్యశ్యామలం చేసే లక్ష్యంతో చేపట్టిన సీతారామ ఎత్తిపోతల పథకం, సత్తుపల్లి ట్రంక్ పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. గురువారం నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రాజెక్టుల పురోగతి, పెండింగ్ పనులు, భూ సేకరణ, పైపులైన్ నిర్మాణం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. భూసేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేసి భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం వెంటనే అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. సత్తుపల్లి ట్రంక్ పనులను త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరాన్ని మంత్రి తుమ్మల వివరించారు. ట్రంక్ పనులు పూర్తయితే సత్తుపల్లి, వేంసూరు మండలాల పరిధిలో సాగు, తాగునీటి అవసరాలను తీర్చే అవకాశం ఏర్పడుతుందన్నారు. వర్షాభావ పరిస్థితులు ఎదురైనప్పుడు ఆయకట్టు రైతులకు సాగునీటి భరోసా కల్పించడంలో ఈ ప్రాజెక్టులు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. సాగర్ ఆయకట్టు పరిధిలోని వైరా లంకాసాగర్ ప్రాంతాలకు సీతారామ ప్రాజెక్టు ద్వారా ఇటీవల నీటిని విడుదల చేసిన విషయాన్ని కూడా ప్రస్తావించారు. మంత్రి తుమ్మల విజ్ఞప్తులపై నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పైపులైన్, టన్నెల్ పురోగతిపై చర్చించారు. రైతులకు వీలైనంత త్వరగా సాగునీరు అందేలా పెండింగ్ పనులను వేగవంతం చేయడం, భూసేకరణ సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

## రాహుల్, ప్రియాంక గాంధీ అరెస్టుకు నిరసనగా కాంగ్రెస్ ఆందోళన

ధర్నా, రాస్తారోకోలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



ప్రజాపక్షం/మణుగూరు:ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద ఓటర్ల జాబితా సవరణ అంశంపై నిరసన వ్యక్తం చేస్తూ కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు, ఎంపీ రాహుల్ గాంధీ, ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా తదితర ప్రతిపక్ష ఎంపీలను పోలీసులు అదుపులోకి తీసుకున్న ఘటనకు నిరసనగా మణుగూరులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. మణుగూరు అంబేద్కర్ సెంటర్‌లో నిర్వహించిన ధర్నా, రాస్తారోకో కార్యక్రమాల్లో పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు పాల్గొని కాంగ్రెస్ శ్రేణులకు సంఘీభావం తెలిపారు. అనంతరం పట్టణంలో నిర్వహించిన నిరసన ర్యాలీలోనూ ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని అన్నారు. ఓటర్ల జాబితాకు సంబంధించిన అంశాలపై ప్రతిపక్షాలు లేవనెత్తుతున్న ప్రశ్నలకు కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం స్పష్టత ఇవ్వాలని కోరారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు పూర్తి విశ్వాసం కలిగేలా పారదర్శకత పాటించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం పట్టణంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని పార్టీ శ్రేణులతో కలిసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మణుగూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పీరినాకి నవీన్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కురం రవి ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, మండల, పట్టణ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, ఐఎన్‌టీయూసి నాయకులు, లారీ యూనియన్ ప్రతినిధులు, బొగ్గు ముఠా కార్మికులు, గుమాస్తాల సంఘం నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు నమోదుపై బిఆర్ఎస్ విస్తృత ప్రచారం



ప్రజాపక్షం/సత్తుపల్లి:రానున్న ఖమ్మం– నల్గొండ – వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో సత్తుపల్లిలో బిఆర్ఎస్ నాయకులు విస్తృతంగా ఓటు నమోదు కార్యక్రమం చేపట్టారు. మాజీ మున్సిపల్ చై ర్మన్ కూసంపూడి మహేష్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొ త్తూరు ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం పలు విద్యాసంస్థల ను సందర్శించి ఉపాధ్యాయులు, లెక్చరర్లకు ఓటు నమోదు ప్రక్రియపై అ వగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి గ్రాడ్యుయేట్ తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని కోరారు. టీచర్లు, ఉద్యోగులు, సాఫ్ట్‌వేర్ నిపుణులు, వైద్యులు, పార్టీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ నాయకులు కొత్తూరు ఉమామహేశ్వరరావు, చాంద్‌పాషా, బెల్లంకొండ రాము తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో భూ రీసర్వే పరిశీలించిన కలెక్టర్

సమస్యలు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలని అధికారులకు ఆదేశం



ప్రజాపక్షం/జూలూరుపాడు:జూలూరుపాడు మండల పరిధిలోని నల్లబండ బోడు గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న భూ రీసర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా భూ రీసర్వే పురోగతి, ఇప్పటివరకు చేపట్టిన సర్వే వివరాలు, గ్రామ సరిహద్దుల నిర్ధారణ తదితర అంశాలను సర్వే, రెవెన్యూ అధికారులు, తహశీల్దార్‌ను అడిగి తెలుసుకున్నారు. నల్లబండ బోడు గ్రామపంచాయతీ పరిధిలో మొత్తం 1,426 ఎకరాల భూమి ఉండగా, సుమారు 12.50 కిలోమీటర్ల మేర భూ రీసర్వే ప్రక్రియ చేపడుతున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. గ్రామ సరిహద్దులను నిర్ణయిస్తూ సర్వే ప్రక్రియ కొనసాగుతున్నట్లు తెలిపారు. భూ రీసర్వేను పకడ్బందీగా నిర్వహించి, భూముల వివరాలు కచ్చితంగా నమోదు చేయడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. భూ రీసర్వే సందర్భంగా ప్రతి భూమికి సంబంధించిన వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, రికార్డులతో సరిపోల్చి నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. సర్వే ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అవసరమైన సాంకేతిక పద్ధతులను వినియోగించాలని అధికారులను ఆదేశించారు. భూ సరిహద్దుల విషయంలో రైతులకు ఉన్న సందేహాలను క్షేత్రస్థాయిలోనే నివృత్తి చేయాలని సూచించారు. రీసర్వే పూర్తయిన అనంతరం భూములకు సంబంధించిన రికార్డులు మరింత స్పష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం గ్రామంలోని రైతులతో కలెక్టర్ మాట్లాడి భూ రీసర్వే వల్ల కలిగే ప్రయోజనాలు, వారి భూముల వివరాలు, సాగు చేస్తున్న పంటలు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతు భూక్యా పంతులు తనకు రెండు ఎకరాల భూమి ఉందని, అందులో ఒక ఎకరంలో పత్తి, మరో ఎకరంలో మిర్చి సాగు చేస్తున్నట్లు కలెక్టర్‌కు వివరించారు. దీనిపై స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారులు వెంటనే దరఖాస్తును పరిశీలించి, అర్హత మేరకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జూలూరుపాడు తహశీల్దార్ శ్రీనివాస్, సర్వేయర్, సర్పంచ్, రైతులు, సర్వే సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 'నేడు' ఆర్‌టిసిలో గుర్తింపు సంఘం ఎన్నికలు

- బస్సు, కాగడాకే మొగ్గు
- ఏడు డిపోలు, 1,789 మంది ఓటర్లు




ప్రజాపక్షం/ ఖమ్మం : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో ఈనెల తొమ్మిదిన శుక్రవారం కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికలు జరగనున్నాయి. ఖమ్మం రీజియన్ పరిధిలో ఏడు డిపోలు ఉండగా మొత్తం 1,789 మంది ఓటర్లు ఉన్నారు. ఎంప్లాయీస్ యూనియన్, ఎన్ఎంయు, టిఎంయులు ఒక కూటమిగా పోటీ చేస్తున్నాయి. మిత్రపక్షాల ఒప్పందంలో భాగంగా ఖమ్మం రీజియన్‌లో స్థానిక గుర్తింపును ఎన్ఎంయుకు కేటాయించారు. రాష్ట్ర గుర్తింపుకు సంబంధించి ఆర్‌టిసి ఎంప్లాయీస్ యూనియన్ టిఎంయు, ఎన్ఎంయు మద్దతుతో ఉంది. ఖమ్మం రీజియన్‌లో కార్మికులు ఎంప్లాయీస్ యూనియన్ గుర్తు బస్సు, స్థానిక గుర్తింపుకు సంబంధించి ఎన్ఎంయు కాగడ వైపే మొగ్గు చూపుతున్నారు. గతంలో గుర్తింపు సంఘంగా ఉండి కార్మికులను వంచించిన సంఘాల పట్ల కార్మికులు విముఖత చూపుతున్నారు. గడిచిన పదేళ్లుగా ఆర్‌టిసికార్మికుల సమస్యలపై కనీసం పెదవి విప్పనివారు ఏ సమస్యను పట్టించుకోని వారు ఇప్పుడు అది చేస్తాం ఇది చేస్తామని హామీలు ఇస్తుంటే కార్మికులు నమ్మే పరిస్థితి లేకుండాపోయింది. కార్మిక సంఘాలను ఆర్‌టిసిలో రద్దు చేసిన తర్వాత ఎంప్లాయీస్ యూనియన్ కూటమి వివిధ రూపాల్లో పెద్ద ఎత్తున పోరాటం చేసింది. మిత్ర పక్షాలతో కలిసి కూటమిగా ఏర్పడి సమ్మెకు సైతం సిద్ధమైంది. సమ్మెతో కొన్ని హామీలను నెరవేర్చడం జరిగింది. ఇప్పుడు గుర్తింపు సంఘం ఎన్నికలు కూడా ఎంప్లాయీస్ యూనియన్ కూటమి పోరాట ఫలితంగానే జరుగుతున్నాయి. ఆర్‌టిసికార్మికుల ముందు విలీనం, విలీన ప్రక్రియలో భాగంగా ప్రభుత్వంతో జరిగిన ఒప్పందాల్లో ఎవరిని ఎంచుకుంటే తమకు లబ్ధి చేకూరు తుందని తమ హక్కులు కాపాడబడతాయన్న ఆలోచన ఉన్నది. అధికార పార్టీకి తొత్తు సంఘాలుగా ఉన్న వాటికి గుర్తింపునిస్తే రేపు విలీన ప్రక్రియ సక్రమంగా ముగియకపోవడంతో పాటు కార్మికులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. తొత్తు సంఘాలు అధికార పార్టీకి, ప్రభుత్వానికి తానా దందానా అంటే ఆర్‌టిసి సంస్థ భవిష్యత్తు కూడా ప్రశ్నార్థకమవుతుంది. ఈ దశలో ఎన్నికలలో ఎంప్లాయీస్ యూనియన్ కూటమి గుర్తింపు అనివార్య మవుతుంది. కార్మికులు సైతం అదే ఆలోచనలో ఉన్నారు. ఖమ్మం రీజియన్‌లో 637 మంది డ్రైవర్లు, 830 మంది కండక్టర్లు, 178 మంది గ్యారేజీ స్టాఫ్, ఇతరులు 144 మంది ఉన్నారు. మొత్తం 1789 మంది ఓటర్లు శుక్రవారం ఓటు హక్కును వినియోగించు కోనున్నారు. డిపోల వారీగా ఖమ్మం డిపోలో అత్యధికంగా 422, కొత్తగూడెం డిపోలో 176, భద్రాచలంలో 333, సత్తుపల్లిలో 295, మధిరలో 188, మణుగూరు 240, ఇల్లెందులో 106, ఆర్ఎం కార్యాలయం ఖమ్మంలో 29 మంది ఓటర్లు ఉన్నారు. విధులలో ఉన్న సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవచ్చు. ఏ డిపోకు ఆ డిపోలనే ఎన్నికలను నిర్వహిస్తారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ గెలుపే లక్ష్యం

ఓటరు నమోదును ఉద్యమంలా చేపట్టాలి: మాజీ మంత్రి పువ్వాడ



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ఖమ్మంజిల్లాలో భూములు, మట్టి, బైరటీస్ వంటి సహజ వనరుల దోపిడీకి కాంగ్రెస్ నేతలు పాల్పడుతున్నారని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆరోపించారు. రాబోయే ఖమ్మం – వరంగల్– నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పని చేయాలని అజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. గురువారం ఖమ్మం నగరంలోని పువ్వాడ అజయ్‌కుమార్ స్వగృహంలో పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ ఖమ్మం నియోజక వర్గంలో ప్రస్తుతం 28,500 ఓట్లు ఉన్నాయని ప్రతి 100 ఓట్లకు ఒక సమన్వయకర్త ( కో ఆర్డినేటర్) 325 మందికి బాధ్యతలు అప్పగించడం జరిగిందన్నారు. ఎస్ఐఆర్ తరహాలో ప్రతి ఇంటికి వెళ్లి అర్హులైన పట్టభద్రుల వివరాలు సేకరించాలన్నారు. డివిజన్ల వారీగా ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి ఓటు నమోదు ప్రక్రియను ఉధృతం చేయాలన్నారు. తానే స్వయంగా ఈ కార్యక్రమంలో పాల్గొంటానని తెలిపారు. ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, వైద్యులు, న్యాయవాదులు, బ్యాంకింగ్ రంగ ఉద్యోగులు, డిగ్రీ పూర్తి చేసి మూడేళ్లు పూర్తయిన ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగాలు చేస్తున్న వారిని గుర్తించి ఓటరుగా నమోదు చేయించాలని సూచించారు. గతంలో పల్లా రాజేశ్వరరెడ్డికి ఎంఎల్‌సి ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా, ఖమ్మం నియోజక వర్గం నుంచే అత్యధికంగా పట్టభద్రుల ఓట్లు నమోదు చేయించి విజయంలో కీలక పాత్ర పోషించామన్నారు. ఓటు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్‌జెసి కృష్ణ, బచ్చు విజయ్‌కుమార్, పగడాల నాగరాజు, బత్తుల మురళీ, కర్నాటి కృష్ణ, మగ్బూల్, నాగండ్ల కోటేశ్వరరావు, శీలంశెట్టి వీరభద్రం, జ్యోతిరెడ్డి, రోజ్‌లీనా, బుడిగెం శ్రీను, బుర్రి వెంకటేశ్వర్లు, బిక్కసాని జశ్వంత్, పసుమర్తి రాంమోహన్‌రావు, తోట రామారావు, మాటేటి నాగేశ్వరరావు, మెంతుల శ్రీశైలం, వీరునాయక్, పిన్ని కోటేశ్వరరావు, గుత్తా రవి, మద్దినేని వెంకటరమణ, కొంటెముక్కుల వెంకటేశ్వర్లు, మెంటెం రామారావు, సర్పంచులు పాల్గొన్నారు.

## మాజీ రెవెన్యూ అధికారి శ్రీరాంరావు మృతి

రాజకీయపక్షాల నేతలు, జర్నలిస్టు నేతల నివాళి



ప్రజాపక్షం/ ఖమ్మం : మాజీ రెవెన్యూ అధికారి పోలీస్ పటేల్, కవి మాటేటి శ్రీరాంరావు(82)బుధవారం రాత్రి తీవ్ర అనారోగ్యానికి గురై మృతిచెందారు. ప్రస్తుత మహబూబాబాద్ జిల్లా బయ్యారం గ్రామానికి చెందిన శ్రీరాంరావు తొలుత పోలీస్ పటేల్‌గా పనిచేశారు. ఆ తర్వాత రెవెన్యూ శాఖలో వివిధ హోదాలలో పనిచేసిన శ్రీరాంరావు సమర్థుడైన అధికారిగా పేరు తెచ్చుకున్నాడు. కవిగా సమాజ అవగాహనతో పలు రచనలు చేశారు. శ్రీరాంరావుకు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. కుమారుడు మాటేటి వేణుగోపాల్ సీనియర్ జర్నలిస్టుగా టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పనిచేస్తున్నారు.మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంఎల్‌సి తాతా మధు, మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా నాయకులు ఎస్‌కె జానిమియా, కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్, టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ, వివిధ జర్నలిస్టు సంఘాల బాధ్యులు తదితరులు ఆయన భౌతికాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా నలుమూలల నుంచి జర్నలిస్టులు తరలివచ్చి శ్రీరాంరావుకు నివాళులర్పించారు.

## సెలవుల్లో పాఠశాలలు నడిపే యాజమాన్యాలపై చర్యలు




ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్

ప్రజాపక్షం/భద్రాద్రికొత్తగూడెం :దసరా సెలవుల్లో ప్రభుత్వ ఆదేశాలు బేఖాతర్ చేస్తూ తరగతులు నిర్వహించే ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా సమితి ఆధ్వర్యంలో విద్యాశాఖ సూపరింటెండెంట్ శ్రీనివాసరావుకు గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అజిత్ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన సెలవులను సైతం పట్టించుకోకుండా విద్యార్థులను పాఠశాలలకు రప్పించి తరగతులు నిర్వహించడం దుర్మార్గమన్నారు. దీనివల్ల విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతారని ఆవేదనవ్యక్తం చేశారు. దీనిపై విద్యాశాఖాధికారులు వెంటనే స్పందించి జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులను హక్కులను కాలరాస్తూ సెలవుల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రత్యక్షపోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మాణిక్యాల వినయ్, జిల్లా ఉపాధ్యక్షులు కొరిమి సంజయ్ జిల్లా సమితి సభ్యులు జుంజునూరి రాజ్‌కమల్ నాయకులు దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి కుటుంబానికి ఎస్‌బిఐటి ఆర్థిక చేయూత



ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : విద్యార్థి కుటుంబానికి ఎస్‌బిఐటి కళాశాల ఆర్థిక చేయూతనందించింది. ఎస్‌బిఐటి కళాశాలలో సిఎస్ఈ ఎఐఎంఎల్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న పోనుగంటి శ్రీకాంత్ గతేడాది నవంబర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఆ కుటుంబానికి అండగా ఉండేందుకు కళాశాల తరుపున రెండు లక్షలు గురువారం విద్యార్థి తండ్రి పోనుగంటి శ్రీనుకు అందజేసినట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఖమ్మం జిల్లా వరద బీభత్సంలో నాయకన్‌గూడెంకు చెందిన విద్యార్థి తల్లిదండ్రులను కోల్పోవడం, తల్లిని కోల్పోయిన విద్యార్థికి గతంలో ఆర్థిక సాయం అందించినట్లు వైస్ ఛైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్‌కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎవివి శివప్రసాద్ పాల్గొన్నారు.

## గిరిజన రైతులకు నిరంతర ఆదాయం కల్పించాలి :ఐటిడిఎ పిఒ రాహుల్

ప్రజాపక్షం/భద్రాచలం : గిరిజన చిన్నసన్నకారు రైతులకు సాంకేతిక సహకారం మార్గదర్శకత్వం అందించి నిరంతర ఆదాయ వనరులు కల్పించాలని ఐటిడిఎ పిఒ రాహుల్ సూచించారు. గురువారం బిఆర్ఎల్ఎఫ్‌హెచ్ఎఫ్‌సి సిఎస్ఆర్ ప్రాజెక్టులపై బిఆర్ఎల్ఎఫ్ ప్రతినిధులతో సమావేశమైన ఆయన కరకగూడెం, దుమ్ముగూడెం చర్ల మండలాల్లో ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ ఆగ్రో హార్టికల్చర్ న్యూట్రి గార్డెన్స్ పంటల వైవిధ్యీకరణ వంటి నమూనాలను అమలు చేయాలని సూచించారు. ప్రభుత్వ శాఖలతో సమన్వయంతో పథకాలను అనుసంధానం చేసి మరింతమంది రైతులకు ప్రయోజనం కల్పించాలన్నారు.

## పకడ్బందీగా ఓపెన్ స్కూల్ పరీక్షలు

అదనపు కలెక్టర్ శ్రీరాములు



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** తెలంగాణ ఓపెన్ స్కూల్ 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ లో పరీక్షల ఏర్పాట్ల పై అధికారులతో సమీక్ష నిర్వహించారు.పెద్దపల్లి పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలికల, బాలుర పాఠశాలల్లో ఏర్పాటు చేసిన రెండు కేంద్రాల వద్ద పటిష్ట భద్రత చేపట్టాలని, 144 సెక్షన్ అమలు చేయాలని, సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించాలని సూచించారు.ప్రశ్నపత్రాల భద్రత కోసం పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌లో స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేసి, పరీక్ష జవాబు పత్రాలను రోజువారీగా పోస్టల్ శాఖకు అప్పగించాలన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, వైద్య సిబ్బంది, తాగునీరు, పారిశుద్ధ్యం అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.అక్టోబర్ 11 నుంచి 17 వరకు థియరీ పరీక్షలు, అక్టోబర్ 23 నుంచి 30 వరకు ప్రాక్టికల్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు.నోడల్ అధికారి కల్పన, ఎగ్జామ్ అధికారి రాంరెడ్డి,పాల్గొన్నారు.

## డిజిటల్ బోధనతో అభ్యాసనతో.. ఫలితాలు మెరుగుపరచాలి

కలెక్టర్ శ్రీ కోయ హర్ష



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** డిజిటల్ సాంకేతికతను తరగతి బోధనతో అనుసంధానం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.పెద్దపల్లిలోని మదర్ థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం 14 మండలాల గణిత ఉపాధ్యాయులకు నిర్వహించిన డిజిటల్ అక్షరాస్యత శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఖాన్ అకాడమీ వనరులను సమర్థవంతంగా వినియోగించి విద్యార్థులు నిర్దేశిత అభ్యసన ఫలితాలు (ఎల్ఓఎస్) సాధించేలా కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ గణిత నైపుణ్యాలను మెరుగుపరచాలన్నారు.శిక్షణ అంశాలను క్షుణ్ణంగా అర్థం చేసుకుని పాఠశాల స్థాయిలో అమలు చేయాలని తెలిపారు.ఎఎంఒ డా. పి.ఎం.షేక్, విద్యాశాఖ అధికారులు, పాల్గొన్నారు.

## 'గాయత్రి' విద్యానికేతన్‌లో ముందస్తు బతుకమ్మ సంబరాలు



**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** గాయత్రి విద్యానికేతన్,పెద్దపల్లి లో సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని ప్రి ప్రైమరీ విద్యార్థులకు ముందస్తుగా బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.చిన్నారులు అందంగా ముస్తాబై, రంగురంగుల బతుకమ్మలను తీసుకువచ్చి ఆటపాటలతో సందడి చేశారు. దీంతో గాయత్రి విద్యానికేతన్ ప్రాంగణం బతుకమ్మ పూల సోయగాలతో కళకళలాడింది.బతుకమ్మ ఆటపాటల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని, ఆనందోత్సాహాలతో వేడుకలను జరుపుకున్నారు. విద్యార్థుల బతుకమ్మ ఆట, పాటలు, సంప్రదాయ దుస్తులు, రంగురంగుల బతుకమ్మలతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో మన సంస్కృతి,సంప్రదాయాలు ప్రకృతి పట్ల ప్రేమను పెంపొందించేలా ఎంతో ఆహ్లాదకరంగా సాగింది. గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీ,ప్రైమరీ టీచర్స్ బృందం పాల్గొని చిన్నారులను ప్రోత్సహించారు.

## వేగవంతంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు



**ప్రజాపక్షం/ధర్మపురి :** ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామ శివారులో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, పనుల్లో వేగంతో పాటు నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పాఠశాల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి ఇప్పటి వరకు పూర్తయిన పనులు,ప్రస్తుతం కొనసాగుతున్న పనులు, చేపట్టాల్సిన తదుపరి పనులపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. నిర్మాణంలో ఎలాంటి జాప్యం లేకుండా కార్యాచరణ రూపొందించుకుని పనులను వేగవంతం చేయాలని సూచించారు. పాఠశాల భవన నిర్మాణంతో పాటు తరగతి గదులు, విద్యార్థులకు అవసరమైన ఇతర సౌకర్యాలను ప్రణాళికాబద్ధంగా, అన్ని ప్రమాణాలకు అనుగుణంగా ఏర్పాటు చేయాలని సూచించారు.నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని స్పష్టం చేశారుపాఠశాల నిర్మాణానికి సంబంధించిన స్థల పరిస్థితులు,నిర్మాణ పనుల పురోగతి,భవిష్యత్‌లో చేపట్టాల్సిన పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్,తహసీల్దార్ శ్రీనివాస్,ఎంపిడిఓ రవీందర్,అధికారులు,పాల్గొన్నారు.

## ప్రజల హక్కుల రక్షణకే న్యాయ విజ్ఞాన సదస్సులు

లోక్ అదాలత్ సభ్యుడు ఆడెపు వేణు




**ప్రజాపక్షం/వీర్నపల్లి:** ప్రజలకు న్యాయంపై అవగాహన పెంపొందించి, అందరికీ సులభంగా న్యాయం అందించాలనే లక్ష్యంతోనే న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నట్లు అదాలత్ సభ్యులు, ప్రముఖ న్యాయవాది ఆడెపు వేణు అన్నారు. గురువారం వీర్నపల్లి మండల కేంద్రంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి నీరజ ఆదేశాల మేరకు, సీనియర్ సివిల్ జడ్జి, డిఎల్ఎస్ఏ కార్యదర్శి పి లక్ష్మణాచారి సమన్వయంతో న్యాయ విజ్ఞన సదస్సును నిర్వహించారు.మహిళలు, పిల్లలు, వృద్ధులు తమ హక్కులను ఉచితంగా, సులభంగా పొందేందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది.లోక్ అదాలత్ సభ్యులు గుర్రం ఆంజనేయులు, న్యాయవాదులు బూర మధుసూదన్, కోనేటి నరేష్, ఎస్ఐ వేముల లక్ష్మణ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి సమగ్ర ప్రణాళిక రూపొందించాలి

కలెక్టర్ కోయ శ్రీహర్ష



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** పెద్దపల్లి పట్టణంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి అన్ని జంక్షన్లను సమగ్రంగా అధ్యయనం చేసి, అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో డిసిపి రామ్‌రెడ్డితో కలిసి సంబంధిత అధికారులతో ట్రాఫిక్ మేనేజ్‌మెంట్‌పై సమీక్ష నిర్వహించారు.పెద్దపల్లి పట్టణంలోని అన్ని ప్రధాన జంక్షన్లను క్షేత్రస్థాయిలో సమగ్రంగా అధ్యయనం చేయాలని సూచించారు.ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీకి గల కారణాలను గుర్తించి, రద్దీ నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు.ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు అవసరమైన ప్రాంతాల్లో వన్‌వే,టూవే విధానాలను పరిశీలించి,నిబంధనల ప్రకారం ప్రయోగాత్మకంగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ మార్పులను కనీసం ఒక వారం పాటు పరిశీలించి, ట్రాఫిక్ రాకపోకలపై వాటి ప్రభావం, ఫలితాలను అధ్యయనం చేసిన తగిన నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. ట్రాఫిక్ డైవర్షన్ ప్రణాళికలను నిబంధనల ప్రకారం రూపొందించి, అవసరమైన ప్రాంతాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ నియంత్రణలో పోలీసు, మున్సిపల్, రోడ్లు భవనాల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.పట్టణంలో ట్రాఫిక్ సమస్యల కు శాశ్వత పరిష్కారం దిశగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. అక్కడ అవసరమైన మార్పులు,మౌలిక వసతుల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ట్రాఫిక్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించి రూపొందించే ప్రణాళికలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాటి అమలు వల్ల వచ్చే ఫలితాలను పర్యవేక్షించాలని తెలిపారు.పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, ఆర్ అండ్ బి ఈ ఈ భావ్ సింగ్, ట్రాఫిక్ పోలీసు అధికారులు,రోడ్లు భవనాల శాఖ అధికారులు, పాల్గొన్నారు.

## భూ సంబంధిత సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

కలెక్టర్ హైమావతి



**ప్రజాపక్షం/గజ్వేల్ :** భూ సంబంధిత సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రత్యేక దృష్టి సారించి రీ సర్వే నిర్వహిస్తున్నట్లు సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి పేర్కొన్నారు. గురువారం క్షీరసాగర్ లో నిర్వహిస్తున్న భూ భారతి రీ సర్వే ప్రక్రియను ఆమె క్షేత్రస్థాయిలో తనిఖీ చేశా రు. దేశానికి స్వాతంత్ర్యం పూర్వం భూ ముల సర్వే చేపట్టగా, మళ్ళీ ఇప్పుడు భూముల రీ సర్వే చేస్తున్నట్లు తెలిపారు. గ్రామ విస్తీర్ణం ఎంత, ఇప్పటి వరకు ఎంత సర్వే జరిగిందనే విషయాలను ఆమె ఆరా తీశారు. సర్వే, లైసెన్స్ సర్వేయర్ ఇద్దరు కలిసి అధునాతన సాంకేతిక రోవర్స్ తో భూముల సర్వే చేస్తుండగా, రోజుకు 30 నుండి 35 ఎకరాల సర్వే జరుగుతుందని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. సర్వేలో వేగం పెంచాలని, ఉదయం 8 గంట ల నుండి రోజు 40 ఎకరాల పైన సర్వే చేసేలా చూడాలని ఆదేశించారు. రీసర్వే సమయంలో భూమి విస్తీర్ణం, సర్వే నంబర్లు, హద్దులు, పట్టా వివరాలు తదితర అంశాలను సంబంధిత రికార్డులతో సరిపోల్చి నమోదు చేయాలని తెలిపారు. సర్వేలో ప్రతిదీ రెవెన్యూ రికార్డులో పొందుపరచాలని, భూ భారతి రీసర్వే కి రైతులు సహకరించాలని అన్నారు. దీంతో హద్దులు, సర్వే నెంబర్ బై నంబర్ల సమస్య తలెత్తకుండా పగడ్బందిగా నిర్దేశించుకోవడం జరుగుతుందని వివరించారు. తహసిల్దార్ రవీందర్ రెడ్డి, సర్పంచ్ కొన్యాల బాల్ రెడ్డి పాల్గొన్నారు.

## బాలికలకు చట్టాలపై అవగాహన

అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆర సుధారాణి

**ప్రజాపక్షం/రామగిరి :** బాలికలు తమ హక్కులు, రక్షణకు ఉన్న చట్టాలపై అవగాహన పెంచుకోవాలని మంథని ప్రథమ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆర సుధారాణి సూచించారు.అంతర్జాతీయ బాలికల దినోత్సవం (అక్టోబర్ 11) సందర్భంగా మంథని న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో రామగిరి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. బాలికలకు అందుబాటులో ఉన్న న్యాయ పరిరక్షణ, ఉచిత న్యాయ సేవలు, తమ హక్కులను తెలుసుకోవాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు.పాఠశాల ప్రత్యేక అధికారిమంజుల,బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రఘోత్తం రెడ్డి,రామగిరి ఎస్ఐ తాడవేని శ్రీనివాస్,న్యాయవాదులు శశిభూషణ్ కాచే,మంథని శ్రీనివాస్,ఎండీ.షబానా,అశోక్ రెడ్డి,విద్యార్థులు పాల్గొన్నారు.




## మహిళల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర కార్మిక మంత్రి గడ్డం వివేక్



**ప్రజాపక్షం/సిద్దిపేటజిల్లాప్రతినిధి:** మహిళలే ప్రాధాన్యతగా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన,గనులశాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని వైశ్య సంక్షేమ సంఘ భవనంలో సిద్దిపేట నియోజకవర్గ పరిధిలో గల 140 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను, సిద్దిపేట మున్సిపాలిటీ పరిధిలోని మహిళలకు ఇందిరమ్మ చీరలను రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి పంపిణీ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇచ్చి అన్ని సంక్షేమ, అభివృద్ధి పథకాల రూపకల్పనలో మహిళలకు పెద్దపీట వేసి పథకాలను అమలు చేస్తుందని అన్నారు. మహిళా సంఘాలకు వడ్డీలేని ఋణాలు,కుట్టుమిషన్ల పంపిణీ,మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదిగేందుకు పెట్రోల్ బంక్ లను కూడా కేటాయించి ప్రోత్సహిస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని లక్ష్యంతో చేపట్టిన బ్రేక్ ఫాస్ట్ పథకం ద్వారా రాష్ట్రంలో 20 లక్షల విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్‌ను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఈ బ్రేక్ ఫాస్ట్ వలన విద్యార్థులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. పేదలెవరు గుడిసెలలో నివాసం ఉండరాదు అనేది ప్రభుత్వం లక్ష్యమని దానిలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం తీసుకురావడం జరిగిందని అన్నారు.సిద్దిపేట నియోజకవర్గంలోనే 3500 ఇండ్లకు తాను 2500 నిర్మాణం పూర్తయ్యాయని తెలిపారు. పేదలు కడుపునిండా భోజనం చేయాలని ఉద్దేశంతో ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకం, కొత్త రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను తీసుకు వచ్చిందని దానితో వేలాది మంది పేద విద్యార్థులు నాణ్యమైన ఉచిత విద్యను పొందుతున్నారని అన్నారు. దుబ్బాకలో 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలును ఏర్పాటు చేయబోతున్నామని దానిలో 2500 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తారని అన్నారు. పద్మశాలి రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపల్లి చంద్రం, సిద్దిపేట ఆర్డీవో సదానందం, సిద్దిపేట నియోజకవర్గ ఆత్మ కమిటి చైర్మన్ పూజల గోపికృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్లు, ఇతర ప్రజాప్రతినిధులు, రెవెన్యూ,మున్సిపల్ సిబ్బంది,మహిళలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం, భద్రతకు పెద్దపీట

మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్



**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రతిరోజూ పట్టణ పరిశుభ్రత కోసం శ్రమించే పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం, భద్రతకు జగిత్యాల మున్సిపాలిటీ పెద్దపీట వేసింది. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల పట్టణంలోని పారిశుద్ధ్య కార్మికుల కోసం ప్రత్యేకంగా ఆరోగ్య శిబిరం నిర్వహించడంతో పాటు సేఫ్టీ కిట్లు, సబ్బులు, నూనెలు తదితర అవసరమైన సామగ్రిని పంపిణీ చేశారు.పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం,భద్రతకు మున్సిపాలిటీ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. పట్టణ పరిశుభ్రత కోసం పారిశుద్ధ్య కార్మికులు అందిస్తున్న సేవలు ఎంతో కీలకమైనవని, వారు ఆరోగ్యంగా ఉంటేనే జగిత్యాల పట్టణం ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. పారిశుద్ధ్య విధుల్లో భాగంగా మురుగుకాలువల్లో పనిచేసేటప్పుడు, రోడ్లను శుభ్రం చేసేటప్పుడు ఇన్ఫెక్షన్లు, దుమ్ము తదితర వాటి నుంచి రక్షణ పొందేందుకు గ్లౌజులు, మాస్కులు,ఆప్రాన్లు వంటి రక్షణ పరికరాలను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు.మున్సిపాలిటీ అం దజేసిన సేఫ్టీ కిట్లను విధుల్లో సక్రమంగా ఉపయోగించుకోవాలని కోరారు.అనంతరం పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం,భద్రతను దృష్టిలో ఉంచుకొని సేఫ్టీ కిట్లు,సబ్బులు,నూనెలు తదితర అవసరమైన సామగ్రిని మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు కలిసి పారిశుద్ధ్య కార్మికులకు పంపిణీ చేశారు. తమ ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు.కమిషనర్ సత్య ప్రణవ్, కౌన్సిలర్లు మానపురి పవిత్ర మహేష్, రాజశేఖర్,మమత రామకృష్ణ రెడ్డి, లక్ష్మి, రాగుల ప్రదీప్, శ్రీనివా స్, లక్ష్మి నారాయణ,ఉన్నారు.

### ఆలయ పునర్‌నిర్మాణం, పుష్కర ఘాట్ల పనులు

## గడువులోగా పూర్తి చేయాలి

**ప్రజాపక్షం/ధర్మపురి :** ధర్మపురి పట్టణంలోని శ్రీ ఉగ్ర నరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులతో పాటు 2027 గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని చేపడుతున్న పుష్కర ఘాట్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఆలయ పునర్నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.2027 గోదావరి పుష్కరాలకు భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.భక్తుల భద్రతకు మౌలిక వసతులను సమగ్రంగా ఏర్పాటు చేయాలని సూచించారు.అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని,నిర్దేశిత గడువులోగా పుష్కరాల ఏర్పాట్లన్నింటినీ పూర్తి చేయాలని స్పష్టం చేశారు.జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, మున్సిపల్ చైర్మన్ నాగలక్ష్మి ,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్,ఎంపిడిఒ రవీందర్,తహసీల్దార్ శ్రీనివాస్,అధికారులు పాల్గొన్నారు.



## సిపిఐలో చేరికలు

**ప్రజాపక్షం/గన్నేరువరం :** గన్నేరువరం మండల కేంద్రంలో సిపిఐ పార్టీలోకి భారీ చేరికలు చోటుచేసుకున్నాయి. సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఒక కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు సిపిఐ పార్టీలో చేరారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ పార్టీలో చేరినవారికి ఎర్ర కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు.సిపిఐ సిద్ధాంతాలు, పార్టీ అవలంభిస్తున్న ప్రజానుకూల విధివిధానాలు నచ్చడం వల్లే తాము ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. గన్నేరువరం సిపిఐ మండల కార్యదర్శి చొక్కల్ల శ్రీశైలం, కాంతాల అంజిరెడ్డి, బోయిని మల్లయ్య, కూన మల్లయ్య, ఎండి నయీం, సంపత్, శంకర్, చామన్‌పల్లి శంకర్, సంపత్ కొమురయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## బాలసదనం నూతన భవనాన్ని వినియోగంలోకి తేవాలి

కలెక్టర్ చిత్రా మిశ్రా



**ప్రజాపక్షం/కరీంనగర్:** స్మార్ట్ సిటీ నిధులతో నిర్మించిన బాలసదనం నూతన భవనాన్ని వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. భవనానికి కాంపౌండ్ వాల్, విద్యుత్, తాగునీరు, ఇతర అవసరమైన మౌలిక వసతులను కల్పించి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను వారం రోజుల్లో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. కరీంనగర్‌లోని క్రిస్టియన్ కాలనీలో ఉన్న బాలసదనం భవనాన్ని గురువారం సాయంత్రం కలెక్టర్ సందర్శించారు. బాలసదనం నిర్వహణ, అందుతున్న సేవలు, మౌలిక వసతులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. శిశుగృహంలోని చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. చిన్నారుల ఆలనాపాలనను జాగ్రత్తగా పర్యవేక్షించాలని, వారికి నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన వైద్య సేవలు అందేలా చూడాలన్నారు. చిన్నారుల దత్తతకు సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా సంక్షేమ అధికారులను ఆదేశించారు.శిశుగృహాన్ని సందర్శించిన కలెక్టర్ చిత్రా మిశ్రా చిన్నారులను ఆప్యాయంగా పలకరించారు. కొందరిని ఒడిలో కూర్చోబెట్టుకుని వారి ఆలనాపాలన, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. జిల్లా పరిషత్ కార్యాలయంలోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం, చైల్డ్ ప్రొటెక్షన్ వింగ్ కార్యాలయాలను కలెక్టర్ సందర్శించారు. ఆయా కార్యాలయాల పనితీరు, చేపడుతున్న వివరాలు తెలుసుకున్నారు. జిల్లా సంక్షేమ అధికారి ఏం. సరస్వతి, డిసిపిఒ పర్వీన్, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

అదనపు కలెక్టర్ శ్రీరాములు



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** టీబీ వ్యాధి నిర్మూలనకు సమష్టి కృషి చేస్తూ జిల్లాను టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఎంపికైన 80 టీబీ ముక్త్ గ్రామాలకు అదనపు కలెక్టర్ సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. టీబీ వ్యాధి నియంత్రణ,అనుమానిత కేసుల గుర్తింపు, పరీక్షలు,చికిత్స,ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ టీబీ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందించడం ద్వారా వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు.టీబీ లక్షణాలు ఉన్న వారిని క్షేత్రస్థాయిలో గుర్తించి వెంటనే పరీక్షలు నిర్వహించేలా వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది చర్యలు చేపట్టాలని సూచించారు.రెండు వారాలకు మించి దగ్గు ఉండటం, జ్వరం,ఆకలి మందగించడం,బరువు తగ్గడం, రాత్రివేళల్లో చెమటలు పట్టడం వంటి లక్షణాలు ఉన్న వారు నిర్లక్ష్యం చేయకుండా సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకునేలా ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు.టీబీ రోగులకు పూర్తి స్థాయిలో చికిత్స టీబీ నిర్ధారణ అయిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలు, మందులు సకాలంలో అందేలా చూడాలని అదనపు కలెక్టర్ సూచించారు.రోగులు చికిత్సను మధ్యలో నిలిపివేయకుండా, వైద్యుల సూచనల మేరకు పూర్తిస్థాయిలో మందులు వినియోగించేలా ఆరోగ్య సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.టీబీ రోగుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అవసరమైన పరీక్షలు నిర్వహించి, చికిత్స పూర్తయ్యే వరకు వైద్య సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు.80 గ్రామాలను టీబీ ముక్త్ గ్రామాలుగా ఎంపిక చేయడం అభినందనీయం టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 80 గ్రామాలు టీబీ ముక్త్ గ్రామాలుగా ఎంపిక కావడం అభినందనీయమని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ గ్రామాల్లో చేపట్టిన చర్యలను స్ఫూర్తిగా తీసుకుని జిల్లాలోని మిగిలిన గ్రామాలను కూడా టీబీ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సూచించారు.గ్రామస్థాయిలో ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధుల సమన్వయంతో టీబీ అనుమానితులను గుర్తించి పరీక్షలకు పంపించాలని తెలిపారు. టీబీపై ఉన్న అపోహలను తొలగించి, వ్యాధి నిర్ధారణ అయిన వారికి కుటుంబ సభ్యులు, సమాజం నుంచి సహకారం అందేలా అవగాహన కల్పించాలని సూచించారు.టీబీ నిర్మూలనపై విస్తృత అవగాహన టీబీ వ్యాధి నివారణ,లక్షణాలు, చికిత్స,ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

## రూ.36 లక్షలతో బతుకమ్మ ఘాట్ ఏర్పాట్లు

మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

**ప్రజా పక్షం/వేములవాడ టౌన్:** వేములవాడ పట్టణంలో రేపు ప్రారంభం కానున్న చిన్న బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మూలవాగులోని బతుకమ్మ ఘాట్ వద్ద మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు గురువారం రాత్రి పరిశీలించారు. కౌన్సిలర్లు, అధికారులతో కలిసి బతుకమ్మ తెప్ప పరిసరాలు, ఘాట్ ప్రాంతాల్లో జరుగుతున్న పనులను ఆయన క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. పట్టణ మహిళలు, ప్రజలందరూ బతుకమ్మ వేడుకలను ఎంతో వైభవంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో పాలకవర్గం, వైస్ చైర్మన్, కౌన్సిలర్ల సహకారంతో సుమారు ₹36 లక్షల నిధులతో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. బతుకమ్మ ఆడే స్థలంలో విద్యుత్ దీపాల అలంకరణ, తెప్ప వద్ద సుందరీకరణ పనులు, గ్రావెల్ వేయడం వంటి అభివృద్ధి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. మహిళలకు ఎలాంటి ప్రమాదాలు, ఇబ్బందులు కలగకుండా నీటిలోని గుర్రపుడెక్క, పిచ్చిమొక్కలతో పాటు ఘాట్ ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించినట్లు వివరించారు. దాదాపు 90 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేసి, శుక్రవారం కౌన్సిలర్లతో కలిసి మరోసారి క్షేత్రస్థాయి పరిశీలన చేయనున్నట్లు తెలిపారు. ఎల్లుండి జరిగే చిన్న బతుకమ్మతో పాటు రాబోయే సద్దుల బతుకమ్మ పండుగకు కూడా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నామని, పట్టణ ప్రజలందరూసద్వినియోగం చేసుకుని పండుగను ఘనంగా జరుపుకోవాలని కోరారు.మున్సిపల్ కౌన్సిలర్ కొక్కుల బాలకృష్ణ, మున్సిపల్ మేనేజర్ సంపత్ రెడ్డి, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
రెవెన్యూ (LA) శాఖ
FORM-C
నోటిఫికేషన్
(చట్టంలోని సెక్షన్ 11ప్రకారం 10A మినహాయింపు ఇవ్వబడింది)
(రూల్ 6/12 చూడండి)

No.Rev/G1/LAG/0039/2026-G-Section తేదీ : 17.09.2026
Gazette No.72/2026. తేదీ : 21.09.2026

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కింద మహబూబ్‌నగర్ జిల్లా, నవాబ్ పేట మండలం, పోమల్ గ్రామ పరిధిలో ఉదండాపూర్ రిజర్వాయర్ నుండి కేపీ.లక్ష్మీ దేవిపల్లి రిజర్వాయర్ వరకు కి.మీ 16.425 నుండి 18.850 వరకు ఉన్న ఉమ్మడి కాలువ కోసం, ప్రజా ప్రయోజనం నిమిత్తం మొత్తం **127.19 ఎకరాల** భూమి అవసరమని తెలంగాణ ప్రభుత్వానికి / జిల్లా కలెక్టర్‌కు తోచింది. ప్రభుత్వం జిఒఎంఎస్ నెం.37, I & CAD (LA R&E /A2) డిపార్ట్‌మెంట్ తేదీ 30.06.2017న జారీ చేసిన ఉత్తర్వు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి భూసేకరణ, పునరావాసం మరియు పునఃస్థాపనలో న్యాయమైన పరిహారం మరియు పారదర్శకత హక్కు చట్టం 20-13 (2013 యొక్క కేంద్ర చట్టం) లోని చాప్టర్-II & III నిబంధనల నుంచి మినహాయింపు ఇచ్చింది. దీనిని RFCT LA R&R (తెలంగాణ సవరణ చట్టం 2016 (2017 యొక్క యాక్ట్ నెం.21) ద్వారా సవరించారు. చట్ట నిబంధనల ప్రకారం మరియు మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ వారి Proc.No.Rev/G1-LAG/0174/2017-G-section తేదీ : 24.10.2017 ప్రకారం, మహబూబ్‌నగర్ యూనిట్-II స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌ను భూసేకరణ అధికారిగా నియమించారు.

అందువల్ల, మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండలం, పోమల్ గ్రామంలో పైన పేర్కొన్న ప్రాజెక్ట్ నిమిత్తం, ప్రామాణిక కొలత ప్రకారం సుమారుగా **127.19 ఎకరాల** భూమి దాని సవివరమైన వివరణ ఈ క్రింది విధంగా ఉండగా అక్విజీషన్ కింద ఉందని తెలియజేయడమైనది.

గ్రామం : పోగల్ మండలం : నవాబ్‌పేట జిల్లా : మహబూబ్‌నగర్

| క్ర.సం. | సర్వే నెం. | మెట్ట/తరి/మాగాణి | భూమి రకం | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణం (ఎ.గుంటలు) | ఆసక్తిగల వ్యక్తి పేరు & చిరునామా | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | నిర్మాణములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| 1 | 45 | మెట్ట | పట్టా | 0.07 | సల్కే చంద్రయ్య S/o మైసయ్య | | | | | మామిడి - 1 | |
| 2 | 45 | మెట్ట | పట్టా | 0.07 | నర్సింహులు S/o రాముయ్య | | | | | | |
| 3 | 45 | మెట్ట | పట్టా | 0.07 | సాల్కే యాదయ్య S/o లక్ష్మ య్య | | | | | | |
| 4 | 60 | మెట్ట | పట్టా | 0.07 | మందుల నర్సింహులు S/o M. లక్ష్మ య్య | | | | | ట్యూబ్‌వెల్-2 బావి - 1 | |
| 5 | 60 | మెట్ట | పట్టా | 0.10 | మందుల వెంకటమ్మ W/o నర్సింహులు | | | | | మామిడి - 2 చింత - 4 ట్యూబ్‌వెల్ - 2 | ఇల్లు-1 |
| 6 | 60 | మెట్ట | పట్టా | 0.04 1/2 | మందుల నర్సింహులు S/o వెంకటయ్య | | | | | | |
| 7 | 60 | మెట్ట | పట్టా | 1.00 | మందుల జంగయ్య S/o M. లక్ష్మ య్య | | | | | కొబ్బరి - 3 మామిడి - 3 జామ - 1 తుమ్మ - 4 | ఇల్లు-1 |
| 8 | 60 | మెట్ట | పట్టా | 0.04 1/2 | మందుల రాములు S/o వెంకటయ్య | | | | | | |
| 9 | 60 | మెట్ట | పట్టా | 0.03 | మందుల రామకృష్ణ S/o M. లక్ష్మ య్య | | | | | | |
| 10 | 60 | మెట్ట | పట్టా | 0.04 | మందుల మల్లయ్య S/o M. లక్ష్మ య్య | | | | | | |
| 11 | 60 | మెట్ట | పట్టా | 0.09 | మందుల అంజయ్య S/o చిన్న పెంటయ్య | | | | | | |
| 12 | 60 | మెట్ట | పట్టా | 2.13 | M. యాదయ్య S/o M. రామచంద్రయ్య | | | | | వేప -1 | |
| 13 | 60 | మెట్ట | పట్టా | 0.35 | మందుల రాములమ్మ W/o M. యాదయ్య | | | | | | |
| 14 | 60 | మెట్ట | పట్టా | 0.32 | మందుల శ్రీను S/o పెంటయ్య | | | | | వేప -1 ట్యూబ్‌వెల్-1 | |
| 15 | 60 | మెట్ట | పట్టా | 0.09 | గుట్టమీది వెంకటయ్య S/o రాంచంద్రయ్య | | | | | మామిడి -4 చింత-5 టేకు -2 ట్యూబ్‌వెల్-1 | |
| 16 | 61 | మెట్ట | పట్టా | 1.06 | మందుల శ్రీను S/o పెంటయ్య | | | | | వేప-4 మామిడి-3 నీరిడి-1 ట్యూబ్‌వెల్-1 | |
| 17 | 61 | మెట్ట | పట్టా | 1.06 | గుట్టమీది వెంకటమ్మ W/o బాలకిష్టయ్య | | | | | మామిడి -3 వేప -2 ట్యూబ్‌వెల్-2 | |
| 18 | 61 | మెట్ట | పట్టా | 1.36 | మందుల లక్ష్మ య్య S/o బచ్చయ్య | | | | | వేప -1 చింత-2 | ఇల్లు-1 |
| 19 | 61 | మెట్ట | పట్టా | 0.14 | జి. గోపాల్ S/o కృష్ణయ్య | | | | | ట్యూబ్‌వెల్-1 పైప్‌లైన్-1 | |
| 20 | 61 | మెట్ట | పట్టా | 1.03 | మందుల వెంకటమ్మ W/o నర్సింహులు | | | | | | |
| 21 | 61 | మెట్ట | పట్టా | 2.06 | గుట్టమీది వెంకటయ్య S/o రాంచంద్రయ్య | | | | | | |
| 22 | 61 | మెట్ట | పట్టా | 0.09 | మందుల భాగ్యమ్మ W/o నర్సింహులు | | | | | | |
| 23 | 63 | మెట్ట | పట్టా | 0.14 1/2 | J. వెంకట్రాములు S/o హన్మయ్య | | | | | | |
| 24 | 63 | మెట్ట | పట్టా | 0.14 1/2 | J. సత్యయ్య S/o హన్మయ్య | | | | | | |
| 25 | 63 | మెట్ట | పట్టా | 0.20 | చాపల ప్రవీణ్ కుమార్ S/o వెంకటయ్య | | | | | | |
| 26 | 63 | మెట్ట | పట్టా | 1.00 | కారె నవీన్ కుమార్ S/o రాములు | | | | | | |
| 27 | 64 | మెట్ట | పట్టా | 1.20 | సల్కే రామకృష్ణ S/o బాలయ్య | | | | | వేప -1 | |
| 28 | 64 | మెట్ట | పట్టా | 2.00 | మందుల రాములు S/o నర్సయ్య | | | | | మామిడి -1 టేకు -1 | |
| 29 | 64 | మెట్ట | పట్టా | 0.30 | మందుల యాదగిరి S/o నర్సింహులు | | | | | | |
| 30 | 64 | మెట్ట | పట్టా | 0.10 | మొగిలి అరుణ W/o యాదగిరి | | | | | చింత-2 | |
| 31 | 64 | మెట్ట | పట్టా | 1.20 | సల్కే నర్సింహులు S/o బాలయ్య | | | | | | |
| 32 | 64 | మెట్ట | పట్టా | 1.20 | సల్కే రవి S/o నర్సయ్య | | | | | మామిడి -1 చింత-1 ట్యూబ్‌వెల్-2 | |
| 33 | 64 | మెట్ట | పట్టా | 1.03 | సల్కే చెనయ్య S/o మైసయ్య | | | | | వేప -2 | |
| 34 | 64 | మెట్ట | పట్టా | 1.15 | మందుల పుల్లయ్య S/o నర్సయ్య | | | | | ట్యూబ్‌వెల్-1 | |
| 35 | 64 | మెట్ట | పట్టా | 0.38 | మందుల నర్సింహులు S/o పుల్లయ్య | | | | | చింత-1 నీలగిరి-1 | |
| 36 | 64 | మెట్ట | పట్టా | 0.34 | మందుల నారాయణ S/o చంద్రయ్య | | | | | | |
| 37 | 64 | మెట్ట | పట్టా | 0.20 | శేరిగూడెం మాధురి W/o పవన్ కుమార్ | | | | | | |
| 38 | 65 | మెట్ట | పట్టా | 1.01 | ఆలూరి నర్సింహులు S/o భీమయ్య | | | | | మామిడి -1 చింత-1 వేప -1 ట్యూబ్‌వెల్-1 | |
| 39 | 65 | మెట్ట | పట్టా | 1.01 | ఆలూరి చిన్న నర్సయ్య S/o సాయన్న | | | | | వేప - 1 | |
| 40 | 65 | మెట్ట | పట్టా | 1.01 | ఆలూరి వెంకటమ్మ W/o రాంచంద్రయ్య | | | | | వేప -1 మామిడి -2 చింత-2 ట్యూబ్‌వెల్-2 | |
| 41 | 65 | మెట్ట | పట్టా | 0.20 | ఆలూరి శ్రీనయ్య S/o చెన్నయ్య | | | | | వేప -1 మామిడి -1 ట్యూబ్‌వెల్-1 | |
| 42 | 65 | మెట్ట | పట్టా | 0.20 | ఆలూరి కేశవులు S/o చెన్నయ్య | | | | | | |
| 43 | 65 | మెట్ట | పట్టా | 0.11 | బర్రె అనసూయ W/o పోషయ్య | | | | | | |
| 44 | 65 | మెట్ట | పట్టా | 1.00 | K. శ్రీను నాయక్ S/o హరియా | | | | | | |
| 45 | 66 | మెట్ట | పట్టా | 2.35 | అందే మహేశ్వర్ S/o ప్రభులింగం | | | | | | |
| 46 | 66 | మెట్ట | పట్టా | 0.16 | అలుగాని కృష్ణ వేణి W/o A. రాజు గౌడ్ | | | | | మామిడి -2 చింత - 1 | |
| 47 | 66 | మెట్ట | పట్టా | 0.21 | బి. మోనికా W/o వెంకటయ్య | | | | | | |
| 48 | 66 | మెట్ట | పట్టా | 0.31 | బి. మైసయ్య S/o పుల్లయ్య | | | | | | |
| 49 | 66 | మెట్ట | పట్టా | 0.05 | అల్లూరి సుధాకర్ S/o సోమయ్య | | | | | | |
| 50 | 67 | మెట్ట | లావణి పట్టా | 0.20 | మంగలి రాములమ్మ W/o శ్రీనయ్య | | | | | | |
| 51 | 67 | మెట్ట | లావణి పట్టా | 1.00 | మంగలి నర్సింహులు S/o చిన నాగయ్య | | | | | | |
| 52 | 67 | మెట్ట | లావణి పట్టా | 1.00 | మంగలి యాదమ్మ D/o జంగయ్య | | | | | | |
| 53 | 67 | మెట్ట | లావణి పట్టా | 0.20 | మంగలి నరేష్ S/o శ్రీనివాసులు | | | | | | |
| 54 | 67 | మెట్ట | లావణి పట్టా | 0.36 | గౌడుగు ఆంజనేయులు S/o నర్సయ్య | | | | | చింత-3 | [illegible] |
| 55 | 67 | మెట్ట | లావణి పట్టా | 0.37 | గౌడుగు నర్సింహులు S/o నర్సయ్య | | | | | చింత-4 | |
| 56 | 67 | మెట్ట | లావణి పట్టా | 1.20 | మందుల నర్సయ్య S/o చిన్న పుల్లయ్య | | | | | | |
| 57 | 67 | మెట్ట | లావణి పట్టా | 1.00 | మందుల నర్సింహులు S/o హన్మయ్య | | | | | | |
| 58 | 67 | మెట్ట | లావణి పట్టా | 4.18 | **ప్రభుత్వ భూమి** | | | | | | |
| 59 | 99 | మెట్ట | పట్టా | 0.06 | మందుల రాములు S/o నర్సయ్య | | | | | | |
| 60 | 99 | మెట్ట | పట్టా | 0.1 | మందుల నారాయణ S/o చంద్రయ్య | | | | | | |
| 61 | 99 | మెట్ట | పట్టా | 0.09 | మందుల వెంకటేష్ S/o భీమయ్య | | | | | | |
| 62 | 99 | మెట్ట | పట్టా | 0.04 | మందు యాదయ్య S/o భీమయ్య | | | | | | |
| 63 | 99 | మెట్ట | పట్టా | 0.10 | మందు నర్సయ్య S/o పుల్లయ్య | | | | | | |
| 64 | 99 | మెట్ట | పట్టా | 0.06 | బైగారి యాదయ్య S/o చెంద్రయ్య | | | | | | |
| 65 | 99 | మెట్ట | పట్టా | 0.06 | వెన్నె నాగలింగం S/o వీరప్ప | | | | | | |
| 66 | 99 | మెట్ట | పట్టా | 0.02 | మందుల యాదయ్య S/o వెంకటయ్య | | | | | | |
| 67 | 99 | మెట్ట | పట్టా | 0.13 | మందుల బుచ్చమ్మ W/o సాయన్న | | | | | | |
| 68 | 99 | మెట్ట | పట్టా | 0.16 | మందుల కృష్ణయ్య S/o నర్సయ్య | | | | | | |
| 69 | 99 | మెట్ట | పట్టా | 0.30 | మందుల గోపాల్ S/o వెంకటయ్య | | | | | | |
| 70 | 99 | మెట్ట | పట్టా | 0.30 | మందుల నర్సింహులు S/o వెంకటయ్య | | | | | | |
| 71 | 99 | మెట్ట | పట్టా | 0.20 | మందుల రాములమ్మ W/o ధనమ్మ | | | | | | |
| 72 | 99 | మెట్ట | పట్టా | 0.04 | మందుల యాదమ్మ W/o పుల్లయ్య | | | | | | |
| 73 | 99 | మెట్ట | పట్టా | 0.04 | మందుల లక్ష్మ య్య S/o పెంటయ్య | | | | | | |
| 74 | 99 | మెట్ట | పట్టా | 0.04 | సుజాత W/o వెంటేష్ | | | | | | |
| 75 | 99 | మెట్ట | పట్టా | 0.03 | యాదగిరి S/o నర్సింహ | | | | | | |
| 76 | 99 | మెట్ట | పట్టా | 0.03 | కృష్ణయ్య S/o హన్మయ్య | | | | | | |
| 77 | 99 | మెట్ట | పట్టా | 0.03 | బ్యాగరి యాదయ్య S/o చెంద్రయ్య | | | | | | |
| 78 | 98 | మెట్ట | పట్టా | 1.32 | అనంతయ్య S/o ఎల్లయ్య | | | | | మామిడి -3 వేప -8 ట్యూబ్ వెల్-1 | |
| 79 | 98 | మెట్ట | పట్టా | 0.19 | జావాడి శ్రీనివాసులు S/o జావాడి నర్సింహులు | | | | | | |
| 80 | 98 | మెట్ట | పట్టా | 0.02 | పిడుగు వెంకటేష్ S/o అనంతయ్య | | | | | | |
| 81 | 98 | మెట్ట | పట్టా | 1.20 | M. విటల్ ఆనంద్ S/o M. రామమూర్తి | | | | | | |
| 82 | 98 | మెట్ట | పట్టా | 1.06 | N. శ్రీకాంత S/o N. వెంకటరామారావు | | | | | | |
| 83 | 98 | మెట్ట | పట్టా | 0.20 | పిడ్డు శేఖర్ S/o పిడ్డు అనంతయ్య | | | | | | |
| 84 | 98 | మెట్ట | పట్టా | 3.00 | వీరాపురం రామయ్య S/o ఎల్లయ్య | | | | | | |
| 85 | 98 | మెట్ట | పట్టా | 2.00 | వి. ఉషా రాణి W/o పి. త్రివిక్రమ్ రావు | | | | | | |
| 86 | 98 | మెట్ట | పట్టా | 3.00 | M. లలిత లక్ష్మి W/o M. మధుసుధ రావు | | | | | | |
| 87 | 97 | మెట్ట | పట్టా | 2.01 | దారా కేశవులు S/o డి.మల్లయ్య | | | | | | |
| 88 | 97 | మెట్ట | పట్టా | 1.20 | అక్తర్ హుస్సేన్ S/o వాహెద్ హుస్సేన్ | | | | | చింత-1 | |
| 89 | 97 | మెట్ట | పట్టా | 1.00 | ఎండి. సమీయుద్దీన్ S/o యూనుసుద్దీన్ | | | | | | |
| 90 | 97 | మెట్ట | పట్టా | 0.02 | దారా భాస్కర్ S/o రామచంద్రయ్య | | | | | | |
| 91 | 97 | మెట్ట | పట్టా | 1.00 | నాంపల్లి గోపాల్ రావు S/o కిషన్ రావు | | | | | | |
| 92 | 97 | మెట్ట | పట్టా | 1.30 | పిడుగు ఆంజనేయులు S/o బాలయ్య | | | | | | |
| 93 | 97 | మెట్ట | పట్టా | 1.30 | పిడుగు గాలయ్య S/o బాలయ్య | | | | | | |
| 94 | 97 | మెట్ట | పట్టా | 1.30 | పిడుగు కృష్ణయ్య S/o బాలయ్య | | | | | | |
| 95 | 97 | మెట్ట | పట్టా | 1.00 | దారా మణెమ్మ W/o యాదయ్య | | | | | | |
| 96 | 97 | మెట్ట | పట్టా | 0.10 | దారా రామచంద్రయ్య S/o చెన్నయ్య | | | | | | |
| 97 | 97 | మెట్ట | పట్టా | 0.20 | దారా యాదయ్య S/o చెన్నయ్య | | | | | | |
| 98 | 97 | మెట్ట | పట్టా | 0.32 | దారా మాచయ్య S/o చెన్నయ్య | | | | | | |
| 99 | 97 | మెట్ట | పట్టా | 0.05 | నాంపల్లి అనిల్ కుమార్ రావు S/o కిషన్ రావు | | | | | | |
| 100 | 95 | మెట్ట | పట్టా | 0.30 | దారా గౌరమ్మ W/o లేట్ దారా ఎల్లయ్య | | | | | | |
| 101 | 95 | మెట్ట | పట్టా | 0.10 | దారా శ్రీను S/o డి. వెంకటయ్య | | | | | | |
| 102 | 95 | మెట్ట | పట్టా | 0.10 | దారా నర్సింహులు S/o వెంకటయ్య | | | | | | |
| 103 | 95 | మెట్ట | పట్టా | 0.10 | దారా రాములు S/o వెంకటయ్య | | | | | | |
| 104 | 95 | మెట్ట | పట్టా | 0.30 | దారా రమేష్ S/o బుచ్చయ్య | | | | | | |
| 105 | 95 | మెట్ట | పట్టా | 4.35 | జాజిమొగ్గ సాయన్న S/o లాలయ్య<br>రామ్‌చంద్రయ్య S/o పెద్ద చెనయ్య<br>సాయిలు S/o వెంకటయ్య<br>రఘు S/o వెంకటయ్య<br>నీరంజన్ S/o అంజయ్య<br>మొగులయ్య S/o అంజయ్య<br>మల్లేష్ S/o అంజయ్య<br>మల్కయ్య S/o కిష్టయ్య<br>పిడుగు పెద్ద క్రిటయ్య S/o బాలయ్య<br>లక్ష్మ మ్మ W/o లక్ష్మ య్య<br>చంద్రయ్య S/o కృష్ణయ్య<br>జాజిమొగ్గ పోశయ్య S/o లాలయ్య<br>పెద్ద చంద్రయ్య S/o కృష్ణయ్య<br>చిన్న చంద్రయ్య S/o కృష్ణయ్య<br>జంగయ్య S/o కృష్ణయ్య<br>చిన్న చెన్నయ్య S/o కృష్ణయ్య<br>పిడుగు మహేందర్ S/o పోశయ్య<br>పిడుగు గాలయ్య S/o పెద్ద బాలయ్య<br>పిడుగు ఆంజనేయులు S/o పెద్ద బాలయ్య<br>పిడుగు లక్ష్మ య్య S/o చెనయ్య<br>పిడుగు సుధాకర్ S/o సిద్దయ్య<br>పిడుగు లక్ష్మ య్య S/o సిద్దయ్య<br>పిడుగు యాదయ్య S/o పెద్ద బాలయ్య<br>పిడుగు క్రిష్ణయ్య S/o పెద్ద బాలయ్య<br>వెంకటమ్మ W/o చంద్రయ్య<br>పిడుగు యాదమ్మ W/o వెంకటయ్య<br>పిడుగు రవీందర్ S/o చిన్న బాలయ్య | | | | | చింత-3 మర్రి-1 | |
| 106 | 95 | మెట్ట | పట్టా | 0.10 | దారా నర్సయ్య S/o నర్సయ్య | | | | | | |
| 107 | 95 | మెట్ట | పట్టా | 0.01 | దారా శంకరయ్య S/o నర్సయ్య | | | | | | |
| 108 | 95 | మెట్ట | పట్టా | 0.01 | కృష్ణయ్య S/o నర్సయ్య | | | | | | |
| 109 | 95 | మెట్ట | పట్టా | 0.01 | దారా రాంచంద్రయ్య S/o శంకరయ్య | | | | | | |
| 110 | 94 | మెట్ట | ఇనాం | 0.22 | పిడుగు చంద్రయ్య | | | | | వేప -3 చింత -1 తుమ్మ-9 | |
| 111 | 221 | మెట్ట | పట్టా | 0.09 | పిడుగు బాల్రాజ్ S/o చంద్రయ్య | | | | | ట్యూబ్వెల్ -1 | |
| 112 | 221 | మెట్ట | పట్టా | 0.09 | పిడుగు శివయ్య S/o చంద్రయ్య | | | | | మామిడి - 2 చింత-3 తుమ్మ- 3 ట్యూబ్వెల్-1 పైప్‌లైన్ - 1 | [illegible] |
| 113 | 221 | మెట్ట | పట్టా | 0.21 | పిడుగు యాదయ్య S/o పెద్ద బాలయ్య | | | | | మామిడి -1 జామ -3 చింత-1 తుమ్మ -2 ట్యూబ్వెల్ -1 | |
| 114 | 221 | మెట్ట | పట్టా | 0.21 | పిడుగు క్రిష్ణయ్య S/o పెద్ద బాలయ్య | | | | | వేప -2 పైప్ లైన్ -1 | |
| 115 | 221 | మెట్ట | పట్టా | 0.16 | పిడుగు రవీందర్ S/o బాలయ్య | | | | | చింత-1 | |
| 116 | 221 | మెట్ట | పట్టా | 0.16 | పిడుగు మచందర్ S/o బాలయ్య | | | | | నీలగిరి -20 టేకు -4 ట్యూబ్ వెల్ 2 | ఇల్లు-1 |
| 117 | 221 | మెట్ట | పట్టా | 0.16 | పిడుగు భాస్కర్ S/o బాలయ్య | | | | | మామిడి -4 కొబ్బరి -2 | |
| 118 | 221 | మెట్ట | పట్టా | 0.15 | పిడుగు యాదమ్మ W/o వెంకటయ్య | | | | | | |
| 119 | 221 | మెట్ట | పట్టా | 1.25 | ఎండి. సయ్యద్ ఇద్రీస్ S/o ఇషాక్ అలీ | | | | | | |
| 120 | 199 | మెట్ట | పట్టా | 0.12 | కొండమోల వెంకటేష్ S/o నర్సింహులు | | | | | | |
| 121 | 199 | మెట్ట | పట్టా | 0.08 | M. యాదమ్మ W/o కృష్ణ రెడ్డి | | | | | | |
| 122 | 223 | మెట్ట | పట్టా | 0.01 | బుడ్డోళ్ల ఆంజనేయులు S/o కృష్ణయ్య | | | | | | |
| 123 | 223 | మెట్ట | పట్టా | 0.06 | బుడ్డోళ్ల మమతమ్మ W/o కృష్ణయ్య | | | | | | |
| 124 | 223 | మెట్ట | పట్టా | 0.03 | బుడ్డోల జయమ్మ W/o పోచయ్య | | | | | | |
| 125 | 223 | మెట్ట | పట్టా | 0.03 | బుడ్డోళ్ల అంజయ్య W/o నర్సయ్య | | | | | | |
| 126 | 223 | మెట్ట | పట్టా | 0.03 | బుడ్డోల్ల రాములమ్మ W/o నర్సయ్య | | | | | | |
| 127 | 223 | మెట్ట | పట్టా | 0.03 | బుడ్డోల్ల బాలమ్మ W/o గాలయ్య | | | | | | |
| 128 | 223 | మెట్ట | పట్టా | 0.02 | బుడ్డోళ్ల గోపాల్ S/o యాదయ్య | | | | | | |
| 129 | 223 | మెట్ట | పట్టా | 0.02 | బి. శ్రీను S/o యాదయ్య | | | | | | |
| 130 | 224 | మెట్ట | పట్టా | 0.35 | M. సంజీవ రెడ్డి S/o నారాయణ రెడ్డి గొంతోళ్ల వెంకటేష్ S/o నర్సింహులు (స్వాధీనం) | | | | | తుమ్మ - 1 ట్యూబ్ వెల్ -1 | |
| 131 | 224 | మెట్ట | పట్టా | 0.35 | M. రాజేంద్ర రెడ్డి S/o కృష్ణా రెడ్డి | | | | | | |
| 132 | 225 | మెట్ట | పట్టా | 0.18 | M. యాదమ్మ W/o కృష్ణా రెడ్డి | | | | | | |
| 133 | 225 | మెట్ట | పట్టా | 0.18 | M. సంజీవ రెడ్డి S/o నారాయణ రెడ్డి | | | | | | |
| 134 | 92 | మెట్ట | పట్టా | 0.03 | పిడుగు శివయ్య S/o చంద్రయ్య | | | | | | |
| 135 | 92 | మెట్ట | పట్టా | 0.05 | పిడుగు కిష్టయ్య S/o పెద్ద బాలయ్య | | | | | | |
| 136 | 92 | మెట్ట | పట్టా | 0.02 | పిడుగు బాల్ రాజు S/o చంద్రయ్య | | | | | | |
| 137 | 92 | మెట్ట | పట్టా | 0.05 | పిడుగు యాదయ్య S/o పెద్ద బాలయ్య | | | | | వేప -4 ట్యూబ్వెల్-1 | |
| 138 | 92 | మెట్ట | పట్టా | 0.03 | పెడుగు యాదమ్మ W/o P.వెంకటయ్య | | | | | | |
| 139 | 92 | మెట్ట | పట్టా | 0.04 | P. రవీందర్ S/o పెద్ద బాలయ్య | | | | | | |
| 140 | 92 | మెట్ట | పట్టా | 0.04 | P. మచందర్ S/o బాలయ్య | | | | | | |
| 141 | 92 | మెట్ట | పట్టా | 0.04 | P. భాస్కర్ S/o బాలయ్య | | | | | | |
| 142 | 93 | మెట్ట | పట్టా | 0.17 | చాకలి గోపాల్ S/o నర్సింహులు | | | | | తుమ్మ - 1 | |
| 143 | 93 | మెట్ట | పట్టా | 0.15 | చాకలి శ్రీను S/o యాదయ్య | | | | | తుమ్మ - 1 | |
| 144 | 93 | మెట్ట | పట్టా | 0.17 | చాకలి శ్రీశైలం S/o యాదయ్య | | | | | మర్రి -1 | |
| 145 | 93 | మెట్ట | పట్టా | 0.14 | చాకలి చెన్నయ్య S/o జంగిలయ్య | | | | | తుమ్మ - 2 | |
| 146 | 93 | మెట్ట | పట్టా | 0.09 | చాకలి ఆంజనేయులు S/o భీమయ్య | | | | | తుమ్మ - 1 | |
| 147 | 91 | మెట్ట | పట్టా | 0.11 | పిడుగు శివయ్య S/o చంద్రయ్య | | | | | | |
| 148 | 91 | మెట్ట | పట్టా | 0.11 | పిడుగు కిష్టయ్య S/o పెద్ద బాలయ్య | | | | | | |
| 149 | 91 | మెట్ట | పట్టా | 0.11 | పిడుగు బాల్ రాజు S/o చంద్రయ్య | | | | | | |
| 150 | 91 | మెట్ట | పట్టా | 0.11 | పిడుగు యాదయ్య S/o పెద్ద బాలయ్య | | | | | | |
| 151 | 91 | మెట్ట | పట్టా | 0.10 | P. రవీందర్ S/o పెద్ద బాలయ్య | | | | | | |
| 152 | 91 | మెట్ట | పట్టా | 0.11 | P. మచందర్ S/o బాలయ్య | | | | | | |
| 153 | 91 | మెట్ట | పట్టా | 0.11 | P. భాస్కర్ S/o బాలయ్య | | | | | | |
| 154 | 226 | మెట్ట | పట్టా | 1.36 | గురంపల్లి నిరంజన్ S/o నర్సయ్య | | | | | టేకు -150 మామిడి - 10 చింత-10 మర్రి -1 ట్యూబ్వెల్-2 | |
| 155 | 226 | మెట్ట | పట్టా | 1.36 | గురంపల్లి సునీత W/o నిరంజన్ | | | | | | |
| 156 | 226 | మెట్ట | పట్టా | 0.08 | చాకలి పోచమ్మ W/o లక్ష్మ య్య | | | | | | |
| 157 | 227 | మెట్ట | పట్టా | 1.01 | చాకలి రమేష్ S/o వెంకటయ్య | | | | | | |
| 158 | 227 | మెట్ట | పట్టా | 1.01 | చాకలి భీమమ్మ W/o మల్లయ్య | | | | | | |
| 159 | 228 | మెట్ట | పట్టా | 0.24 | చాకలి రమేష్ S/o వెంకటయ్య | | | | | | |
| 160 | 228 | మెట్ట | పట్టా | 0.24 | చాకలి భీమమ్మ W/o మల్లయ్య | | | | | తుమ్మ -1 ట్యూబ్వెల్-1 | |
| 161 | 228 | మెట్ట | పట్టా | 0.17 | సంగం కృష్ణయ్య S/o రామచంద్రయ్య | | | | | | |
| 162 | 228 | మెట్ట | పట్టా | 0.17 | మంగలి నరేష్ S/o శ్రీనివాసులు | | | | | | |
| 163 | 228 | మెట్ట | పట్టా | 0.04 | చాకలి నర్సమ్మ W/o వెంకటయ్య | | | | | | |
| 164 | 228 | మెట్ట | పట్టా | 0.19 | గూడ హన్మంతు S/o అనంతయ్య | | | | | | |
| 165 | 229 | మెట్ట | పట్టా | 1.34 | చాకలి కృష్ణయ్య S/o కూర్మయ్య | | | | | మామిడి -1 చింత-1 ట్యూబ్వెల్-1 | |
| 166 | 229 | మెట్ట | పట్టా | 1.00 | లలిత W/o రాజశేఖర్ | | | | | | |
| 167 | 229 | మెట్ట | పట్టా | 0.14 | P. శ్రీశైలం గౌడ్ S/o నర్సింహ | | | | | | |
| 168 | 229 | మెట్ట | పట్టా | 1.00 | పి. కల్పన W/o శ్రీశైలం గౌడ్ | | | | | | |
| 169 | 229 | మెట్ట | పట్టా | 1.14 | చాకలి అంజయ్య S/o భీమయ్య | | | | | | |
| 170 | 229 | మెట్ట | పట్టా | 1.14 | చాకలి నర్సింహులు S/o భీమయ్య | | | | | వేప -2 మామిడి -3 ట్యూబ్వెల్-1 | |
| 171 | 230 | మెట్ట | పట్టా | 0.26 | చాకలి వెంకటయ్య S/o చెన్నయ్య | | | | | మామిడి -2 జామ -1 వేప -1 నీరిడి -1 | |
| 172 | 230 | మెట్ట | పట్టా | 0.26 | చాకలి కేశవులు S/o చెన్నయ్య | | | | | | |
| 173 | 230 | మెట్ట | పట్టా | 0.30 | రసూరి నగేష్ S/o శంకరయ్య | | | | | | |
| 174 | 230 | మెట్ట | పట్టా | 0.20 | తెల్లగుల్ల లక్ష్మీ W/o నర్సింహ | | | | | | |
| 175 | 230 | మెట్ట | పట్టా | 1.00 | చాకలి సత్యమ్మ W/o జంగిలయ్య | | | | | వేప -7 మాంటో -1 ట్యూబ్వెల్-1 | |
| 176 | 230 | మెట్ట | పట్టా | 0.24 | చాకలి రాములు S/o నర్సింహులు | | | | | | |
| 177 | 230 | మెట్ట | పట్టా | 0.20 | చాకలి అరుణ W/o అంజయ్య | | | | | | |
| 178 | 230 | మెట్ట | పట్టా | 0.08 | చాకలి చంద్రయ్య S/o చెన్నయ్య | | | | | | |
| 179 | 230 | మెట్ట | పట్టా | 0.29 | బజార్ లక్ష్మ మ్మ W/o లింగమయ్య | | | | | | |
| 180 | 230 | మెట్ట | పట్టా | 0.20 | చాకలి భీమయ్య S/o గంగయ్య | | | | | వేప -8 చింత-2 మర్రి -1 | |
| 181 | 230 | మెట్ట | పట్టా | 0.20 | బజార్ లింగమయ్య S/o బస్వారాజ్ | | | | | | |
| 182 | 230 | మెట్ట | పట్టా | 0.24 | చాకలి గోపాల్ S/o నర్సింహులు | | | | | | |
| 183 | 230 | మెట్ట | పట్టా | 0.10 | చాకలి జంగయ్య S/o నర్సింహులు | | | | | | |
| 184 | 102 | మెట్ట | పట్టా | 0.04 | దారా భాస్కర్ S/o రామ్ చంద్రయ్య | | | | | | |
| 185 | 234 | మెట్ట | పట్టా | 0.34 | బుడ్డోళ్ల బాలమ్మ W/o గాలయ్య | | | | | | |
| | | మొత్తం : 127.19 | | | | | | | | | |

భూసేకరణ, పునరావాసం, పునస్థాపనలో న్యాయమైన పరిహారం మరియు పారదర్శకత హక్కు చట్టం 2013 (కేంద్ర చట్టం నెం.30/2013)లోని సెక్షన్ II-(1) నిబంధనల ప్రకారం భూసేకరణ, పునరావాసం మరియు పునఃస్థాపనలో న్యాయమైన పరిహారం మరియు పారదర్శకత హక్కు (తెలంగాణ సవరణ) చట్టం, 2016 (యాక్ట్ నెం.21 ఆఫ్ 2017) ద్వారా సవరించబడిన ప్రకారం, సంబంధిత అధికారులందరికీ ఈ నోటిఫికేషన్ జారీ చేయబడింది.

మహబూబ్‌నగర్‌లోని జిల్లా కలెక్టర్ మరియు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ L.A R& R యూనిట్ -II ఇరిగేషన్ ప్రాజెక్ట్ కార్యాలయంలో ఏదేని పనిదినం నాడు పనివేళల్లో భూమి యొక్క ప్లాను పరిశీలించవచ్చు. సదరు చట్టంలోని సెక్షన్-12లో నిర్దేశించిన విధంగా, తమ పనిని సక్రమంగానిర్వర్తించడానికి అవసరమైన భూమిని పరిశీలించడానికి, సర్వే చేయడానికి, భూమి యొక్క లెవల్స్ తీసుకోవడానికి, భూగర్భంలోకి తవ్వడానికి లేదా బోరు వేయడానికి మరియు ఇతర అన్ని పనులను చేయడానికి తెలంగాణ ప్రభుత్వం/ కలెక్టర్-కమ్-అప్రోప్రియేట్ గవర్నమెంట్ వారు మహబూబ్‌నగర్ రెవెన్యూ డివిజనల్ అధికారికి, అతని సిబ్బందికి అధికారం ఇస్తున్నారు.

చట్టంలోని సెక్షన్ 11 (4) ప్రకారం, కలెక్టర్ యొక్క ముందస్తు అనుమతి లేకుండా అటువంటి నోటిఫికేషన్ ప్రచురించబడిన తేదీ నుండి ఏ వ్యక్తి కూడా భూమికి సంబంధించిన ఏ లావాదేవీని అంటే అమ్మకం/కొనుగోలు మొదలైన వాటిని చేయకూడదు లేదా చేయించుకూడదు. లేదా అటువంటి భూమిపై ఎలాంటి భారాలను సృష్టించకూడదు. సెక్షన్ (15) ప్రకారం, ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసిన తర్వాత పైన పేర్కొన్న భూమి సేకరణపై ఏవైనా సంబంధిత వ్యక్తులకు అభ్యంతరాలు ఉంటే , వారు నోటిఫికేషన్ జారీ చేసిన తేదీ నుండి అరవై (60) రోజుల లోపు తమ అభ్యంతరాలను భూసేకరణ అధికారికి రాతపూర్వకంగా సమర్పించవచ్చు.

ఒకవేళ భూ యజమానులు లేదా ఆసక్తిగల వ్యక్తులు చర్చల ద్వారా నష్టపరిహారాన్ని పరిష్కరించుకోవడానికి నోటిఫికేషన్ జారీ అయిన తర్వాత E-1 ఫారంలో తమ అభ్యంతరాలను సమర్పించవచ్చు..

సం/- ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ ఎల్ఏ ఆర్&ఆర్ యూనిట్-II, ఇరిగేషన్ ప్రాజెక్టు మహబూబ్‌నగర్ | సం/- అదనపు కలెక్టర్ (రెవిన్యూ) మహబూబ్‌నగర్ | సం/- జిల్లా కలెక్టర్ మహబూబ్‌నగర్

DIPR RO NO. 975/LA/PP/Advt/Pub/2026-27

# బిహార్‌లోనూ 'సర్' మంటలు

- సిఇసి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని ఇండియా కూటమి నేతల నిరసన ప్రదర్శన
- ర్యాలీగా లోక్‌భవన్‌కు వెళ్తుండగా అడ్డుకున్న పోలీసులు, తోపులాట



**పాట్నా :** ఓటర్ల జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణలో (సర్)లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞనేష్ కుమార్ రాజీనామా చేయాలని బిహార్‌లో ఇండియా కూటమి పార్టీలు డిమాండ్ చేశాయి. ఆర్‌జెడి యాదవ్ వర్కింగ్ ప్రెసిడెంట్ తేజస్వి యాదవ్ నేతృత్వంలోని ప్రతిపక్ష 'ఇండియా' కూటమి గురువారం నిరసన ర్యాలీ చేపట్టింది. ఆర్‌జెడి, కాంగ్రెస్, వామపక్షాలు , ఇతర చిన్న మిత్రపక్షాలకు చెందిన ఎంపిలు, ఎమ్మెల్యేలు, నాయకులు లోక్ భవన్ వైపు ర్యాలీగా వెళ్లేందుకు విధాన సభ ప్రాంగణం పక్కనే ఉన్న 'షహీద్ స్మారక్' (క్విట్ ఇండియా ఉద్యమ అమరవీరుల స్మారక చిహ్నం) వద్ద సమావేశమయ్యారు. అయితే, అక్కడి నుంచి వంద మీటర్ల దూరంలోనే, ఎన్నికల కమిషన్ కార్యాలయం సమీపంలో భారీగా మోహరించిన సాయుధ పోలీసు బలగాలు బారికేడ్లు అడ్డుగా పెట్టిన ప్రతిపక్షనేతలను అడ్డుకున్నారు. ఈ చర్య ఇది చాలా దారుణమని, గవర్నర్‌ను శాంతియుత ర్యాలీ ద్వారా కలుస్తామని ముందే సమాచారం అందించినా కొంత పోలీసులు ఎకె 47 రైళ్లను ప్రదర్శిస్తూ కనిపించడం ఆశ్చర్యకమన్నామని ప్రతిపక్షనేత తేజస్వీ యాదవ్ పేర్కొన్నారు. జ్ఞానేష్ కుమార్ సహకరిస్తున్న అధికార ఎన్‌డిఎ నియంతృత్వ ధోరణికి ఇది నిదర్శమమన్నారు. కాగా, తేజస్వీ యాదవ్ బారికేడ్ల పైకి ఎక్కి చొచ్చుకు వెళ్లేందుకు ప్రయత్నంచారు. కానీ పోలీసులు ఆయనను అడ్డుకున్నారు. దీంతో తోపులాట జరిగింది. ఈ తోపులాటలో అనేకమంది రోడ్డుపై పడిపోయారు. సిపిఐ(ఎంఎల్) నాయకుడు, మాజీ ఎమ్మెల్యే అజిత్ కుష్వాహ స్పృహ తప్పి పడిపోగా, పోలీసులు ఆయనను వైద్య సహాయం కోసం తరలించారు. 'ప్రతిపక్ష నాయకుడు, మరికొందరు లోక్ భవన్‌కు వెళ్లి గవర్నర్‌ను కలిశారు. అత్యంత అదుపులేని ప్రవర్తన కనబరిచిన కొందరు నిరసనకారులను తాము అదుపులోకి తీసుకున్నామని, చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పాట్నా సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కార్తికేయ శర్మ పిటిఐకి తెలిపారు. యాదవ్ సోదరి, ఆర్‌జెడి ఎంపి మిసా భారతి కూడా ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఆమె విలేకరులతో మాట్లాడుతూ, 'మా ర్యాలీ శాంతియుతంగా సాగిందని, ఎటువంటి శాంతిభద్రతల సమస్య తలెత్తలేదని మీరు గమనించవచ్చు. అయినప్పటికీ పోలీసులు దురుసుగా ప్రవర్తించారు. అధికారంలో ఉన్నవారి ఇటువంటి ధోరణికి వ్యతిరేకంగానే మేము పోరాడుతున్నాము' అని అన్నారు. లోక్ భవన్ నుండి బయటకు వచ్చిన తర్వాత యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ, 'ఇటీవల విద్యార్థులపై పోలీసులు కాల్పులు జరపడాన్ని మనం చూశాము. ఇప్పుడు ఈ నియంతృత్వ పాలనలో ప్రతిపక్ష నాయకులు తదుపరి లక్ష్యంగా మారినట్లు కనిపిస్తోంది' అని అన్నారు. 'జ్ఞాను, జ్ఞాను, ఎస్ పాపా. ఓట్లు దొంగిలిస్తున్నారా, నో పాపా. వార్తాపత్రిక తెరిచి చూడండి, హా హా హా' అని యాదవ్ అన్నారు. భారీగా పోలీసు బలగాలను మోహరించినప్పటికీ, యాదవ్, ఇతర ప్రతినిధులు గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ (రిటైర్డ్) సయ్యద్ అతా హస్నైన్‌తో సమావేశంలో ఉన్న సమయంలో, వందలాది మంది ఇండియా కూటమి నాయకులు లోక్ భవన్ సమీపానికి చేరుకోగలిగారు. గవర్నర్‌తో జరిగిన సమావేశంలో యాదవ్‌తో పాటు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్ కుమార్ రామ్ కూడా ఉన్నారు. ఆయన చేతులకు బేడీలు వేసుకుని వచ్చి, ప్రజాస్వామ్యం సంకెళ్లలో బందీగా ఉందనే విషయాన్ని ఎత్తిచూపేందుకే ఇలా వచ్చాను అని విలేకరులతో చెప్పారు. వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ అధినేత, మాజీ రాష్ట్ర మంత్రి ముఖేష్ సాహ్ని కూడా ఈ ప్రతినిధి బృందంలో ఉన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ, 'మా వినతిపత్రాన్ని సంబంధిత అధికారులకు పంపుతానని గవర్నర్ చెప్పారు. దీనివల్ల పెద్దగా ఫలితం ఉండదని మాకు తెలిసినప్పటికీ, మనం సుదీర్ఘ పోరాటానికి సిద్ధం కావాలి' అని అన్నారు.

## విభేదాలు పక్కనబెట్టిన కలిసిరావాలి

ఆప్, డిఎంకెకు శివసేన (యుబిటి) సూచన

**ముంబయి :** నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడేందుకు కాంగ్రెస్‌తో ఉన్న విభేదాలను పక్కన పెట్టి అందరూ కలిసి రావాలని శివసేన (యుబిటి) పేర్కొంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి) జ్ఞనేష్ కుమార్‌కు వ్యతిరేకంగా 'ఇండియా' కూటమి చేపట్టిన నిరసన కార్యక్రమాలకు ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), డిఎంకె దూరంగా ఉండటంతో శివసేన (యుబిటి) ఈ వ్యాఖ్యలు చేసింది. గురువారం పార్టీ అధికారిక పత్రక సామ్నా సంపాదకీయంలో 'సర్'కు ప్రక్రియకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసనలు జరుగుతున్నాయని ఆ పార్టీ పేర్కొంది. అయితే, ఆప్, డిఎంకె దీనికి దూరంగా ఉన్నాయని ఆ పత్రిక తెలిపింది. కాంగ్రెస్‌తో ఆప్‌కు విభేదాలు ఉన్నాయని ఆ పార్టీ అంగీకరించింది. 'కానీ, దేశాన్ని నిరంకుశత్వ సంకెళ్ల నుండి విముక్తి చేయడానికి ఆప్, కాంగ్రెస్ ఒక్కటవ్వాలని ఉద్ధవ్ థాక్రే నేతృత్వంలోని ఆ పార్టీ పేర్కొంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఎన్నికల కమిషన్‌తో ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు చేదు అనుభవాలు ఉన్నాయి. కేజ్రీవాల్ ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఒక అబద్ధపు కేసులో ఆయనను జైలుకు పంపారు. ఆయన నియోజకవర్గంలోని ఓటర్ల పేర్లను తొలగించడం ద్వారా కేజ్రీవాల్ ఓటమిని కుట్రపూరితంగా ఖరారు చేశారని ఆ పార్టీ ఆరోపించింది. 'ఇండియా' కూటమికి దూరంగా ఉండటం ఆప్ ప్రయోజనాలకు మంచిది కాదని ఆ పార్టీ పేర్కొంది.

## కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు

- కొనసాగిన అమ్మకాల ఒత్తిళ్లు

**ముంబయి:** ముడి చమురు ధరల పెరుగుదలకు అంతర్జాతీయ రాజకీయ, ఆర్థిక పరిస్థితులు జత కలవడంతో భారత స్టాక్ మార్కెట్లు గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. వరుసగా రెండో రోజు కూడా 'బేర్ రన్' కొనసాగింది. అమ్మకాల ఒత్తిళ్లు పెరిగాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బిఎస్ఇ) 30 షేర్ బెంచ్‌మార్క్ సెన్సెక్స్ 1,045.46 పాయింట్లు (1.80 శాతం) పతనమై, 71,593.24 పాయింట్లకు చేరింది. లావాదేవీలు కొనసాగుతున్న ఒకానొక దశలో ఈ పతనం 1,310.95 పాయింట్ల వెళ్లింది. అయితే, సంస్థాగత పెట్టుబడిదారులు కొనుగోళ్లకు కొంత ఆసక్తి ప్రదర్శించడంతో, పతనం స్వల్పంగా తగ్గింది. కాగా, జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఇ) నిఫ్టీ 371.25 పాయింట్లు (1.64 శాతం) పతనమై, 22,179.90 పాయింట్ల వద్ద ముగిసింది. ఇది 52 వారాల కనిష్టం కావడం గమనార్హం. బిఎస్ఇలో ఐటిసి, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, పవర్ గ్రిడ్, భారత్ ఎలక్ట్రానిక్స్, అదానీ పోర్ట్స్, ఎంపిటిసి వంటి సంస్థలు భారీగా నష్టాలను చవిచూశాయి. టెక్ మహీంద్ర, యాక్సిస్ బ్యాంక్, ఇన్ఫోసిస్ షేర్లు లాభపడ్డాయి. కాగా, బ్రెంట్ క్రూడ్ ఆయిల్ బ్యారెల్‌కు 4.5 శాతం పెరిగి, 104.5 డాలర్లుగా ఉంది. విదేశీ పెట్టుబడిదారులు బుధవారం ఏకంగా 6,121.37 కోట్ల రూపాయల విలువైన ఈక్విటీ షేర్లను అమ్మిన గురువారం నాటి లావాదేవీలపై కనిపించింది.

**ఫోరెక్స్‌లోనూ నష్టాలే..**

భారత స్టాక్ మార్కెట్లనేగాక, ఫోరెక్స్ మార్కెట్ కూడా నష్టాలను చవిచూస్తున్నది. రూపాయి మారకం విలువ గురువారం 13 పైసలు పతనమైంది. దీనితో డాలర్ విలువ 96.88 రూపాయలకు చేరింది. 96.71 రూపాయలుగా మొదలైన డాలర్ ఒక దశలో 69,65కు పడిపోయింది. కానీ, తరాఇ్వత క్రమంగా పుంజుకుంది. అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు, రాజకీయ ఉద్రిక్తతలు వంటి అంశాలు ఫోరెక్స్ మార్కెట్‌ను దెబ్బతీశాయి.

## రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోరాం

స్పందన కోసం ఎదురుచూస్తున్నాం : కెసి వేణుగోపాల్



**న్యూఢిల్లీ :** 'ఓట్ చోరీ' ప్రభుత్వానికి వ్యతిరేకంగా వినతిపత్రం సమర్పించేందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్మును 'ఇండియా కూటమి' అపాయింట్‌మెంట్ కోరిందని రాష్ట్రపతి భవన్ నుంచి స్పందన కోసం ఎదురుచూస్తోందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్ గురువారం తెలిపారు. అందుకు ఈనెల 2న మొదటి అభ్యర్థన లేఖ పంపినట్లు ఆయన చెప్పారు. ఆ తర్వాత, సమావేశానికి హాజరయ్యే నాయకుల పేర్లను రాష్ట్రపతి భవన్ కార్యాలయం కోరగా, ఈనెల 7,8 లేదా 9 తేదీలలో అపాయింట్‌మెంట్ కోరుతూ, పేర్లతో పాటు 5న తాము మళ్లీ అభ్యర్థనను సమర్పించామన్నారు. ఇప్పటివరకు తమకు ఎలాంటి స్పందన రాలేదని చెప్పారు. శుక్రవారం వరకు వేచి చూస్తామన్నారు. గత వారం, ఇండియా కూటమి 'సర్' వివాదంపై ర్యాలీలు, 'సేవ్ డెమాక్రసీ' మార్చ్‌లతో సహా ఒక ఉమ్మడి కార్యాచరణ ప్రణాళికను ఖరారు చేసింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పార్టీ మాజీ అధ్యక్షులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీ, జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, ఆర్జేడికి చెందిన తేజస్వి యాదవ్, ఎన్‌సిపి(ఎస్పీ) ఎంపీ సుప్రియా సూలేలతో సహా తమ నాయకులతో మూడున్నర గంటల పాటు జరిగిన సమావేశం అనంతరం ప్రతిపక్ష కూటమి ఈ ప్రకటన చేసింది. విలేకరులకు వివరాలు తెలియజేస్తూ, 'ఓటు దొంగ ప్రభుత్వానికి' వ్యతిరేకంగా రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోరి, వినతిపత్రం సమర్పించాలని ఇండియా కూటమి నిర్ణయించినట్లు ఖర్గే చెప్పారు.


**మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయం - నర్సంపేట్, జిల్లా: వరంగల్**

'ఇ' ప్రొక్యూర్‌మెంట్ 2వ పిలుపు

టెండర్ నోటీసు నెం. E1/234/2nd Call/2026-27 తేది: 08.10.2026

పనుల వివరములు:

| క్ర.సం. | 4 సివిల్ పనులు @ బతుకమ్మ, దసరా మరియు లైట్లు | రూ.19.96 లక్షలు |
|---|---|---|
| 1 | బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ & సమయం | 09.10.2026 ఉ.11.00గం.లకు |
| 2 | బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ఆఖరి తేదీ & సమయం | 13.10.2026 మ.3.30గం.ల వరకు |
| 3 | బిడ్ సమర్పణకు ఆఖరి తేది | 13.10.2026 మ.3.30గం.ల వరకు |
| 4 | టెక్నికల్ బిడ్ ప్రారంభ తేది (టెక్నికల్ బిడ్ స్టేజ్) | 13.10.2026 సా.4.00గం.ల వరకు |

సంప్రదించవలసిన వివరాలు: కమిషనర్, నర్సంపేట్ మున్సిపాలిటీ, 7680096877 & ఎ.ఇ. నర్సంపేట్ మున్సిపాలిటీ, 7306506961. మరిన్ని వివరాలకు ''ఇ'' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ @ www.eprocurement.gov.inలో చూడవచ్చు. పనుల డౌన్‌లోడ్ 09.10.2026, ఉదయం 11.00 గంటల నుండి ప్రారంభమవుతుంది.

సం/- కమిషనర్, నర్సంపేట్ మున్సిపాలిటీ.

DIPR R.O. No. : 11535-PP/CL/ADVT/2026-27, Date: 08-10-2026

**సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్**

సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం, శేరిలింగంపల్లి జోన్ : సిఎంసి

మెయిల్: sew.ghmc@gmail.com సెల్ నెం. 9154172331

'ఇ' ప్రొక్యూర్‌మెంట్ నోటీసు

NIT No. 58/SE/SLPZ/CMC/2026-27, Date: 08.10.2026

| NIT No. | పని పేరు | అంచనా విలువ / ఇసివి | బిడ్ స్వీకరణకు ప్రారంభ తేది / ఆఖరి తేదీ & సమయం | అధికారి పేరు & చిరునామా |
|---|---|---|---|---|
| NIT No. 58/SE/SLPZ/CMC/2026-27, Date: 08.10.2026 | సిఎంసి, ఎస్ఎల్‌పిజెడ్, నార్సింగి సర్కిల్-45, పటాన్‌చెరు సర్కిల్-46 లలో బిటి రోడ్డు రీకార్పెటింగ్ మరియు వేయడం. (03 అంశాలు) | రూ. 226.00 లక్షలు | 06.10.2026 మ.1.00గం.ల నుండి, 16.10.2026 మ.1.30గం.ల వరకు | ఎస్ఇ, ఎస్ఎల్‌పిజెడ్, సిఎంసి. సెల్ నెం. 9154172331 |

సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, శేరిలింగంపల్లి జోన్ : సిఎంసి

DIPR R.O. No. : 11560-PP/CL/ADVT/2026-27, Date: 08-10-2026

**మల్కాజ్‌గిరి మునిసిపల్ కార్పొరేషన్**

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం ఘట్‌కేసర్ సర్కిల్-06, ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ ఎదురుగా-501301. E-mail : ee.2.ghatkesar@gmail.com

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీస్

టెండర్ నోటీస్ నెం. 46/EE/ఘట్‌కేసర్ సర్కిల్-06/MMC/టెండర్లు/2026-27, తేదీ:08.10.2026, 8 పనుల కోసం పబ్లిషింగ్.

- 2026 సంవత్సరానికి MMC ఉప్పల్ జోన్, ఘట్‌కేసర్ సర్కిల్-06, నాగారంలోని వార్డు నెంబర్-05లోని వివిధ ప్రదేశాలలో బతుకమ్మ పండుగను దృష్టిలో ఉంచుకుని తాత్కాలిక చెరువులు ఏర్పాటు.
- 2026 సంవత్సరానికి గాను MMC, ఉప్పల్ జోన్, ఘట్‌కేసర్ సర్కిల్-06 పరిధిలోని ఘట్‌కేసర్ వార్డు నెంబర్-06లోని వివిధ ప్రదేశాలలో బతుకమ్మ పండుగను దృష్టిలో ఉంచుకుని తాత్కాలిక చెరువులు ఏర్పాటు.
- 2026 సంత్సరానికి గాను MMC, ఉప్పల్ జోన్, ఘట్‌కేసర్ సర్కిల్-06, ఎదులాబాద్ వార్డు నెంబర్ -07లోని వివిధ ప్రదేశాలలో బతుకమ్మ పండుగను దృష్టిలో ఉంచుకుని తాత్కాలిక చెరువులు ఏర్పాటు.
- 2026 సంవత్సరానికి గాను MMC, ఉప్పల్ జోన్, ఘట్‌కేసర్ సర్కిల్ -సర్కిల్ 06, పోచారం వార్డు నెంబర్-08లోని వివిధ ప్రదేశాలలో బతుకమ్మ పండుగను దృష్టిలో ఉంచుకుని తాత్కాలి క చెరువులు ఏర్పాటు.
- అక్టోబరు-2026 నెలచివరి రోజున బతుకమ్మ పండుగ సందర్భంగా నాగారం వార్డు నెంబర్-05లోని వివిధ ప్రదేశాలలో 110/120w LED లైట్లతో అద్దె ప్రాతిపదికన తాత్కాలిక లైటింగ్ ఏర్పాటు చేయడం.
- అక్టోబరు-2026 నెల చివరి రోజున బతుకమ్మ పండుగ సందర్భంగా ఘట్‌కేసర్ వార్డు నెంబర్-06లోని వివిధ ప్రదేశాలలో 110/120w LED లైట్లతో అద్దె ప్రాతిపదికన తాత్కాలిక లైటింగ్ ఏర్పాటు చేయడం.
- అక్టోబరు-2026 నెల చివరి రోజున బతుకమ్మ పండుగ సందర్భంగా ఎదులాబాద్ వార్డు నెంబర్-07లోని వివిధ ప్రదేశాలలో 110/120w LED లైట్లతో అద్దె ప్రాతిపదికన తాత్కాలిక లైటింగ్ ఏర్పాటు చేయడం.
- అక్టోబరు-2026 నెల చివరి రోజున బతుకమ్మ పండుగ సందర్భంగా పోచారం వార్డు నెంబర్-08లోని వివిధ ప్రదేశాలలో 110/120w LED లైట్లతో అద్దె ప్రాతిపదికన తాత్కాలిక లైటింగ్ ఏర్పాటు చేయడం.
- వివరాల కోసం https://tender.telangana.gov.in/login.htmlలో లాగిన్ అవడం ద్వారా చూడవచ్చు. ఈవెంట్లకు సంబంధించిన సమగ్ర వివరాలను దిగువన సవివరణాత్మకంగా ఇవ్వబడ్డాయి.

| ఈవెంట్లు | 8 పనులు మాత్రమే |
|---|---|
| ప్రారంభ తేదీ | 08.10.2026 @ 04.30 PM |
| డౌన్‌లోడ్ ముగింపు తేదీ | 09.10.2026 @ 04.30 PM |
| బిడ్‌లను స్వీకరించడానికి చివరితేదీ, సమయం | 09.10.2026 @04.30 PM |
| ధర బిడ్ తెరవడం | 09.10.2026 @ 04.30 PM |

**సంబంధిత అధికారి చిరునామా :** శ్రీ కె.రమేశ్‌బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఘట్‌కేసర్ సర్కిల్-06, ఎంఎంసి, హైదరాబాద్.

మరిన్ని వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ @ https: temder.telangana.gov.in/login.html లో చూడవచ్చు.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఘట్‌కేసర్ సర్కిల్-06, ఎంఎంసి.

DIPR R.O. No. : 11499-PP/CL/ADVT/2026-27, Date: 08-10-2026

## దరఖాస్తులు (మూడవ పేజీ తరువాయి)

జూన్ 15 నుంచి అక్టోబర్ 7 వరకు నిర్వహించిన అభ్యంతరాలు, క్లెయిమ్స్ ప్రక్రియలో రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది దరఖాస్తులు అందినట్లు సిఈఒ కార్యాలయం తెలిపింది. జిల్లాల వారీగా, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఫారం6, ఫారం6ఏ, ఫారం7, ఫారం8 దరఖాస్తుల స్వీకరణ, పరిష్కారానికి సంబంధించిన వివరాలను విడుదల చేసింది. అధికారిక గణాంకాల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా ఫారం6 కింద కొత్త ఓటర్ల నమోదు కోసం 4,88,417 దరఖాస్తులు అందగా, వాటిలో 51,821 దరఖాస్తులను ఇప్పటికే ఓటరు జాబితాలో నవీకరించారు. విదేశాల్లో నివసించే భారతీయ ఓటర్లకు సంబంధించిన ఫారం6ఏ కింద 6,270 దరఖాస్తులు అందగా, వాటిలో 118 దరఖాస్తులు పరిష్కరించారు. ఓటరు పేర్ల తొలగింపునకు సంబంధించిన ఫారం7 కింద 24,323 దరఖాస్తులు అందగా, వాటిలో 12,204 పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించారు. వివరాల సవరణ, చిరునామా మార్పులు తదితర అంశాలకు సంబంధించిన ఫారం8 కింద అత్యధికంగా 5,05,159 దరఖాస్తులు అందగా, వాటిలో 2,27,721 దరఖాస్తులను అధికారులు పరిష్కరించారు. జిల్లాల వారీగా పరిశీలిస్తే హైదరాబాద్ జిల్లాలోనే అత్యధికంగా ఫారం6 కింద 1,94,204 దరఖాస్తులు నమోదయ్యాయి. అనంతరం రంగారెడ్డి జిల్లాలో 74,375, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 64,863 దరఖాస్తులు అందాయి. నిజామాబాద్, సంగారెడ్డి, కరీంనగర్, నల్లగొండ, వరంగల్ జిల్లాల్లో గణనీయ సంఖ్యలో కొత్త ఓటర్ల నమోదు దరఖాస్తులు వచ్చాయి. మరోవైపు ములుగు, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, వనపర్తి, జోగులాంబ గద్వాల వంటి జిల్లాల్లో దరఖాస్తుల సంఖ్య తక్కువగా నమోదైంది. ఫారం8 కింద హైదరాబాద్ జిల్లా 1,44,800 దరఖాస్తులతో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలవగా, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 65,414, రంగారెడ్డి జిల్లాలో 68,002 దరఖాస్తులు అందాయి. ఫారం 7 ద్వారా ఓటరు పేర్ల తొలగింపునకు సంబంధించి అత్యధికంగా హైదరాబాద్ జిల్లాలో 6,335 దరఖాస్తులు నమోదవగా, రంగారెడ్డి, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాల్లో కూడా గణనీయ సంఖ్య లో దరఖాస్తులు స్వీకరించారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా విడుదల చేసిన వివరాల ప్రకారం నిజామాబాద్ అర్బన్, రామగుండం, మంచిర్యాల, మంథని, సిర్పూర్, ఆసిఫాబాద్ తదితర నియోజకవర్గాల్లో కొత్త ఓటర్ల నమోదు, వివరాల సవరణలకు సంబంధించిన దరఖాస్తులు అధికంగా నమోదయ్యాయి. స్వీకరించిన దరఖాస్తుల పరిశీలనను వేగవంతంగా కొనసాగిస్తూ అర్హులైన వారి వివరాలను ఓటరు జాబితాలో చేర్చడం, అవసరమైన మార్పులు చేయడం, అనర్హుల పేర్ల తొలగింపు ప్రక్రియను ఎన్నికల అధికారులు కొనసాగిస్తున్నట్లు సిఈఓ కార్యాలయం తెలిపింది.

## జనగణన వద్దు (మూడవ పేజీ తరువాయి)

కానిస్టిట్యూషన్ క్లబ్‌లో బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన ఓబిసి జాతీయ స్థాయి విస్తృత సమావేశంలో డి.రాజా, కె.రామకృష్ణ మాట్లాడారు. దేశంలో ఏ వర్గం కూడా కేంద్ర ప్రభుత్వ విధానాలతో సంతృప్తిగా లేదని వారు వ్యాఖ్యానించారు. తాను బిసి వర్గానికి చెందినవాడినని చెప్పుకునే ప్రధాని నరేంద్ర మోదీ, బిసి కులగణన విషయంలో స్పష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బిసి కులాల లెక్కలు సేకరించకుండా కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. బిసి కాలమ్ చేర్చకపోతే దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. డిసెంబర్ 14, 15 తేదీల్లో వేలాది మంది బిసిలతో ‘చలో ఢిల్లీ’ నిర్వహించి పార్లమెంట్ ముట్టడిస్తామని ప్రకటించారు. తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, మాజీ ఎంపి వి.హనుమంతరావు మాట్లాడుతూ బిసి గణన ఇప్పుడు జరగకపోతే భవిష్యత్‌లో తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బిసిలకు న్యాయం జరగాలంటే కులగణన తప్పనిసరి అని పేర్కొన్నారు. బీహార్ ఎంపి పప్పు యాదవ్, రాజకీయ విశ్లేషకుడు యోగేంద్ర యాదవ్ మాట్లాడుతూ జనగణనలో ఓబిసి కాలమ్ చేర్చకపోతే దేశవ్యాప్తంగా జనగణనను బహిష్కరించే దిశగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీ వర్గాలు ఐక్యంగా పోరాడాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకర్‌రావు, మహారాష్ట్ర ఓబిసి నేత భవన్‌రావు తైవాడే మాట్లాడుతూ ఓబిసి కులగణన కోసం దేశవ్యాప్తంగా ఉద్యమిస్తామని తెలిపారు. కేంద్ర మంత్రులు, బిజెపి ఎంపిల పర్యటనలను అడ్డుకుంటామని , అవసరమైతే పార్లమెంట్ శీతాకాల సమావేశాలను అడ్డుకుంటామని హెచ్చరించారు. సిపిఎం కేంద్ర నాయకుడు అరుణ్‌కుమార్ మాట్లాడుతూ బిసి కులగణనకు తమ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించిందన్నారు.

# జాతీయ సంక్షోభంగా మారుతున్న ఫ్రాన్స్ నిరసనలు

- లక్షలమంది విద్యార్థులు, కార్మికులు, టీచర్లు, తల్లిదండ్రులు వీధుల్లోకి..
- వలస సమస్యే దీనికి కారణం :ట్రంప్

**పారిస్:** ఫ్రాన్స్‌లో రెండు వారాలుగా కొనసాగుతున్న‘‘జనరేషన్ ఆల్ఫా సమరం’’ క్రమంగా జాతీయ సంక్షోభంగా మారే పరిస్థితి వచ్చింది.లక్షలమంది వీధుల్లోకి వచ్చి నిరసన ప్రదర్శనల్లో పాల్గొంటున్నారు.ఈ నిరసన ప్రదర్శనలు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్‌కు వచ్చే ఏడాది అధ్యక్ష ఎ న్నికల పూర్వరంగంలో ఒక సవాలుగామారాయి. విద్యార్థులకు పాఠశాలలో దేశవ్యాప్తంగా తగిన కనీస మౌలిక సదుపాయాలు లేవని డిమాండ్ చేస్తూ పారిస్,ఆ చుట్టుపక్కల ప్రాంతాలలోని 15–18లోపు వయసుగల పాఠశాలల విద్యార్థులు మొదట ఈ నిరసన ఉద్యమం ప్రారంభించారు. ఇది క్రమంగా విస్తరించి ప్రస్తుతం గురువారంనాటికి ఫ్రాన్స్ వ్యాప్తంగా 40 నగరాలకు విస్తరించింది.3,700 పాఠశాలలు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని,విద్యార్థులు చదువుకోవడానికి ఎంత మాత్రంఈ పాఠశాలలు అనువుగా లేవని ప్రదర్శకులు నినాదాలు చేస్తున్నారు.ఈ ఉద్యమంలో విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొంటుండగా, తాము కూడా ఉద్యమంలో జత కలుస్తున్నట్లు ఫ్రాన్స్ కార్మిక సంఘాలు ప్రకటించడంతో ఈ ఉద్యమం మహా శక్తిగా రూపుదాల్చింది. పారిస్‌లో వేలాదిమ ంది కార్మికులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, వి ద్యార్థులు భారీ ప్రదర్శన ప్రపంచాన్ని ఆకర్షించింది. అనేక నగరాలలో నిరసన ప్రదర్శనలు జరుగుతున్నా యి. అనేకచోట్ల ఈ ప్రదర్శనలు హింసాత్మకంగా మారియి.దేశవ్యాప్తంగా ఇప్పటివరకూ 6,500 మం ది పోలీసులు అరెస్టు చేశారు. ఈ నిరసనల కారణంగా దేశవ్యాప్తంగా వందల పాఠశాలలు మూత పడ్డాయి. ప్రదర్శన సందర్భంగా పారిస్‌కు చె ందిన విద్యార్థిని మడలీనా మాట్లాడుతూ, ఉపాధ్యాయులు ఉండటంలేదని, దీనివల్ల అనేకవారాలపా టు ఉపాధ్యాయులు తరగతిగదుల్లో విద్యార్థులకు పాఠాలు చెప్పేవారే లేకుండాపోయారని అన్నా రు.ఇటీవల విపరీతమైన వడగాలులు వచ్చాయని, తమ పాఠశాలల్లో ఎలాంటి సదుపాయాలు లేవని, టాయిలెట్స్ కూడా పాఠశాలలు వేడివల్ల అగ్నికి దహనమవుతున్నాయనిపించిందన్నారు. సాయంత్రం ఆ రు గంటల వరకూ తరగతులు నిర్వహించడం, హోం వర్కు లేకపోవడం, మొబైల్‌ఫోన్లను అనుమతించకపోవడం వంటి అనేక ఫిర్యాదులు విద్యార్థులు చెప్పా రు. చాలామంది విద్యార్థులు కోరుకున్న కోర్సులలో అర్హతలు సంపాదించలేకపోతున్నారని, బ్యాక్‌లాగ్స్‌లోనే ఉత్తీర్ణతలు ఉంటున్నాయని విమర్శించారు.




## ఎన్నికలు (మూడవ పేజీ తరువాయి)

గుర్తింపు సంఘం కోసం. డిపోలు, గ్యారేజీలు, కార్యాలయాల్లో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల బరిలో మొత్తం 12 సం ఘాలు ఉన్నాయి. ప్రధానంగా మూడు కూటములు పో టీలో నిలిచాయి. ఎంప్లాయీస్ యూనియన్(ఇయు), తెలంగాణ మజ్దూర్ యూనియన్(టిఎంయు), నేషనల్ మజ్దూర్ యూనియన్(ఎన్ఎంయు) ఒక కూటమిగా పోటీ చేస్తున్నాయి. మరోవైపు ఆర్‌టిసి తెలంగాణ వర్కర్స్ యూనియన్, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్, స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ కలిసి బరిలో ఉన్నాయి. తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్, బహుజన వర్కర్స్ యూనియన్ మరో కూటమిగా పోటీ చేస్తున్నాయి. మిగిలిన సంఘాలు తమ బలంతో ఎన్నికల బరిలో నిలిచాయి.ఆర్‌టిసి ఎన్నికల్లో రాజకీయ పార్టీల మద్దతు కూడా ప్రధాన చర్చగా మారింది. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఎంప్లాయీస్ యూనియన్ జెఎసి కూటమికి మద్దతు ప్రకటించగా.. అధికార కాంగ్రెస్ పార్టీ టిడబ్ల్యుయుకు మద్దతు తెలిపింది. సిపిఎం అనుబంధ ఎస్‌డబ్ల్యుఎఫ్.. టిడబ్ల్యుయు కూటమిలో భాగస్వామిగా ఉంది. దీంతో కార్మిక ఎన్నికలుగా ప్రారంభమైన పోరు రాజకీయ మద్దతుతో మరింత ఆసక్తికరంగా మారింది.

**ఎవరికి ఎన్ని ఓట్లు?**

మొత్తం 34,899 మంది ఓటర్లలో 14,514 మంది కండక్టర్లు, 13,769 మంది డ్రైవర్లు, 4,207 మంది గ్యారేజీ సిబ్బంది, 2,409 మంది ఇతర ఉద్యోగులు ఉన్నారు. వేలాది మంది కార్మికులు రెండు బ్యాలెట్లపై తమ నిర్ణయాన్ని నమోదు చేయనున్నారు.

**కీలకంగా కార్మిక సమస్యలు..**

ఎన్నికల ప్రచారంలో పెండింగ్ బకాయిలు, వేతన సవరణ, ఉద్యోగ భద్రత, సిబ్బంది కొరత, పనిభారం, కారుణ్య నియామకాలు, రిటైర్మెంట్ బకాయిలు, ఆర్‌టిసి విలీనం వంటి అంశాలే ప్రధానంగా నిలిచాయి. గుర్తింపు పొందిన సంఘానికి యాజమాన్యం ముందు కార్మికుల సమస్యలపై అధికారికంగా ప్రాతినిధ్యం వహించే అవకాశం ఉండటంతో సంఘాలు ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి.

**17న బ్యాలెట్ తీర్పు..**

పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను భద్రపరచనున్నారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ పూర్తయిన తర్వాత అక్టోబర్ 17న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. అదే రోజు ఫలితాలు వెలువడనున్నాయి. పదేళ్ల తర్వాత జరుగుతున్న ఈ ఎన్నికల్లో ఆర్‌టిసి కార్మికులు ఎవరికి ‘గుర్తింపు’ ఇస్తారన్నది ఇప్పుడు ఉత్కంఠగా మారింది.

## స్టార్‌లింక్‌ను అడ్డుకుంటున్న భారత్ గుత్తవ్యాపారులు

**ఎలాన్‌మస్క్ ఆరోపణ :భారత్ ఖండన**

**వాషింగ్టన్:**భారత్‌లో స్టార్‌లింక్ శాటిలైట్ సేవలు ప్రజలకు అందుబాటులోకి రాకుండా కొంతమంది గుత్తాధిపత్య వ్యాపారులు అడ్డుకుంటున్నారని ప్రపంచవ్యాపారి,ప్రపంచ ధనికుడు ఎలాన్ మస్క్ ఆరోపించారు. వచ్చే ఏడాదినాటికి భారతదేశంలో స్టార్ లింక్ తన సేవలు ప్రారంభిస్తుందని స్పేస్ ఎక్స్ ఎగ్జిక్యూటివ్ లారెన్ డ్రేయర్ ఆశాభావం వ్యక్తం చేసిన కొద్ది గంటల తర్వాత ఎలాన్ మస్క్ ఈ తీవ్ర ఆరోపణలు చేశారు. ఐతే భారత ప్రభుత్వం గురువారం ఒక ప్రకటనలో ఈ ఆరోపణలను ఖండించింది.మనదేశ టెలికామ్ మా ర్కెట్‌లో సంపన్నుడు ముఖేశ్ అంబానీకి చెందిన రిలయెన్స్ జియో,సునీల్ మిత్తల్‌కు చెందిన భారతీ ఎయిర్‌లెట్ గుత్తాధిపత్యం చెలాయిస్తున్నాయి.ఎలాన్ మస్క్ స్టార్ లింక్‌తోపాటు అంబానీ,మిత్తల్‌కు చెందిన శాటిలైట్ ఇంటర్నెట్ వెంచర్లు ప్రారంభంకోసం ఆమోదాలు పొందాయి.కానీ భద్రతా అవసరాలు,స్పెక్ట్రమ్ లభ్యతను సమకూర్చే విషయం పరిశీలనకు సంబంధించి నాలుగు సంవత్సరాలుగా జాప్యం జరుగుతున్నట్లు నివేదికలు చెబుతున్నాయి.ఐతే ఎలాన్ మస్క్ ,మిత్తల్,అంబానీలమధ్య స్పెక్ట్రమ్‌ను కేటాయించే విషయంలో గతంలోనూ విభేదాలు తలెత్తాయి. భారత్‌లో 2030 నాటికి స్పేస్‌ఎక్స్ మార్కెట్ 1.90 బిలియన్ డాలర్లుగా ఉంటుందని డెలాయిట్ అంచనావేసింది. భారతదేశంలో శాటిలైట్‌బ్రాడ్‌బ్యాండ్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు అనేక సంవత్సరాలుగా స్పేస్‌ఎక్స్ కష్టపడిందని,కానీ భారత్‌లో ఉన్న కొంత మంది గుత్తాధిపత్య వ్యాపారులు అడ్డుకుంటున్నారని స్పేస్‌ఎక్స్ వ్యవస్థాపక సిఇఓ మస్క్ ఎక్స్ వేదికగా ఆరోపించినప్పటికీ ఎవరి పేర్లనూ ప్రకటించలేదు. ‘‘వాళ్ళెవరో ఈపాటికి మీరు అర్థమయ్యే ఉంటుంది’’ అని కూడా వ్యాఖ్యానించారు. భారతదేశంలో స్టార్‌లింక్ సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు కావాల్సిన అనుమతులన్నింటినీ స్పేస్ ఎక్స్ సంపాదించి ఏడాదికాలం గడిచిందని,కానీ వాటిని అమలు చేయడానికి మాత్రం అధికారుల నుండి తుది విడత ఆమోదాలు లభించకుండా అడ్డుకుంటున్నారని రాశారు.ఈ చర్య భారత ప్రజలపై కొంత మంది ఒలిగార్చ్‌లు(గుత్తాధిపత్యంగల బృందం) చేసిన నేరంగా పేర్కొన్నారు.భారత ప్రజలపై గుత్తాధిపత్యం నిలబెట్టుకోవడానికి,పట్టు కోల్పోకుండా చూసుకోవడానికి తమను అడ్డుకుంటున్నారని విమర్శించారు. భారతదేశంలో వేలాది గ్రామాలు ఈనాటికీ ఎలాంటి శాటిలైట్ అనుసంధానం లేకుండా అనామకంగా మిగిలిపోయాయని, స్టార్‌లింక్ కమ్యూనికేషన్ నెట్‌వర్క్ చాలా సరసమైన ధరలకు ఈ ప్రజలకు ప్రపంచానికి వారికి అరచేతిలోకి తీసుకువచ్చేందుకు సేవలు అందించడానికి సిద్ధంగా ఉందని మస్క్ అన్నారు.ఈ ఆరోపణలను భారత ప్రభుత్వం ఖండించింది.టెలికమ్యూనికేషన్స్ సేవల్లో ఆమోద ప్రక్రియ భారతదేశంలో చాలా నిష్పక్షపాతంగా,వివక్షారహితగా ఉంటుందని కేంద్ర ప్రభుత్వం వివరణ ఇచ్చింది.ఎలాంటి వివక్షా లేని అధికార చట్రాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని కేంద్ర టెలికమ్యూనికేషన్స్ మంత్రిత్వశాఖ ఎలాన్‌మస్క్ పేరు ప్రస్తావించకుండా ప్రకటన విడుదల చేసింది.మూడు గ్లోబల్ మొబైల్ కమ్యూనికేషన్ వ్యవస్థలకు భారత ప్రభుత్వం లైసెన్సులు ఇచ్చిందని,కానీ వారు భద్రతానిబంధనలకు అనుగుణంగా ఉంటామని ఆ కమ్యూనికేషన్ వ్యవస్థలు నిరూపించుకోవాల్సి ఉంటుందని పేర్కొంది.

## ‘నోబెల్’ (మూడవ పేజీ తరువాయి)

రాయడంలో అన్నే కార్సన్ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. అన్నే కార్సన్ 1950లో టొరంటోలో జన్మించారు. 1981లో ఒడి ఎట్ ఆమో ఎర్గా సమ్ థీసిస్‌ను ఆమె డాక్టరేట్ కోసం ప్రజెంట్ చేశారు. 1990లో ఆమె ఓ సిరీస్‌ను పబ్లిష్ చేశారు. దగ్లాసీ ఎస్ఎ, గ్లాస్, ఐరనీ, గాడ్ అనే రచనలు చేశారు. దాంట్లో ఆమె సుదీర్ఘ కవిత్వ రచన చేశారు. 1998లో ఆటోబయోగ్రఫీ ఆఫ్ రెడ్.. ఏ నావెల్ ఇన్ వర్స్ అనే నవల రాశారామె. లైట్ టచ్‌తో ఆమె కథలు రాస్తూ.. రచనా శైలిలో కొత్త పోకడలు వెతికారు. దీంతో ఆమె సాహిత్య ప్రక్రియపై ఆసక్తి పెరిగింది. హాస్యం, వ్యంగాన్ని కూడా తన రచనల్లో చూపారామె. ద బ్యూటీ ఆఫ్ ద హజ్‌బెండ్.. ఏ ఫిక్షనల్ ఎస్‌సి ఇన్ 29 టాంగోస్‌ను 2001లో పబ్లిష్ చేశారు. తన భర్త గురించి ఆమె 29 ఎపిసోడ్‌లు రాశారు. జాక్ కీట్స్ సాహిత్య చమక్కులను వాడుతూ ఆమె ఆ కథనాలు రాశారు. తన సోదరుడి జ్ఞాపకార్థం నాక్స్ అనే రచన చేశారు.

## కన్నుమూత (మూడవ పేజీ తరువాయి)

ఆరోగ్యం బాగాలేదంటూ పటేకర్, స్నేహితుడికి మెసేజ్ చేశారు. ఉదయం 4 గంటల సమయంలో ఆ మెసేజ్ చూసిన స్నేహితుడు హుటాహుటిన డోనా పౌలాలోని పటేకర్ అపార్ట్‌మెంట్‌కు చేరుకున్నారు. అప్పటికే పటేకర్ అపస్మారక స్థితికి చేరుకోవడంతో, కేర్‌టేకర్ వెంటనే దగ్గరలోని ప్రైవేట్ ఆసుపత్రికి పరుగెత్తి అంబులెన్స్ తీసుకొచ్చారు. ఆసుపత్రికి కేవలం 5 నిమిషాల దూరంలోనే ఆయన నివాసం ఉండగా, అంబులెన్స్‌లోనే వైద్యులు సిపిఆర్ ప్రారంభించారు. ఆస్పత్రికి తీసుకొచ్చిన తర్వాత సుమారు 45 నిమిషాల పాటు నిరంతరాయంగా సిపిఆర్ చేసినప్పటికీ ఆయనను కాపాడలేకపోయామని, ఉదయం 5 :10 గంటలకు ఆయన మృతి చెందినట్లు డాక్టర్లు ప్రకటించారు. దీనిని మెడికోలీగల్ కేసుగా నమోదు చేశామని, మరణానికి గల కచ్చితమైన కారణాలను నిర్ధారించేందుకు మృతదేహాన్ని బాంబోలిమ్‌లోని జిఎంసిహెచ్ తరలించినట్లు వెల్లడించారు. ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు మహారాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాల మంత్రి ఆశిశ్ తెలిపారు.

**విభిన్నమైన పాత్రలతో ప్రత్యేక గుర్తింపు**

నానా పటేకర్ అసలు పేరు విశ్వనాథ్ పటేకర్. మహారాష్ట్రలోని రాయగఢ్ జిల్లా మురుడ్‌జంజీరాలో జన్మించారు. ముంబయిలోని సర్ జెజె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అప్లైడ్ ఆర్ట్‌లో చదువుకున్నారు. అనంతరం నటన వైపు అడుగులు వేశారు. 1978లో వచ్చిన ‘గమన్’ చిత్రంతో బాలీవుడ్‌లో నటుడిగా పరిచయమయ్యారు. ఆ తర్వాత విభిన్నమైన, సవాళ్లతో కూడిన పాత్రలను ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. నానా పటేకర్ నట జీవితంలో కీలక మలుపు ‘పరిందా’ చిత్రంతో వచ్చింది. నానాపటేకర్ నేరుగా తెలుగు సినిమాల్లో నటించింది తక్కువే. అయినప్పటికీ ఆయ న నటించిన కొన్ని సినిమాలు తెలుగులోకి డబ్ అయ్యి ఇక్కడి ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. రజనీ కాంత్ హీరోగా వచ్చిన ‘కాలా’ చిత్రంలో నానా పటేకర్ విలన్ పాత్రలో అద్భుతంగా నటించారు. తమిళంతో పాటు తెలుగులోనూ విడుదలైన ఈ సినిమా ద్వారా ఆయన ఇక్కడి ప్రేక్షకులకు విలన్‌గా బాగా దగ్గరయ్యారు. అలాగే, తమిళంలో భారతీరాజా దర్శకత్వంలో వచ్చిన ‘బొమ్మలాట్టమ్’ సినిమా తెలుగులో ‘రాణా’ పేరుతో డబ్ అ య్యింది. ఇందులో అర్జున్, కాజల్ అగర్వాల్‌తో పాటు నానా పటేకర్ ముఖ్య పాత్ర పోషించారు.

**ఎన్నో పురస్కారాలు– పద్మశ్రీ గౌరవం**

సినిమాకు అందించిన సేవలకు నానా పటేకర్‌కు అనేక ప్రతిష్ఠాత్మక పురస్కారాలు లభించాయి. మూడు జాతీయ చలనచిత్ర అవార్డులు, నాలుగు ఫిల్మ్‌ఫేర్ అవార్డులతో పాటు మహారాష్ట్ర రాష్ట్ర చలనచిత్ర అవార్డులు, ఇతర గౌరవాలు ఆయన అందుకున్నారు. 2013లో భారత ప్రభుత్వం ఆయనను పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది. ఇక 1978లో నీలకాంతి పటేకర్‌ను వివాహం చేసుకున్నారు. ఈ దంపతులకు దుర్వాస, మల్హార్ అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు దుర్వాస చిన్న వయసులోనే అనారోగ్యంతో కన్నుమూశారు.

## రద్దు చేయాల్సిందే.. (మూడవ పేజీ తరువాయి)

సమావేశ స్థలానికి చేరుకుని సర్ ప్రక్రియకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, దానిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జ్ఞానేశ్ కుమార్ పదవి నుంచి వైదొలగాలని కూడా నిరసనకారులు డిమాండ్ చేశారు. సమావేశ స్థలంలోని పోస్టర్లలో ‘ఎర్రర్ 404 పేరు కనుగొనబడలేదు’, ‘ఇక అయిపోయింది బ్రో, రాజీనామా చేయండి సార్’ ‘మమ్మల్ని తొలగించవద్దు, మా మాట వినండి’ వంటి నినాదాలు ఉన్నాయి. ఇతర పోస్టర్లపై ‘నియంతృత్వాన్ని సహించబోము’, ‘ఓట్ల దొంగతనం’, ‘జ్ఞానేష్ కుమార్, గద్దె దిగిపో’ అని రాసి ఉంది. స్వాతంత్ర్య సమరయోధులు భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్‌ల చిత్రాలతో పాటు, ‘ప్రజాస్వామ్య మహా దొంగతనం’ అనే నినాదంతో ఉన్న పోస్టర్‌ను కూడా ప్రదర్శించారు.

**‘సర్’ రద్దు చేయాలి : ప్రకాష్ రాజ్**

‘సర్’ రద్దు చేయాలని నటుడు, సామాజిక కార్యకర్త ప్రకాష్ రాజ్ డిమాండ్ చేశారు. ఈ ప్రక్రియ ద్వారా ఓట్ల తొలగింపు మాత్రమే కాకుండా పౌరుల గౌరవం, హక్కులపై దాడిగా ఆయన అభివర్ణించారు. సిఇసి జ్ఞానేస్ కుమార్ ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా ఆదేశాల మేరకు వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. రాజకీయ నాయకులు ప్రతి ఐదేళ్లకోసారి తమ ఆశీర్వాదాలు, ఓట్ల కోసం వస్తారని, కానీ ఇప్పుడు ప్రజలు తమ ఓట్లను తిరిగి పొందేందుకు పోరాడాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. ‘మన ఓట్లను తొలగించడానికి వారు ఎవరు? ఇది తీవ్రమైన తప్పు,’ అని ఆరోపిస్తూ ‘ఓట్ చోర్, గద్దీ చోర్’ అంటూ నినాదాలు చేశారు. గిరిజనులు, పేదలు, ముస్లింలు, ఇతర మైనారిటీల పేర్లను ఓటర్ల జాబితా నుండి తొలగించారని ఆయన ఆరోపించారు. సర్‌కు వ్యతిరేకమైన ఈ ఉద్యమం ఏ ఒక్క రాజకీయ పార్టీకి చెందినది కాదని, తాము ఈ దేశ పౌరులం అని ప్రకాష్ రాజ్ స్పష్టం చేశారు. సర్ కారణంగా ఓట్లు కోల్పోయిన లేదా ఇబ్బందులు పడిన ప్రజలను కలుసుకోవడానికి కార్యకర్తలు కర్ణాటక అంతటా పర్యటించారని ఆ నటుడు తెలిపారు.ఆందోళనకారులు శాంతియుతంగా ఉండాలని, బారికేడ్లను ధ్వంసం చేయవద్దని కోరారు. ఈ ప్రక్రియ వల్ల ప్రభావితమైన వారి మాటలను వినాలని వారికి సూచించారు.

**ఇసికి జవాబుదారీతనం లేదు : ధృవ్ రాఠీ**

‘సర్’ విషయంలో ఎన్నికల సంఘానికి పారదర్శకత, జవాబుదారీతనం అస్సలు లేవని యూట్యూబర్ ధృవ్ రాఠీ విమర్శించారు. తాను ఒక సాధారణ పౌరుడిగా ఈ ఆందోళనలో పాల్గొన్నానని చెప్పారు. తన ఉనికి ప్రభుత్వ మార్పును తీసుకురావడానికేనన్న ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. రాజకీయ అనుబంధాలతో సంబంధం లేకుండా ‘ఓటు చోరీ’ అనేది ప్రతి పౌరుడికి సంబంధించిన అంశమని ఆ యూట్యూబర్ ఆరోపించారు. ‘మీరు బిజెపికి ఓటు వేసినా, కాంగ్రెస్‌కు ఓటు వేసినా లేదా మరే ఇతర పార్టీకి మద్దతు ఇచ్చినా సరే, ఇది దేశంలోని ప్రతి పౌరుడికి సంబంధించిన సమస్య’ అని ఆయన అన్నారు. ‘ఈ దేశంలోని ప్రతి పౌరుడికి ఓటు హక్కు ఉండాలని మీరు నమ్మితే, మీరు కూడా మా పోరాటానికి మద్దతు ఇవ్వాలి. వచ్చి ఈ నిరసనలో పాల్గొనాలి’ అని ఆయన పిలుపునిచ్చారు.

**తాము బతికే ఉన్నామనే నిరూపించుకునే పరిస్థితి : అభిజీత్ దీప్కే**

బిజెపిని వ్యతిరేకించే వారి ఓటు హక్కును హరించడానికే ఎస్‌ఐఆర్ కింద ఓటర్ల తొలగింపు జరుగుతోందని, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఇసి ప్రజాస్వామ్యాన్ని పలుచన చేస్తున్నాయని అభిజీత్ దీప్కే ఆరోపించారు. ఓటర్ల జాబితా నుండి తమ పేర్లు తొలగించబడ్డాయని ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులు తాము బతికే ఉన్నామని నిరూపించుకోవడానికే ఈ కార్యక్రమానికి హాజరయ్యారని దీప్కే అన్నారు. ఓట్లను తొలగించి, దొంగిలించడం ద్వారా నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయ్యారు అని ఆయన ఆరోపించారు. ‘చనిపోయారని ప్రకటించిన ప్రజలు ఇక్కడ సజీవంగా నిలబడి ఉన్నారు. కాబట్టి ఇక్కడ జరిగిన మరణం ఈ వ్యక్తులది కాదు’ అని అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ భావజాలం సమ్మిళిత భారతదేశాన్ని గానీ, బి.ఆర్. అంబేద్కర్ లేదా పెరియార్ల సిద్ధాంతాలను గానీ విశ్వసించదని, దానికి బదులుగా నాథూరాం గాడ్సేను ఆదర్శంగా తీసుకుంటుందని ఆయన విమర్శించారు. ‘మన ప్రజాస్వామ్యాన్ని, దేశాన్ని కాపాడుకోవడానికి మనం ఆ భావజాలానికి వ్యతిరేకంగా పోరాడాలి’ అని ఆయన అన్నారు. మహాత్మా గాంధీని భారతదేశ 'ఆత్మ'గా, అంబేద్కర్‌ను ‘వెన్నెముక’గా,జవహర్‌లాల్ నెహ్రూను ‘మేధస్సు’గా అభివర్ణిస్తూ, ఈ ముగ్గురు నాయకులు దేశ పునాదిని నిర్మించారని దీప్కే పేర్కొన్నారు.

## ‘సర్’పై ఆగ్రహ జ్వాలలు (మూడవ పేజీ తరువాయి)

చలో లోక్‌భవన్ కార్యక్రమం నిర్వహించాయి. ఈ సందర్భంగా అన్ని పార్టీల శ్రేణులు కేంద్ర ప్రభుత్వానికి, భారత ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్‌కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీగా ముందుకు సాగారు. అప్పటికే లోక్ భవన్ పరిసర ప్రాంతంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేసిన పోలీసులు బారికేడ్లతో ఆందోళనకారులను ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. దీంతో ఆందోళనకారులు బారికేడ్లను తోసుకుని ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే పోలీసులు ఏర్పాటు చేసిన మూడంచెల భద్రతను దాటి ముందుకు వచ్చిన వివిధ పార్టీల నాయకులను, కార్యకర్తలను ఎక్కడికక్కడ అడ్డుకోవడంతో కొద్దిసేపు తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. దీంతో పోలీసులు టిపిసిసి అధ్యక్షుడు బి.మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రులు డి.శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట రెడ్డి, జూపల్లి కృష్ణారావు, జి.వివేక్ వెంకట్ స్వామి, మహ్మద్ అజారుద్దీన్, సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటి.నరసింహా, కార్యదర్శివర్గ సభ్యురాలు పశ్య పద్మ, సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సిపిఐ(ఎం) రాష్ట్రకార్యదర్శి జాన్‌వెస్లీ, టిజెఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం.కోదండరామ్‌లతో పాటు అన్ని పార్టీల నాయకులను కార్యకర్తలను అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి వివిధ పోలీసు స్టేషన్లకు తరలించారు. ఈ నిరసన ర్యాలీలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్.బోస్, కార్యవర్గ సభ్యులు ఎస్.ఛాయాదేవి, ఆర్.అంజయ్యనాయక్, కౌన్సిల్ సభ్యులు బి.వెంకటేశం, పానుగంటి పర్వతాలు, సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి బి.స్టాలిన్, సహాయ కార్యదర్శి కమతం యాదగిరి, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కార్యదర్శి ఈ.ఉమామహేశ్, సిపిఐ సీనియర్ నాయకురాలు టి.ప్రేంపావని, పైమిదా బేగం, బాలయ్య యాదవ్, ఎఐవైఎఫ్ జాతీయ నాయకులు వలీ ఉల్లా ఖాద్రీ, కె.ధర్మేంద్ర, రాష్ట్ర అధ్యక్షుడు ఎం.శ్రీమాన్, ఉపాధ్యక్షులు టి.సత్యప్రసాద్, ప్రధాన కార్యదర్శి నేర్లకంటి శ్రీకాంత్, ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షుడు కె.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహ్మాతో పాటు సిపిఐ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎఐసిసి సెక్రటరీ సచిన్ సావంత్‌తో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొషన్ల చైర్మన్‌లు కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, ఎం.డి.అబ్బాస్, జ్యోతి, టి.సాగర్, సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, వి.కృష్ణ, వి.ప్రభాకర్, ఎం. హన్మేష్, బి.రామకృష్ణ, ఎస్.ఎల్.పద్మ, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు కె.గోవర్థన్, ఝాన్సీ, ఎస్‌యుసిఐ రాష్ట్ర కార్యదర్శి సి.హెచ్.మురహరి, భరత్, టిజెఎస్ రాష్ట్ర నాయకులు భైరీ రమేశ్, సర్దార్ వినోద్, ఆశప్ప, నర్సన్న, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాస్వామ్యంపై దాడి : కూనంనేని సాంబశివరావు**

రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించాల్సిన భారత ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ బిజెపికి వతాస్తు పలుకుతూ ఆ పార్టీకి వ్యతిరేకంగా ఉన్న ఓట్లను తొలగించడం ప్రజాస్వామ్యంపై దాడి చేయడమేనని కూనంనేని సాంబశివరావు విమర్శించారు. మనిషి ఒక్కసారి తప్పు చేస్తేనే ఉరిశిక్ష విధిస్తారని, 13 కోట్ల మంది ఓటర్లను అక్రమంగా తొలగించిన ప్రధాని మోదీ, హోంశాఖ మంత్రి అమిత్‌షా, ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను మరీ ఎన్ని కోట్ల సార్లు ఉరి తీయాలని ప్రశ్నించారు. ఓటు చోరీ, ఎస్‌ఐఆర్‌కు వ్యతిరేకంగా కమ్యూనిస్టు నాయకుడి తరహాలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఉద్యమిస్తున్నారని అభినందించారు. ఓటు హక్కును పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజాస్వామ్య శక్తులందరిపైనా ఉందన్నారు.

**సిఈసి జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలి: పల్లా వెంకట్‌రెడ్డి**

ఎస్‌ఐఆర్ పేరుతో అర్హులైన ఓటర్లను జాబితా నుంచి తొలగించే ప్రయత్నాలను నిలిపివేయాలని పల్లా వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి ప్రాథమిక హక్కు అని, ఆ హక్కును పరిరక్షించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో అర్హులైన పౌరుల పేర్లు తొలగిస్తే ప్రజాస్వామ్య ప్రక్రియపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల జాబితాల సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని, ఓటర్లకు ముందస్తుగా సమాచారం ఇచ్చి అభ్యంతరాలు, ఫిర్యాదులను స్వీకరించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం వ్యవహరిస్తున్న తీరుపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. దేశంలో ఒకవైపుబిజెపి తన రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా ఎన్నికల వ్యవస్థను ప్రభావితం చేసే ప్రయత్నం చేస్తోందని నెల్లికంటి సత్యం విమర్శించారు. ఇందులో భాగంగానే ఎస్‌ఐఆర్ పేరుతో ఓటర్ల జాబితాల్లో మార్పులు చేస్తున్నారనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని తెలిపారు. ఇటి.నరసింహా మాట్లాడుతూ ఎన్నికల సంఘం తీరుపై రాజకీయ పార్టీలు, ప్రజాస్వామ్య శక్తులు వ్యక్తం చేస్తున్న అభ్యంతరాలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే పరిగణలోకి తీసుకుని సిఇసి జ్ఞానేశ్‌కు మార్‌తో రాజీనామా చేయాలని, లేకుంటే ఆయనను తొలగించాలని డిమాండ్ చేశారు.

**ఓటు హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన హక్కు : మహేశ్ కుమార్ గౌడ్**

ఎన్నికల సంఘం స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సి ఉండగా కేంద్రంలోని బిజెపి నాయకత్వం, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చెప్పినట్లు వ్యవహరిస్తోందని మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. దేశవ్యాప్తంగా సుమారు 13 కోట్ల ఓట్లను తొలగించి బిజెపికి రాజకీయంగా లబ్ధి చేకూర్చే కుట్ర జరుగుతోందన్నారు. ఓటర్ల జాబితాల నుంచి అర్హులైన పౌరుల పేర్లను తొలగించడం రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును హరించడమేనని పేర్కొన్నారు.

**ఓట్ల తొలగింపును అడ్డుకుంటాం : జాన్‌వెస్లీ**

జాన్ వెస్లీ మాట్లాడుతూ. ఎస్‌ఐఆర్ పేరుతో ఓట్ల తొలగింపును అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ఓటర్ల జాబితాలో తొలగించిన అర్హులైన ప్రతి ఓటును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో ఓటు హక్కు కీలకమని, ఓటర్ల హక్కులకు భంగం కలిగించే చర్యలను వ్యతిరేకిస్తూ ఆందోళనలను మరింత విస్తృతం చేస్తామని తెలిపారు.

**ఓటర్ల జాబితా సవరణలో ప్రతి అర్హుడి పేరు ఉండేలా చూడాలి : కోదండరామ్**

ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణలో ప్రతి అర్హుడి పేరు ఉండేలా చూడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు. ఓటు హక్కు పరిరక్షణ, ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతం కోసం రాజకీయ పార్టీలు, ప్రజలు కలిసి నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్‌ఐఆర్ ప్రక్రియపై ఉన్న అనుమానాలను నివృత్తి చేసేలా ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు.

## సంస్కరించాల్సిందే (మూడవ పేజీ తరువాయి)

ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని మహాత్మాగాంధీ సమాధివద్ద ప్రతిపక్ష నాయకులు ప్రార్థనలు చేశారు.అనంతరం శాంతియుత ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ,ఎంపీ ప్రియాంకాగాంధీవాద్రా,వామపక్ష ఎంపీలు,ఇతర ప్రతిపక్ష ఎంపీలు పాల్గొన్నారు. జ్ఞానేశ్ కుమార్ అతి తొందరగా ప్రధాన ఎన్నికల కమిషనర్ పదవికి రాజీనామా చేయడం మంచిదని భారత కమ్యూనిస్టుపార్టీ (సిపిఐ)రాజ్యసభ ఎంపి పి. సందోష్ కుమార్ హెచ్చరిక చేశారు. శుక్రవారం కూడా తాము నిరసన ప్రదర్శనలు కొనసాగిస్తామని సిపిఐ(ఎం) నాయకుడు జాన్ బ్రిట్టాస్ ప్రకటించారు. సిపిఐ(ఎం)నాయకుడువి.శివదాసన్ మాట్లాడుతూ, ప్రతిపక్షాలమధ్య ఐక్యత చెక్కు చెదరలేదన్నారు.జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయకపోతే ఆయనను కాపాడటానికి ప్రయత్నంచేసే యజమానులైన మోదీ,అమిత్ షా కూడా నట్టేట మునిగిపోతారని అన్నారు. ఈ కార్యక్రమం ప్రారంభం కావడానికి ముందుగా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే ఢిల్లీలోని కన్నాట్‌ప్లేస్ ఔటర్ సర్కిల్‌లో ఉన్న మోయెట్స్ రెస్టారెంట్‌లో ప్రతిపక్ష నాయకులకు మధ్యాహ్నవిందు ఏర్పాటు చేశారు.రాజ్‌ఘాట్‌కు వెళ్ళి ప్రార్థనలు చేయాలని,శాంతియుత నిరసన ప్రదర్శన జరపాలని ఈ విందు కార్యక్రమంలోనే నాయకులు నిర్ణయించుకున్నారు. విందు అనంతరం రెస్టారెంట్ వెలుపల నిలిపి ఉంచిన బస్సుల్లో కూర్చుని రాజ్‌ఘాట్‌కు వెళ్ళారు. ఈ బస్సుల వెనకే భారీ సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు సెంట్రల్ ఢిల్లీ నుండి బయలుదేరి కొద్ది కి.మీ దూరంలో ఉన్న రాజ్‌ఘాట్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ మీడియాతో మాట్లాడుతూ,ఎన్నికల సంఘం కార్యాలయం సమీపంలో మంగళవారం మొదటిరోజు సుమారు 300 మందిఎంపీలు శాంతియుతంగా బైఠాయించి నిరసన తెలియజేయాలని భావించామని, కానీ పోలీసులు అడ్డుకున్నారని,రెండోరోజు జంతర్ మంతర్ వద్ద నిరసన ప్రదర్శన చేయాలని భావిస్తే అప్పుడు కూడా పోలీసులు భారీ భద్రతావలయం ఏర్పాటుచేసి అడ్డుకున్నారని,అత్యున్నత చట్టసభ సభ్యులను కొట్టారని చెప్పారు.‘‘మోదీ, అమిత్ షా,మోహన్ భగవత్,జ్ఞానేశ్ కుమార్ నేరపూరిత కుట్ర ద్వారా దేశాన్ని తమ గుప్పెట్లోకి తెచ్చుకున్నారు,రాజ్యాంగాన్ని ధ్వంసం చేశారు,ఈ కుట్రకుగాను వారిని న్యాయస్థానం ముందు నిలబెడతాం,వారికి శిక్ష పడేలా చేస్తాం,ఇదే మేం ఇచ్చే హామీ,దీన్ని మీరు చూస్తారు’’ అని రాహుల్‌గాంధీ అన్నారు. రాజ్‌ఘాట్‌వద్ద జరిగిన నిరసన ప్రదర్శన గురించి మల్లికార్జున ఖర్గే మీడియాతో మాట్లాడుతూ,బిజెపి ప్రభుత్వం మన ఓటు హక్కులను లాగేసుకుందనే విషయాన్ని దేశం ముందు ఉంచాలని ప్రతిపక్షాలు నిర్ణయించుకున్నాయన్నారు. మహాత్మాగాంధీజీ, నెహ్రూజీ, సర్దార్ పటేల్ జీ వంటి గొప్ప నాయకులు మనకోసం సాధించిన స్వేచ్ఛను, హక్కులను బిజెపి ప్రభుత్వం హరించివేసిందని విమర్శించారు. ఖర్గే ఏర్పాటుచేసిన మధ్యాహ్నవిందు కార్యక్రమంలో, నిరసనప్రదర్శనల్లో కాంగ్రెస్ ఎంపీలు, నాయకులు కె.సి.వేణుగోపాల్, జైరామ్‌రమేశ్, వివేక్‌తంఖా, మానిక్కం టాగోర్, జోథిమణి, రాజీవ్‌శుక్లా, దీపేందర్ హూడా, సిపిఐ ఎంపి సందోష్ కుమార్, సిపిఐ(ఎం) ఎంపి జాన్ బ్రిట్టాస్,టిఎంసి నాయకులు అభిషేక్ బెనర్జీ,మేనకా గురుస్వామి, సాకేత్ గోఖలే, సమిరుల ఇస్లామ్, సమాజ్‌వాదీపార్టీకి చెందిన రాజీవ్ రాయ్,మోహిబుల్లా, ఆర్‌జెడికి చెందిన సుధాకర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విండీస్‌తో రెండో టి–20

వెస్టిండీస్‌తో ఐదు టి–20ల సిరీస్‌లో శుభారంభం చేసిన టీమిండియా మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైంది. రాంచీ వేదికగా శుక్రవారం జరిగే రెండో టి–20లో విండీస్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. ఏకపక్షంగా సాగిన తొలి టి–20లో 8 వికెట్ల తేడాతో భారీ విజయాన్ని అందుకున్న టీమిండియా.. అదే జోరులో రెండోమ్యాచ్ గెలవాలనిభావిస్తోంది. మరోవైపు తొలి మ్యాచ్ తప్పిదాల నుంచి పాఠాలు నేర్చుకొని రెండో టి–20లో సత్తా చాటాలని విండీస్ ఉవ్విళ్లూరుతోంది. దాంతో మహేంద్రసింగ్ ధోనీ ఇలాకాలో జరిగే ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.



**వైభవ్‌కు అవకాశం దక్కేనా..?** రెండో టి–20లో టీమిండియా కాంబినేషన్‌లో మార్పులు జరిగే అవకాశం ఉంది. నాలుగు టి–20ల్లో విఫలమైన సంజూ శాంసన్‌ను తుది జట్టు నుంచి తప్పించి ఫామ్‌లో ఉన్న వైభవ్ సూర్యవంశీని ఓపెనర్‌గా ఆడించవచ్చు. ఒకవేళ సంజూకు మరో అవకాశం ఇవ్వాలనుకుంటే మాత్రం వైభవ్ సూర్యవంశీ బెంచ్‌కే పరిమితమవుతాడు. ఆసియా గేమ్స్ 2026లో వైభవ్ సూర్యవంశీ ఓపెనర్‌గా ఆకట్టుకున్నాడు. కానీ వరల్డ్‌కప్ గెలిపించిన ఓపెనింగ్ కాంబినేషన్‌ను విడదీయలేమని, వైభవ్ వేచిచూడాల్సిందేనని హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ సిరీస్ ప్రారంభానికి ముందు తెలిపాడు. ఈ విషయాన్ని వైభవ్‌కు కూడా తెలియజేసినట్లు చెప్పాడు.

**ప్రిన్స్ యాదవ్‌కు చోటు..?** ఓపెనింగ్ జోడీ మినహా మిగతా కాంబినేషన్‌లో పెద్దగా మార్పులు జరిగే అవకాశం లేదు. అయితే తొలి టి–20లో ధారళంగా పరుగులిచ్చుకున్న మయాంక్ యాదవ్‌ను తప్పించాలనుకుంటే మాత్రం ప్రిన్స్ యాదవ్‌కు చోటు దక్కుతుంది. లేదంటే అతనికి మరోసారి నిరాశే ఎదురవ్వనుంది. నమన్ ధీర్, అక్షర్ పటేల్, కుల్దీప్‌యాదవ్ స్పిన్‌బాధ్యతలు పంచుకోనున్నారు. ఈ ముగ్గురు తొలి మ్యాచ్‌లో సత్తా చాటారు. అరంగేట్ర మ్యాచ్‌లో నమన్ ధీర్ 3 వికెట్లతో ఆకట్టుకున్నాడు. దాంతో రవి బిష్ణోయ్ బెంచ్‌కె పరిమితం కానున్నాడు. ప్రధాన పేసర్ అర్షదీప్ సింగ్ ఆడనున్నాడు. ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్, శివమ్ దూబే, తిలక్ వర్మ, నమన్ ధీర్, అక్షర్ పటేల్ మిడిలారర్‌లో ఆడనున్నారు. అభిషేక్‌శర్మతో కలిసి వైభవ్, సంజూలో ఒకరు ఓపెనింగ్ చేయనున్నారు. ఈ మ్యాచ్‌లో కూడా నితీష్ కుమార్ రెడ్డి బెంచ్‌కె పరిమితం కానున్నాడు

**వెస్టిండీస్‌తో రెండో టి–20కి భారత తుది జట్టు(అంచనా)...**వైభవ్ సూర్యవంశీ/సంజూ శాంసన్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్(కెప్టెన్), తిలక్ వర్మ(వైస్ కెప్టెన్), శివమ్ దూబే, నమన్ ధీర్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, అర్షదీప్‌సింగ్,మయాంక్‌యాదవ్/ప్రిన్స్ యాదవ్.

**వెస్టిండీస్‌తో టి–20 సిరీస్‌కు భారత జట్టు...**
వైభవ్ సూర్యవంశీ, సంజూ శాంసన్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్(కెప్టెన్), తిలక్ వర్మ(వైస్ కెప్టెన్), శివమ్ దూబే, నమన్ ధీర్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, అర్షదీప్ సింగ్,, మయాంక్ యాదవ్, ప్రిన్స్ యాదవ్, రవి బిష్ణోయ్, నితీష్ కుమార్‌రెడ్డి.

# టాప్ ఆర్డర్‌లో ఆడటమే ఇష్టం : తిలక్ వర్మ

తాను టాప్ ఆర్డర్‌లో ఆడేందుకే ఇష్టపడుతానని టీమిండియా టి–20 వైస్ కెప్టెన్ తిలక్ వర్మ తెలిపాడు. మూడో స్థానం తన ఫేవరేట్ అని చెప్పుకొచ్చాడు. టాప్ ఆర్డర్ బ్యాటర్ లోయఆర్డర్‌లో ఆడటం చాలా కష్టమని అభిప్రాయపడ్డాడు. జట్టు కోసం తప్పదంటే.. లోయఆర్డర్‌లో రాణించేందుకు మరింత శ్రమిస్తానని తిలక్ వర్మ వెల్లడించాడు. ఆసియా గేమ్స్ 2026లో పాకిస్థాన్‌తో జరిగిన ఫైనల్లో తిలక్ వర్మ అద్భుతమైన హాఫ్ సెంచరీతో సత్తాచాటాడు. చిన్నప్పుడు నేను ఓపెనర్. ఇప్పుడు మళ్లీ ఓపెనర్‌గా ఆడమంటే రెడీ. నాకు ఫస్ట్ డౌన్ లో ఆడటమంటే చాలాఇష్టం. టాప్ ఆర్డర్‌లో మార్పులు చేసుకోవడం సులువే. పెద్ద తేడా ఏంఉండదు. నాలుగోస్థానం వరకు ఎలాంటి ఇబ్బంది లేదు. కానీ టాప్ ఆర్డర్ బ్యాటర్.. 6 లేదా 7వ స్థానంలో బ్యాటింగ్ చేయాలంటేనే కష్టమవుతుంది. జట్టుకు అవసరమై.. మరో ఆప్షన్ లేదంటే అక్కడే ఆడుతా. అందుకోసం నేనుబాగా కష్టపడుతా. లోయ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేసేటప్పటికి బంతి పాతబడిపోతుంది. బౌలర్లుకూడా యార్కర్లు, స్లోయర్లతో వైవిధ్యమైన బంతులు వేస్తారు. నేను మానసికంగా అందుకు సిద్ధమవుతా. ఒక్క మ్యాచ్‌లో బాగా ఆడితే చాలు ఆత్మవిశ్వాసం రెట్టింపు అవుతుంది.'అని తిలక్ వర్మ తెలిపాడు.



**రోహిత్ కెప్టెన్సీ నన్ను మార్చేసింది..**సారథ్య లక్షణాలను అందుకోవడంలో రోహిత్, విరాట్ పరోక్షంగా సాయపడ్డారని తిలక్ వర్మ చెప్పుకొచ్చాడు. అయితే రోహిత్‌శర్మ కెప్టెన్సీ తనను పూర్తిగా మార్చేసిందని వెల్లడించాడు. 'నేను కోహ్లీ భాయ్ సారథ్యంలో ఆడలేదు. రోహిత్‌భాయ్ నాయకత్వంలోనే ఎక్కువగా ఆడా. అతని సారథ్యాన్ని దగ్గరగా చూశా. ఎన్నో విషయాలను నేర్చుకున్నా. మైదానంలో రోహిత్ నిబద్ధత అద్భుతం. ఆ సమయంలో రోహిత్ భాయ్‌తో నేను ఎక్కువ మాట్లాడేవాడిని కాదు. కానీ మ్యాచ్ ముగిసిన తర్వాత చాలా విషయాలపై చర్చించేవాడిని. రోహిత్, కోహ్లీ జట్టులో ఉన్నప్పుడు నేను ఎక్కువగా డగౌట్‌కే పరిమితమయ్యాను. బెంచ్‌పై కూర్చొని వారి ఆటను గమనించేవాడిని. కెప్టెన్‌గా రోహిత్ బౌలర్లను ఎలా మారుస్తున్నాడు? అనేది నిశితంగా పరిశీలించేవాడిని. 'అని తిలక్ వర్మ చెప్పుకొచ్చాడు.

ఇటీవల జరిగిన ఆసియా, కామన్వెల్త్ క్రీడల్లో పతకాలు సాధించిన భారత మహిళా క్రీడాకారిణుల గౌరవార్థం రెండు బ్రోచర్లను కేరళంకు చెందిన ప్రముఖ క్రీడా చరిత్రకారుడు డా. వశిష్ఠ్ రూపొందించారు. ఆసియా క్రీడల్లో షూటింగ్ విభాగంలో రెండు రజత పతకాలు సాధించిన విదర్శ వినోద్ ఈ బ్రోచర్లను విడుదల చేశారు. ఈ బ్రోచర్లలో కామన్వెల్త్, ఆసియా క్రీడల్లో పతకాలు సాధించిన భారత మహిళా క్రీడాకారిణుల ఫొటోలు, వారి వివరాలను పొందుపరిచారు. 'జాతీయ సమైక్యత కోసం క్రీడలు' సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్దేశంతో ఈ బ్రోచర్లను రూపొందించినట్టు వశిష్ఠ్ తెలిపారు.



## పోటీ కోసం జికె

(యుపిఎస్‌సి, గ్రూప్స్‌కు సిద్ధమవుతున్న వారికోసం)



## సైన్స్ అండ్ టెక్నాలజీ
## భౌతిక శాస్త్రం
## రసాయన శాస్త్రం

- బలానికి ఎస్ఐ ప్రమాణం ఏమిటి?
  న్యూటన్.

(ఎస్ఐ అనేది అంతర్జాతీయ ప్రమాణాల కొలతల వ్యవస్థ. ప్రపంచవ్యాప్తంగా భౌతిక పరిమాణాలను ఒకే ప్రమాణంలో కొలవడానికి ఉపయోగించే వ్యవస్థను ఎస్ఐ యూనిట్స్ అంటారు. ఎస్ఐ యొక్క 7 ప్రాథమిక ప్రమాణాలుగా పొడవు /మీటర్ (metre/ m), ద్రవ్యరాశి/ కిలోగ్రామ్ (kilogram/ kg), సమయం/ సెకను (second/ s), విద్యుత్ ప్రవాహం అంపియర్ (ampere/ A), ఉష్ణోగ్రత/ కెల్విన్ (kelvin/ K), పదార్థ పరిమాణం/ మోల్ (mole/ mol), కాంతి తీవ్రత/ కాండెలా (candela/ cd). అదే విధంగా యుపిఎస్‌సి వంటి పోటీ పరీక్షల కోసం బలం (Force) ఎస్ఐ యూనిట్ యొక్క న్యూటన్ (N), శక్తి (Energy) యొక్క ఎస్ఐయూనిట్ జౌల్ (J), పీడనం (Pressure) యొక్క ఎస్ఐ యూనిట్ పాస్కల్ (Pa) వంటి పదాలను గుర్తుంచుకోవడం అత్యవసరం).

- శక్తికి ఎస్ఐ ప్రమాణం ఏమిటి?
  జౌల్.
- విద్యుత్ ప్రవాహానికి ఎస్ఐప్రమాణం ఏమిటి?
  అంపియర్.
- విద్యుత్ నిరోధానికి ఎస్ఐప్రమాణం ఏమిటి?
  ఓమ్ (Ohm).
- కాంతి శూన్యంలో సుమారు ఎంత వేగంతో ప్రయాణిస్తుంది?
  సెకనుకు సుమారు 3 స 10x మీటర్లు.
- శబ్దం శూన్యంలో ప్రయాణించగలదా?
  లేదు. శబ్దానికి భౌతిక మాధ్యమం అవసరం.
- న్యూటన్ మొదటి గమన నియమాన్ని ఏమంటారు?
  : జడత్వ నియమం.
- గురుత్వాకర్షణ నియమాన్ని ప్రతిపాదించిన శాస్త్రవేత్త ఎవరు?
  సర్ ఐజాక్ న్యూటన్.
- భూమిపై గురుత్వ త్వరణం సుమారుగా ఎంత?
  సెకనుకు 9.8 స్క్వేర్ మీటర్లు
- వాహనాల వెనుక దృశ్య అద్దాలుగా సాధారణంగా ఏ అద్దాలను ఉపయోగిస్తారు?
  కుంభాకార అద్దాలు.
- సూర్యకాంతి ఏ రకమైన తరంగం?
  విద్యుదయస్కాంత తరంగం.
- మన కంటిలో కాంతిని గ్రహించే ప్రధాన పొర ఏది?
  రెటినా.
- ఇంద్రధనస్సు ఏర్పడటానికి ప్రధాన కారణాలు ఏమిటి?
  కాంతి వక్రీభవనం, ప్రతిఫలనం మరియు విక్షేపణ.
- ఉష్ణోగ్రత కొలిచే పరికరం ఏమిటి?
  థర్మామీటర్.
- పీడనానికి ఎస్ఐప్రమాణం ఏమిటి?
  పాస్కల్.
- వాతావరణ పీడనాన్ని కొలిచే పరికరం ఏది?
  బారోమీటర్.
- విద్యుత్ శక్తిని యాంత్రిక శక్తిగా మార్చే పరికరం ఏది?
  ఎలక్ట్రిక్ మోటార్.
- యాంత్రిక శక్తిని విద్యుత్ శక్తిగా మార్చే పరికరం ఏది?
  జనరేటర్.
- సూర్యునిలో శక్తి ప్రధానంగా ఏ ప్రక్రియ ద్వారా ఉత్పత్తి అవుతుంది?
  అణు సంయోగం (న్యూక్లియర్ ఫ్యూజన్).
- విద్యుత్‌ను ప్రసారం చేసేటప్పుడు అధిక వోల్టేజ్‌ను ఎందుకు ఉపయోగిస్తారు?
  ప్రసారంలో శక్తి నష్టాన్ని తగ్గించడానికి.
- నీటి రసాయన సూత్రం ఏమిటి?
  హెచ్2ఒ.
- సాధారణ ఉప్పు రసాయన సూత్రం ఏమిటి?
  ఎన్ఎసిఎల్.
- కార్బన్ డయాక్సైడ్ సూత్రం ఏమిటి?
  సిఒ2.
- ఆక్సిజన్ పరమాణు సంఖ్య ఎంత?
  8.
- హైడ్రోజన్ పరమాణు సంఖ్య ఎంత?
  1.
- బంగారం రసాయన సంకేతం ఏమిటి?
  ఎయు (Au).
- వెండి రసాయన సంకేతం ఏమిటి?
  ఎజి (Ag).
- ఇనుము రసాయన సంకేతం ఏమిటి?
  ఎఫ్ఇ (Fe).
- పిహెచ్ (pH) విలువ 7 ఉన్న ద్రావణాన్ని ఏమంటారు?
  తటస్థ ద్రావణం.
- ఆమ్లాలకు సాధారణంగా పిహెచ్ (pH) విలువ ఎలా ఉంటుంది?
  7 కంటే తక్కువ.
- క్షారాలకు సాధారణంగా పిహెచ్ (pH) విలువ ఎలా ఉంటుంది?
  7 కంటే ఎక్కువ.
- వజ్రం మరియు గ్రాఫైట్ దేనికి రూపాంతరాలు?
  కార్బన్ లేదా కర్బనానికి.
- వాతావరణంలో అత్యధికంగా ఉన్న వాయువు ఏది?
  నైట్రోజన్.
- ఓజోన్ రసాయన సూత్రం ఏమిటి?
  ఒ (O).
- ఎల్‌పిజిలో ప్రధానంగా ఉండే వాయువులు ఏవి?
  ప్రొపేన్ మరియు బ్యూటేన్.
- సిఎన్‌జిలో ప్రధానమైన వాయువు ఏది?
  మిథేన్.
- ఇనుముకు తుప్పు పట్టడానికి ప్రధానంగా ఏవి అవసరం?
  ఆక్సిజన్ మరియు తేమ.
- బ్లీచింగ్ పౌడర్లో ప్రధాన క్రియాశీల పదార్థం ఏది?
  కాల్షియం హైపోక్లోరైట్.
- ఆవర్తన పట్టికను అభివృద్ధి చేసిన శాస్త్రవేత్త ఎవరు?
  దిమిత్రి మెండలీవ్.
- బేకింగ్ సోడా రసాయన నామం ఏమిటి?
  సోడియం బైకార్బోనేట్.




# జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాల్సిందే

నినదించిన
ఇండియా కూటమి నేతలు

**ప్రజాపక్షం/ఖమ్మం :** ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాల్సిందేనని ఇండియా కూటమి నేతలు నినదించాయి. జ్ఞానేశ్‌కుమార్ రాజీనామాను డిమాండ్ చేస్తూ గురువారం ఖమ్మంలో భారీర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ఉద్దేశించి సిపిఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు మాట్లాడుతూ జ్ఞానేశ్‌కుమార్ ఎన్నికల అధికారిలా కాకుండా బిజెపి కార్యకర్తలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఆయన నిర్వహించిన ఎన్నికల అన్నింటికి సంబంధించి పూర్తిస్థాయిలో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కోట్లాది మంది ఓట్లను తొలగించడం ద్వారా ప్రజాస్వామ్య అస్థిత్వాన్ని ప్రశ్నార్థకంగా మార్చారని బాగం ఆరోపించారు. ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణగౌడ్, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, న్యూడెమోక్రసీ నాయకులు ఆవునూరి మధు, ప్రత్యామ్నాయ పౌర సమాజం బాధ్యులు గోపగాని శంకర్‌రావు ప్రసంగించగా సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు, ఎస్‌కె.జానిమియా, ఏపూరి లతాదేవి, సిద్దినేని కర్ణకుమార్, కాంగ్రెస్ నాయకులు పోట్ల నాగేశ్వరరావు, కొండబాల కోటేశ్వరరావు, రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, తుంబూరు దయాకర్‌రెడ్డి, తుమ్మల యుగంధర్, కట్ల రంగారావు, సిపిఎం నాయకులు కళ్యాణం వెంకటేశ్వరరావు, వై.విక్రం, యర్రా శ్రీనివాస్, మాస్‌లైన్ నాయకులు ఆవుల అశోక్, జన సమితి నాయకులు గోపగాని శంకర్‌రావు, కాంగ్రెస్ నాయకురాలు దొబ్బల సౌజన్య, బచ్చలకూరి నాగరాజు, బాలాజీ నాయక్, సిసిఎ బాధ్యులు కాకి భాస్కర్, విజయ్ పాల్గొన్నారు.





## సర్ ప్రక్రియ వెనుక దాగున్న కుట్రను బహిర్గతం చేయాలి : సాబీర్ పాషా

**భద్రాద్రి కొత్తగూడెం :** ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్వీర్యం చేసే పాలకుల అణచివేత చర్యలను ప్రజాతంత్ర శక్తులు ఐక్యంగా తిప్పికొట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా పిలుపునిచ్చారు. సర్ ప్రక్రియను తక్షణమే నిలుపుదల చేయాలని, ఎన్నికల కమీషన్ జ్ఞానేష్ కుమార్‌ను భర్తరఫ్ చేయాలని అక్రమంగా తొలగించిన ఓట్లను పునరుద్దరించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ సిపిఎం, కాంగ్రెస్, న్యూడెమోక్రసీ మాస్‌లైన్, జన సమితి పార్టీల ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలో ప్రజాస్వామ్య పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు. అనంతరం రైల్వే స్టేషన్ సెంటర్లో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ర్యాలీలో జిల్లాకాంగ్రెస్ అధ్యక్షురాలు తోట లక్ష్మి ప్రసన్న, సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, మేయర్ మూడ్ గణేష్, మాస్‌లైన్, జనసమితి నాయకులు కెచ్చల రంగారెడ్డి గౌని నాగేశ్వరరావు, కవిత, దేవదానం, నాయకులు నాగసీతారాములు, కల్లూరి వెంకటేశ్వర్రావు, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళీ, కమటం వెంకటేశ్వరరావు, జీ వీరస్వామి, ఉప్పుశెట్టి రాహుల్, ఎస్‌కే ఫహీమ్, ఏజే రమేష్, ముద్దా బిక్షం, తుపాకుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బిజెపి

**భూపాలపల్లి :** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఓటర్ల సవరణ సర్ పేరుతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా వ్యవహరిస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. భూపాలపల్లి పట్టణంలోని హనుమాన్ టెంపుల్ నుంచి అంబేద్కర్ చౌక్ వరకు కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, సిపిఐ(ఎంఎల్), టిజెఎస్ తదితర ఇండియా కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మోటపలుకుల రమేష్, పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్, నాయకులు శ్రీకాంత్, పవన్, రాజేందర్, మునికుంట్ల రాజేందర్, జోసఫ్, సిపిఎం నాయకులు గుర్రం దేవేందర్, సిపిఐ (ఎంఎల్) జిల్లా కార్యదర్శి మల్లేష్, అయిత ప్రకాశ్‌రెడ్డి, దాట్ల శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ కొమురయ్య, వైస్‌చైర్మన్ అంబాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఇయు కూటమి గెలుపుతోనే విలీనం సాధ్యం

సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు
చాడ వెంకట్‌రెడ్డి

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** ఇయు కూటమి గెలుపుతోనే విలీనం సాధ్యమని, ఆర్‌టిసి ఎన్నికల్లో ఎంప్లాయిస్ యూనియన్ భారీ మెజారిటీతో గెలిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం గోదావరిఖని ఆర్‌టిసి డిపో వద్ద ఎఐటియుసి ఆధ్వర్యంలో ఎంప్లాయీస్ యూనియన్, టిఎంయు, ఎన్‌ఎంయుల కూటమి నాయకులతో కలిసి చాడ మాట్లాడుతూ కాంగ్రెస్ కుతంత్రాలను కార్మిక వర్గం తిప్పి కొట్టాలని కోరారు. ఆర్‌టిసి సంస్థ పరిరక్షణ, విలీనం, కార్మికులకు ఉద్యోగ భద్రత ఎంప్లాయిస్ యూనియన్‌తోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేన శంకర్, జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, నగర కార్యదర్శి కె.కనకరాజ్, సిపిఐ ఫ్లోర్ లీడర్ మార్కాపురి సూర్య, నాయకులు గోశిక మోహన్, గౌతమ్ గోవర్ధన్, ఎఐటియుసి నాయకులు మద్దిఎల్లయ్య, అబ్దుల్ కరీం, శనిగరపు చంద్రశేఖర్, కొమ్ము కొమురయ్య, రేణికుంట్ల ప్రీతం, తాళ్ల పెల్లి లక్ష్మణ్, తాళ్లపల్లి మల్లయ్య, కోడం స్వామి, చాతర్ల బాబు, గుడికందుల శ్రీనివాస్, టిఆర్.రెడ్డి, వంగర శ్రీనివాస్, మాతంగి తిరుపతి, యాసర్ల తిరుమల, అసాల రమా, గొడిసెల నంబయ్య, షేక్ మసూద్, ఇ.శ్రీనివాస్, ఎస్ఎన్.చారి, డి.వెంకటేష్, ఈదునూరి రమేష్, కోడి రాకేష్ బాబు, బేతి అనిల్ కుమార్, డి.వెంకటేష్, పి.ఆంజనేయులు, ఎస్ రాములు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



**హనుమకొండ టౌన్ :** ఆర్‌టిసి సంస్థలో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కావాలంటే ఎంప్లాయీస్ యూనియన్ (ఇయు), ఎన్ఎంయు, టిఎంయుల ఐక్య కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఎఐటియుసి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు వేల్పుల సారంగపాణి యాదవ్, ప్రధాన కార్యదర్శి జక్కు రాజుగౌడ్ కోరారు. గురువారం హనుమకొండ జిల్లా ఎఐటియుసి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో నాయకులు బత్తిని సదానందం, ఎన్ఎ.స్టాలిన్, గుంటి రాజేందర్, ఆలకుంట యాకయ్య, ఎదునూరి వెంకట్రాజం తదితరులు పాల్గొన్నారు.

**కోరుట్ల :** ఆర్‌టిసి కార్మికుల సమస్యల పరిష్కారానికి బస్సు–నిచ్చెన గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని సిపిఐ జగిత్యాల జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం, నాయకులు ఎషవేణి గణేష్, రాస టభూమయ్య కార్మికులకు విజ్ఞప్తి చేశారు. గురువారం డిపో ఎదుట జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు బిఆర్.నర్సయ్య, బిఆర్.స్వామి, రామ్మోహన్, మహేందర్, బి.రవి, జలంధర్ తదితర పాల్గొన్నారు.



**తొర్రూరు :** గుర్తింపు ఎన్నికల్లో ఎంప్లాయీస్ యూనియన్ కూటమిని గెలిపించి ఆర్‌టిసి సంస్థను కాపాడాలని కార్మికులకు ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు, ఎంప్లాయీస్ యూనియన్ మహబూబాబాద్ డిపో గౌరవ అధ్యక్షులు బి.అజయ్‌సారథిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం తొర్రూరులో జరిగిన కార్యక్రమంలో అజయ్‌సారథిరెడ్డి మాట్లాడుతూ శుక్రవారం జరిగే గుర్తింపు ఎన్నికల్లో ఎంప్లాయీస్ యూనియన్ కూటమిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు తమ్మెర విశ్వేశ్వర్‌రావు, సిపిఐ తొర్రూరు మండల కార్యదర్శి బందు మహేందర్, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.నవీన్‌కుమార్, మండల అధ్యక్ష, కార్యదర్శులు గణపురం లక్ష్మణ్, పేరబోయిన కిరణ్‌కుమార్, పట్టణ కార్యదర్శి ముద్రబోయిన వెంకన్న, పేరబోయిన క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**జనగామ :** ఆర్‌టిసి ఎన్నికల్లో ఎంప్లాయిస్ యూనియన్‌ను గెలిపించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ కార్మికులు పిలుపునిచ్చారు. గురువారం జనగామలోని ఆర్‌టిసి డిపోలో కార్మికులను కలిసి మద్దతు కోరారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి చొప్పరి సోమయ్య, నాయకులు డాక్టర్ అయిలయ్య, బూరి వెంకటాద్రి, సుదర్శన్, పలువురు డ్రైవర్లు, కండక్టర్లు పాల్గొన్నారు.







### విద్యుత్ ట్రూ-అప్ చార్జీలను

# వెంటనే ఉపసంహరించాలి

సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు



**ప్రజాపక్షం/హనుమకొండ :** రాష్ట్రంలోని సామాన్య, మధ్యతరగతి ప్రజలపై, చిన్న వ్యాపారాలపై రాష్ట్ర ప్రభుత్వం మరోసారి విద్యుత్ భారాన్ని మోపేందుకు సిద్ధమవడం అత్యంత దుర్మార్గం, గర్హనీయం అని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. గురువారం హనుమకొండ బాలసముద్రంలోని జిల్లా కార్యాలయంలో సిపిఐ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ విద్యుత్ నియంత్రణమండలి అనుమతితో నవంబర్ నెల నుంచి విద్యుత్ బిల్లులపై ట్రూ అప్ ఛార్జీల పేరుతో రూ.5,420కోట్లకు పైగా అదనపు వడ్డనకు రంగం సిద్ధం చేయడం ప్రజల నడ్డి విరవడమే అవుతుందని తెలిపారు. గత సంవత్సరాల విద్యుత్ కొనుగోలు వ్యయాలు, ఆదాయ లోటు సాకులతో గృహ, వాణిజ్య వినియోగదారులపై యూనిట్‌కు నవంబర్‌లో 30 పైసలు, డిసెంబర్ నుంచి 50పైసల చొప్పున అదనపు భారం మోపడం సరికాదని, ఇప్పటికే నిత్యావసర సరుకుల ధరలు, గ్యాస్, పెట్రోలు, డీజిల్ ధరలతో అల్లాడిపోతున్న సామాన్యులకు ఈ కరెంట్ ఛార్జీల వాత మరింత భారంగా మారుతుందన్నారు.
ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపే ఈ అదనపు ట్రూ అప్ ఛార్జీల ఉత్తర్వులను ప్రభుత్వం వెంటనే బేషరతుగా ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిస్కంల నిర్వహణ లోపాలు, కొనుగోలు వ్యయాల భారాన్ని ప్రజలపై రుద్దకుండా, ప్రభుత్వమే ఆ బకాయిలను పూర్తిగా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే తీవ్ర ఇబ్బందులు పడుతున్న గృహ వినియోగదారులకు, చిన్నవ్యాపారాలకు విద్యుత్ రంగంలో ఊరటనిచ్చే చర్యలు తీసుకోవాలని కోరారు. ఒకవేళ ప్రభుత్వం ఈ ప్రజావ్యతిరేక నిర్ణయాన్ని వెనక్కితీసుకోకపోతే, రాష్ట్రవ్యాప్తంగా అన్నివర్గాల ప్రజలను, వినియోగదారులను కలుపుకొని తీవ్రమైన ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, రాష్ట్ర సమితి సభ్యుడు సిరబోయిన కరుణాకర్, ఆదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.



## కొమురం భీమ్‌కు సిపిఐ నేతల ఘన నివాళి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఆదివాసీ హక్కుల కోసం పోరాడిన విప్లవ యోధుడు కొమురం భీమ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పలువురు సిపిఐ నాయకులు అన్నారు. కొమురం భీమ్ వర్ధంతి సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో మఖ్దూంభవన్‌లో గురువారం ఆయన చిత్రపటానికి సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామావత్ అంజయ్య నాయక్, ఎఐవైఎఫ్ జాతీయ కార్యదర్శి డాక్టర్ సయ్యద్ వలీ ఉల్లా ఖాద్రి, ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మర్రి శ్రీమాన్, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్టా లక్ష్మణ్, ఎఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి అన్వర్ తదితరులు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆదివాసీల హక్కులు, స్వాభిమాన పరిరక్షణ కోసం కొమురం భీమ్ సాగించిన పోరాటాన్ని నాయకులు ఈ సందర్భంగా స్మరించుకున్నారు.

## ఎఎన్ఎంలకు 100 శాతం గ్రాస్ శాలరీ ఇవ్వాలి



హామీ అమలు చేసేవరకూ పోరాటం ఆగదు : ఎం.నరసింహ

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** నేషనల్ హెల్త్ మిషన్‌లో పనిచేస్తున్న ఎఎన్ఎంలకు ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు 100 శాతం గ్రాస్ శాలరీ (బేసిక్+హెచ్ఆర్ఎ+డిఎ) అమలు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ స్పష్టం చేశారు. ఎఎన్ఎంల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ గురువారం ఎఐటియుసి ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ 2023లో ఎఎన్ఎంలు రెగ్యులరైజేషన్ కోసం పోరాటం చేసిన నేపథ్యంలో 100శాతం గ్రాస్ శాలరీ అమలుపై అధ్యయనం చేసేందుకు అప్పటి హెల్త్ సెక్రటరీ మెమో నం.7716/G/20231 ద్వారా 2023 సెప్టెంబర్ 2న ఐఎఎస్ అధికారితో కూడిన త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేశారని తెలిపారు.
2024లో కమిటీ సమావేశమై కార్మిక సంఘాల నాయకులతో చర్చలు జరిపిందన్నారు. అయితే కమిటీ నివేదిక ప్రభుత్వానికి చేరిందా లేదా అన్న దానిపై స్పష్టత లేదని పేర్కొన్నారు. కమిటీ నివేదికను బహిర్గతం చేసి ఎఎన్ఎంలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రస్తుత ప్రభుత్వం అమలు చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రభుత్వాలు మారినా ఉద్యోగులకు ఇచ్చిన హామీలు, హక్కులు కొనసాగాల్సిందేనని పేర్కొన్నారు.
**రిటైర్మెంట్ బెనిఫిట్లు కల్పించాలి..** ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోట రామాంజనేయులు మాట్లాడుతూ దశాబ్దాలుగా సేవలందిస్తున్న ఎఎన్ఎంలకు రిటైర్మెంట్ సమయంలో సరైన ప్రయోజనాలు అందడంలేదన్నారు. 20ఏళ్ల సేవ పూర్తి చేసినవారికి రూ.10లక్షల లైఫ్‌టైమ్ గ్రాట్యుటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ ఉద్యోగులకు అమలు చేస్తున్న తరహాలో తెలంగాణలోనూ ఎఎన్ఎంలకు 100 శాతం గ్రాస్ శాలరీ ఇవ్వాలని కోరారు. అలాగే ప్రతి ఎఎన్ఎంకు రూ.10లక్షల హెల్త్ ఇన్సూరెన్స్, రూ.10లక్షల లైఫ్ ఇన్సూరెన్స్ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ధర్నాలో ఎఐటియుసి హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు బొడ్డుపల్లి కిషన్, తెలంగాణ రాష్ట్ర రెండో ఎఎన్ఎం సంఘం అధ్యక్షురాలు జక్కుల పద్మ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కృష్ణవేణి, పి.పద్మ, ధనలక్ష్మి, సరిత, రాధాకుమారి, సహాయ కార్యదర్శులు సల్వాది నిర్మల, లీలావతి, పద్మజ, మంగమ్మ, కోశాధికారి రాజేశ్వరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో యాంత్రికీకరణ పథకం ప్రారంభం

కేంద్ర మార్గదర్శకాల కోసం ఎదురు చూపులు
ఎస్‌టి, ఎస్‌సిలకు 60 శాతం..
బిసి ఇతర రైతులకు 40 శాతం సబ్సిడీ
మంత్రి తుమ్మల



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** చిన్న, సన్నకారు రైతులకు ప్రయోజనం చేకూరేలా వ్యవసాయ యాంత్రికరణ పథకాన్ని అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల వాటాలతో పథకాన్ని అమలు చేయనున్నామన్నారు. లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం జారీ చేయాల్సిన మార్గదర్శకాలు అందిన వెంటనే లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టి, రైతులకు పథకం ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. గురువారం సచివాలయంలో వ్యవసాయ యాంత్రీకరణ పథకపంపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయ శాఖ ముఖ్య కమీషనర్ సురేంద్ర మోహన్, డైరెక్టర్ బి.గోపి, హాకా ఎం.డిలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2025–26 నుంచి వ్యవసాయ యాంత్రికీకరణ పథకాన్ని పునరుద్ధరించి అమలు చేస్తున్నామని తెలిపారు. 2025–26లో పథకానికి రూ.71కోట్లు కేటాయించి రూ.63కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. 2026–27లో రైతులకు మరింత విస్తృతంగా యాంత్రికీకరణ ప్రయోజనాలు అందించేందుకు రూ.147.99 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. రైతులు తమకు నచ్చిన ఎంప్యానెల్ కంపెనీ నుంచి వ్యవసాయ పరికరాలను కొనుగోలు చేసుకునేలా వెసులుబాటు కల్పించాలని మంత్రి సూచించారు. సబ్సిడీ మొత్తాన్ని నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసే విధానం అమలు చేయనున్నట్లు తెలిపారు. దీంతో రైతులు వివిధ కంపెనీల ధరలు, నాణ్యతను పరిశీలించి తమకు అనుకూలమైన పరికరాన్ని కొనుగోలు చేసుకోవచ్చన్నారు. సబ్సిడీ నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేయడం వల్ల మధ్యవర్తుల ప్రమేయం తగ్గి పథకంలో పారదర్శకత పెరుగుతుందని చెప్పారు. ఈ పథకం కింద ఎస్‌సి, ఎస్‌టి రైతులకు 60 శాతం, బిసి, ఇతర రైతులకు 40 శాతం సబ్సిడీ అందించనున్నట్లు తెలిపారు.
**37 రకాల పరికరాలు :** వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద ప్రస్తుతం 37 రకాల వ్యవసాయ పరికరాలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తుమ్మల తెలిపారు. గతంలో 19 రకాల పరికరాలు మాత్రమే ఉండగా, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వాటి సంఖ్యను పెంచినట్లు చెప్పారు. పవర్ టిల్లర్, ఎలక్ట్రిక్ టిల్లర్/వీడర్, డిస్క్ ప్లౌ, కల్టివేటర్, రోటావేటర్, సీడ్‌కంఫెర్టిలైజర్ డ్రిల్, మల్టీక్రాప్ ప్లాంటర్, పవర్ వీడర్, కిసాన్ డ్రోన్, కంబైన్ హార్వెస్టర్, థ్రెషర్, మొక్కజొన్న షెల్లర్, పసుపు బాయిలర్, పసుపు పాలిషర్, ప్యాడీ మొబైల్ డ్రైయర్, స్ట్రా బేలర్, మల్చర్, బ్రష్ కట్టర్ తదితర పరికరాలు ఇందులో ఉన్నాయని తెలిపారు. సాగు విధానాల్లో మార్పులు, కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని దృష్టిలో ఉంచుకుని పథకం అమలు మధ్యలోనూ రైతులకు ఉపయోగపడే కొత్త పరికరాలను చేర్చుకునేలా విధానాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. యాంత్రీకరణ పథకంలో ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ల (ఎఫ్‌పిఓలు)ను భాగస్వాములను చేయాలని, తద్వారా రైతులకు అవసరమైనప్పుడు అద్దెకు అందించే అవకాశాలను పరిశీలించాలని ఆదేశించారు. యాంత్రీకరణ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు రైతుల అభిప్రాయాలను కూడా సేకరించాలని అధికారులను ఆదేశించారు.

## తెలంగాణ నుంచి నైరుతి నిష్క్రమణ

### వారం రోజులపాటు పొడి వాతావరణం

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో నైరుతి రుతుపవనాల ఉపసంహరణ ప్రక్రియ మరింత వేగవంతమైందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. గురువారం నాటికి మహారాష్ట్రలోని మిగిలిన ప్రాంతాలతో పాటు గోవా, కర్ణాటక, తెలంగాణ, ఒడిశాలోని కొన్ని ప్రాంతాలు, అలాగే జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్‌లలోని మరికొన్ని ప్రాంతాల నుంచి నైరుతి రుతుపవనాలు మరింతగా ఉపసంహరించుకున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం నైరుతి రుతుపవనాల ఉపసంహరణ రేఖ 27.5 డిగ్రీల ఉత్తర అక్షాంశం, 86.5 డిగ్రీల తూర్పు రేఖాంశం నుంచి సుపాల్, రాంచీ, సుందర్‌గఢ్, బర్గఢ్, బీజాపూర్, హైదరాబాద్, బెళగావి, పనాజీ మీదుగా 15 డిగ్రీల ఉత్తర అక్షాంశం, 72 డిగ్రీల తూర్పు రేఖాంశం వరకు విస్తరించి ఉందని వాతావరణ కేంద్రం అధికారులు వివరించారు. తెలంగాణలో ఈ తిరోగమన రేఖ తాండూర్, వికారాబాద్, హైదరాబాద్, జనగాం, భూపాలపల్లి మీదుగా కొనసాగుతోందన్నారు.
ఇదిలా ఉండగా, నిన్న ఉపహిమాలయన్ పశ్చిమ బెంగాల్ నుంచి దక్షిణ అంతర్గత కర్ణాటక వరకు విస్తరించి ఉన్న ద్రోణి, అనంతరం తూర్పు ఉత్తరప్రదేశ్ నుంచి రాయలసీమ వరకు కొనసాగి, గురువారం తెల్లవారుజామున బలహీనపడినట్లు చెప్పారు. ఏడు రోజులపాటు తెలంగాణ వ్యాప్తంగా ప్రధానంగా పొడి వాతావరణం కొనసాగనున్నట్లు అధికారులు అంచనా వేశారు.

## అగ్రిగోల్డ్ బాండ్ల సేకరణకు 10 కేంద్రాలు ఏర్పాటు చేయాలి

సిఐడి డిజి చారుసిన్హాకు పశ్య పద్మ వినతి



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలంగాణలో అగ్రిగోల్డ్ బాధితుల బాండ్లు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, కొనుగోలు చేసిన స్థలాలకు సంబంధించిన వివరాలను సులభంగా సమర్పించేందుకు ఉమ్మడి జిల్లాల స్థాయిలో 10 బాండ్ల సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని తెలంగాణ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు పశ్య పద్మ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం సిఐడి డిజి చారుసిన్హాను కలిసి ఆమెకు వినతిపత్రం అందజేశారు. తెలంగాణలో ప్రస్తుతం బాండ్ల సేకరణకు ఉన్న పరిమిత కేంద్రాల కారణంగా దూర ప్రాంతాల్లోని బాధితులు తమ వివరాలు సమర్పించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పశ్య పద్మ తెలిపారు. ఉమ్మడి జిల్లాల స్థాయిలో 10 కేంద్రాలను ఏర్పాటు చేస్తే సామాన్య ప్రజలు తమ అగ్రిగోల్డ్ బాండ్లు, ఫిక్స్‌డ్ డిపాజిట్ల వివరాలు, కొనుగోలు చేసిన స్థలాలకు సంబంధించిన పత్రాలను సులభంగా అందజేయగలరని పేర్కొన్నారు. కేంద్రాల సంఖ్యను పెంచే అంశంపై ఆంధ్రప్రదేశ్ సిఐడికి లేఖ రాస్తామని డిజి చారుసిన్హా హామీ ఇచ్చినట్లు పశ్య పద్మ తెలిపారు. అగ్రిగోల్డ్ బాధితుల సమస్యను దృష్టిలో ఉంచుకుని త్వరితగతిన 10 బాండ్ల సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేసేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని కోరారు.

### సిఇసి వెంటనే రాజీనామా చేసి

## దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన ఓటు హక్కును కాలరాసేందుకు జరుగుతున్న ప్రయత్నాలను సహించేది లేదని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఓటు హక్కును హరించడమంటే నేరుగా ప్రజాస్వామ్యం పైనే దాడి చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం న్యూఢిల్లీలో డిప్యూటీ సిఎం మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ తన పార్టీ ప్రయోజనాల కోసం కానీ, తన వ్యక్తిగత ఓటు కోసం కానీ పోరాటం చేయడం లేదన్నారు. దేశంలోని కోట్లాది మంది పౌరుల ఓటు హక్కును కాపాడేందుకే ఆయన పోరాడుతున్నారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు తమ ప్రభుత్వాన్ని స్వయంగా ఎన్నుకునేందుకు ఓటు హక్కు అత్యంత కీలకమని, అలాంటి ప్రాథమిక హక్కును లాక్కునే ప్రయత్నాలు ఆందోళనకరమన్నారు. పౌరులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించడమే కాంగ్రెస్ ప్రాథమిక బాధ్యతగా రాహుల్‌గాంధీ భావిస్తున్నారని తెలిపారు. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరుగుతున్నాయనే విశ్వాసాన్ని ప్రజల్లో కల్పించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు. అయితే ప్రస్తుతం ఎన్నికల వ్యవస్థ తీరుపై ప్రతి ఓటరులోనూ అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు.
ఎన్నికల సంఘం సభ్యులే లోపాలు జరుగుతున్నాయని అంగీకరిస్తున్న పరిస్థితుల్లో, తనపై వస్తున్న ఆరోపణల విషయంలో పారదర్శకతను నిరూపించుకోవాల్సిన బాధ్యత కేంద్ర ఎన్నికల సంఘంపైనే ఉందని భట్టి అన్నారు. లోపాలను సరిదిద్దాల్సిన ఎన్నికల సంఘం.. ప్రతిపక్షాలు, రాహుల్‌గాంధీ అబద్ధాలు చెబుతున్నారంటూ ప్రెస్‌నోట్లు విడుదల చేయడం సరికాదని మండిపడ్డారు. దేశంలో జరుగుతున్న పరిణామాలకు బాధ్యత వహిస్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ తక్షణమే పదవికి రాజీనామా చేసి, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు.

### ప్రజాస్వామ్య వ్యవస్థల అధ్యయనం ద్వారా..

## పార్లమెంటరీ విధానాలపై మరింత అవగాహన

తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** స్విట్జర్లాండ్ దేశంలోని బెర్న్ సిటీలో ఉన్న చారిత్రాత్మక పార్లమెంట్ భవనాన్ని తెలంగాణ శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ గురువారం సందర్శించారు. కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (సిపిఎ) ఆధ్వర్యంలో చేపట్టిన విదేశీ అధ్యయన పర్యటనలో భాగంగా తెలంగాణ శాసనవ్యవస్థ ప్రతినిధుల బృందం స్విట్జర్లాండ్ పార్లమెంట్ భవనాన్ని సందర్శించింది. స్విట్జర్లాండ్ పార్లమెంటరీ వ్యవస్థ, ప్రజాస్వామ్య సంప్రదాయాలు, శాసనసభల పనితీరు, చట్టాల రూపకల్పన విధానాలు, ప్రజాప్రతినిధుల బాధ్యతలు వంటి అంశాలపై అధ్యయనం చేయడం ఈ పర్యటన ముఖ్య ఉద్దేశమని స్పీకర్ ప్రసాద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో శాసనసభలు అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తాయని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా చట్టాలను రూపొందించడం, ప్రభుత్వ విధానాలపై చర్చించడం, ప్రజా సమస్యలకు పరిష్కార మార్గాలను అన్వేషించడం ప్రజాప్రతినిధుల ప్రధాన బాధ్యత అని చెప్పారు.
ప్రపంచంలోని వివిధ దేశాల పార్లమెంటరీ వ్యవస్థలను అధ్యయనం చేయడం ద్వారా ప్రజాస్వామ్య విలువలు, శాసనసభల నిర్వహణ, పారదర్శకత, జవాబుదారీతనం వంటి అంశాలపై మరింత అవగాహన పెంపొందించుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ పర్యటనలో శాసనసభ సెక్రెటరీ రెండ్ల తిరుపతి, శాసనమండలి సెక్రెటరీ డాక్టర్ నరసింహాచార్యులు, శాసనసభ స్పీకర్ ఓఎస్‌డి వెంకటేష్ పాల్గొన్నారు.










## క్షయ రహిత సమాజమే లక్ష్యం

### కలెక్టర్ హరిత




**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేసి ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించాలని కలెక్టర్ హరిత పిలుపునిచ్చారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన 'క్షయ నిర్మూలనకు యువత సన్నద్ధం టిబి ముక్త్ పంచాయతీలు' కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. క్షయ అంటువ్యాధి అని, ప్రారంభంలోనే గుర్తించి ఆరు నెలల పాటు చికిత్స, పౌష్టికాహారం అందిస్తే పూర్తిగా నయమవుతుందని తెలిపారు. గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తూ లక్షణాలున్న వారిని వైద్య సిబ్బందికి చేరవేయాలని సూచించారు. అనంతరం క్షయ రహిత పంచాయతీలుగా ఎంపికైన గోవింద్ పూర్, పోతేపల్లి, పవార్ గూడ, సాంగ్వి, ఇటిక్యాలపహాడ్, దాబా గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు, వైద్య సిబ్బందిని ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ నాగేంద్ర, జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ వెంకట్, అధికారులు, వైద్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బౌద్ధ మహాసభ ప్రచార ప్రతుల ఆవిష్కరణ



**ప్రజాపక్షం/మావల:** కైలాస్‌నగర్‌లోని అశోక బుద్ధ విహార్‌లో గురువారం భారతీయ బౌద్ధ మహాసభ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నజాడే ప్రజ్ఞాకుమార్ గోడ ప్రతులను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 14న ధమ్మచక్ర ప్రవర్తన దినం, 20న అశోక విజయదశమి, 26న వర్షవాస్ సమాప్తి వేడుకలను అంబేద్కర్ చౌక్, బుద్ధ విహార్‌లలో ఘనంగా నిర్వహిస్తున్నామని, బౌద్ధ ఉపాసకులు, అంబేద్కర్ వాదులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో గుల్షన్ బన్సోడే, కాంతరావు, రాందాస్ భలేరావు, అనితాబాయి తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా బాలికల విద్యాలయం కలెక్టర్ తనిఖీ



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** పాఠశాల పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయంటూ నిర్వాహకులపై కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం సిరికొండ మండలం పెద్దవాల్గోట్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను, వంట గది, స్టోర్‌రూమ్ తరగతి గదులను పరిశీలించారు. పరిసరాలు పిచ్చిమొక్కలతో నిండి అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించి నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థినులు విష కీటకాల బారిన పడితే ఎవరు బాధ్యులని నిలదీశారు. వెంటనే పరిసరాలను శుభ్రం చేయించాలని, దోమలు వృద్ధి చెందకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సిబ్బంది, విద్యార్థినుల హాజరును ఎఫ్ఆర్ఎస్ విదానంలో అమలు చేస్తున్నారా లేదా అన్నది పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక తహసీల్దార్ రవీందర్, ఎంపిడిఒ ఆరిఫ్ అహ్మద్, ఎంఇఒ రాములు, కెజిబివి స్పెషల్ ఆఫీసర్ షేక్ పర్వీన్ తదితరులున్నారు.

## ప్రకృతిని పూజించే పండగే బతుకమ్మ

### 'ఆల్ఫోర్స్' విద్యాసంస్థల చైర్మన్ నరేందర్‌రెడ్డి



**ప్రజాపక్షం/భైంసా :** భైంసా పట్టణంలోని ఆల్ఫోర్స్ విద్యాసంస్థలో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా బతుకమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్యార్థులు రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలను అలంకరించి పూజించారు. అనంతరం జమ్మిచెట్టుకు పూజలు నిర్వహించి ముందస్తు దసరా సంబరాలు జరుపుకున్నారు.'బతుకమ్మా బతుకమ్మా ఉయ్యాలో' అంటూ విద్యార్థులు సంప్రదాయ గీతాలు ఆలపిస్తూ సాంస్కృతిక నృత్యాలతో సందడి చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ వి. నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్లో బతుకమ్మ పండుగకు విశిష్ట స్థానం ఉందన్నారు.ప్రకృతిని, పూలను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ సొంతమని పేర్కొన్నారు.విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు.

## వాట్సాప్‌లోనే ప్రజా సమస్యల పరిష్కారం

### కలెక్టర్ కుమార్ దీపక్

**ప్రజాపక్షం / నస్పూర్:** ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు మంచిర్యాల కలెక్టరేట్‌తో పాటు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పేషీలో ప్రత్యేక వాట్సాప్ నంబర్లను అందుబాటులోకి తెచ్చినట్లు కలెక్టర్ కుమార్ దీపక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు ఈ సదుపాయం కల్పించామన్నారు. ఇకపై ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పనిలేకుండా మంచిర్యాల కలెక్టరేట్ నంబర్ 9492123642, మంత్రి పేషీ నంబర్ 8500689596 ద్వారా నేరుగా ఇంటి నుంచే అధికారులకు ఫిర్యాదులు పంపవచ్చని పేర్కొన్నారు. ఈ నంబర్లకు ఫోన్ కాల్స్ చేయకుండా కేవలం వాట్సాప్ మెసేజ్ రూపంలోనే వివరాలు, ప్రాంతం, ఆధారాలు, ఫొటోలను జత చేసి పంపాలని సూచించారు. అందిన ఫిర్యాదులను సంబంధిత అధికారులు తక్షణమే పరిశీలించి సమస్యల పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకుంటారని స్పష్టం చేశారు.

# విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### మంత్రి వివేక్ వెంకటస్వామి

### మోడల్ స్కూల్‌లో 'సిఎం బ్రేక్‌ఫాస్ట్' పథకం ప్రారంభం



**ప్రజాపక్షం / మందమర్రి :** ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకునే సిఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని అమలు చేస్తున్నామని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, కర్మాగారాలు, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. గురువారం మందమర్రి మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ఈ పథకాన్ని ప్రారంభించి విద్యార్థులతో కలిసి అల్పాహారం స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థులకు పౌష్టికాహారం అందించి వారి ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు చదువుపై శ్రద్ధ పెంచేందుకే ప్రభుత్వం ఈ ప్రతిష్ఠాత్మక పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. తాను ఎంపిగా ఉన్న సమయంలో నిధులు తెచ్చి ఇక్కడ మోడల్ స్కూల్ ఏర్పాటు చేశానని, ఇప్పుడు అది తెలంగాణ పబ్లిక్ స్కూల్‌గా ఎంపిక కావడం సంతోషకరమన్నారు. విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. చెన్నూర్ నియోజకవర్గంలోని సోమన్‌పల్లిలో 2,500 మంది విద్యార్థుల కోసం రూ.200 కోట్ల వ్యయంతో అత్యాధునిక సౌకర్యాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం వేగంగా జరుగుతోందని, వచ్చే ఏడాది నాటికి ప్రారంభిస్తామని వెల్లడించారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ కేంద్రాల ద్వారా యువతకు వృత్తి విద్యా కోర్సుల్లో నైపుణ్య శిక్షణ కల్పిస్తున్నామని చెప్పారు. ప్రజాపాలనలో విద్య, వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య, తహసీల్దార్ సతీష్, ఎంపిడిఒ రాజేశ్వర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




### ఓట్ల తొలగింపుపై కాంగ్రెస్ కదనభేరి

### మందమర్రిలో మంత్రి వివేక్ ధర్నా

**మందమర్రి :** ఓట్ల తొలగింపులో చోటుచేసుకున్న అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం మందమర్రిలో కాంగ్రెస్ శ్రేణులు భారీ నిరసన చేపట్టాయి. డిసిసి అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పాత బస్టాండ్ ఫ్లైఓవర్ కింద నిర్వహించిన ఈ ధర్నాలో మంత్రి వివేక్ వెంకటస్వామి పాల్గొని మద్దతు పలికారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఓటర్ల జాబితా నుంచి పెద్దఎత్తున ఓట్లను తొలగించడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని మండిపడ్డారు. ఈ అవకతవకలపై ఉన్నతస్థాయి సమగ్ర విచారణ జరిపించాలని, ఎన్నికల వ్యవస్థలో పూర్తి పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చెన్నూరు నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాటా ఇవ్వాలి

### ఎఐటియుసి బెల్లంపల్లి రీజియన్ ప్రెసిడెంట్ బోగే ఉపేందర్



**ప్రజాపక్షం / రెబ్బెన :** సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు లాభాల్లో రూ.20 వేల వాటా చెల్లించాలని ఎఐటియుసి బెల్లంపల్లి రీజియన్ ప్రెసిడెంట్ బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. గోలేటి సిహెచ్‌పి రైల్వే మెయింటెనెన్స్ కాంట్రాక్ట్ కార్మికులకు నూతన టెండర్ ద్వారా ఉపాధి కల్పించాలని, లాభాల వాటా ఇవ్వాలని కోరుతూ గురువారం బెల్లంపల్లి ఏరియా ఎస్ఒ టు జిఎం స్వామిరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ అభివృద్ధిలో కాంట్రాక్టు కార్మికులు, లారీ డ్రైవర్లు, క్లీనర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని, అయినా కార్మిక చట్టాలు అమలు కాక శ్రమదోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యం స్పందించి కాంట్రాక్టు కార్మికులందరికీ లాభాల వాటా వెంటనే చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో కార్మికులు చల్లూరి రాజన్న, కిరణ్, మహేందర్, వినోద్ పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కిన ఎఫ్ఎస్ఒ

### టింబర్ డిపో రెన్యువల్ పర్మిషన్ కోసం రూ.20 వేలు డిమాండ్



**ప్రజాపక్షం /ఖానాపూర్ :** ఖానాపూర్ అటవీశాఖ కార్యాలయంలో ఎసిబి అధికారులు గురువారం సోదాలు నిర్వహించారు. టింబర్ డిపో రెన్యువల్‌కు అనుమతి ఇచ్చేందుకు రూ.12 వేల లంచం తీసుకుంటుండగా ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ (ఎఫ్ఎస్ఒ) అయిల్ల రవీందర్‌ను ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు తెలిపారు.ఎసిబి డిస్‌పి మధు తెలిపిన వివరాల ప్రకారం.. ఖానాపూర్ పట్టణానికి చెందిన కామోజీ రవితేజ తన టింబర్ డిపో రెన్యూవల్ కోసం ఆగస్టు నెలలో అటవీశాఖకు దరఖాస్తు చేసుకున్నాడు. పర్మిషన్ కోసం ఎఫ్ఎస్ఒ రవీందర్ రూ.20 వేల లంచం డిమాండ్ చేసినట్లు ఎసిబికి ఫిర్యాదు అందింది. తాను అంత మొత్తం చెల్లించలేనని రవితేజ చెప్పినా,లంచం ఇస్తేనే అనుమతి ఇస్తానని రవీందర్ చెప్పినట్లు అధికారులు తెలిపారు.చివరకు రూ.12 వేలకు ఒప్పందం కుదరడంతో రవితేజ ఎసిబి అధికారులను ఆశ్రయించాడు. ముందస్తు ప్రణాళికలో భాగంగా రవితేజ నుంచి రవీందర్ లంచం తీసుకుంటుండగా ఎసిబి అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. అనంతరం అటవీశాఖ కార్యాలయంలో సోదాలు నిర్వహించారు. లంచం ఇవ్వడం, తీసుకోవడం రెండూ నేరమేనని ఎసిబి డిఎస్‌పి మధు తెలిపారు.

## బతుకమ్మ వేడుకలకు భారీ ఏర్పాట్లు

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



**ప్రజాపక్షం /పటాన్‌చెరు :** మహిళలకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ, పండుగను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు పటాన్‌చెరు నియోజకవర్గంలో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. గురువారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు కట్టపై 18న నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ వేడుకల కోసం చేపడుతున్న ఏర్పాట్లను సైబరాబాద్ మున్సిపల్ అధికారులతో పాటు మాజీ ప్రతినిధులు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ పరిశీలించారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా పటాన్‌చెరు జెపి కాలనీ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలకు చెందిన వేలాది మంది మహిళలు సాకి చెరువు కట్టకు తరలి వస్తారని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. బతుకమ్మలను నిమజ్జనం చేసే ఘాట్ వద్ద భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిభించిచేలా బతుకమ్మ వేడుకల్లో సినీ, జాన పద కళాకారులతో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. సాకి చెరువుతోపాటు బండల గూడ, రామచంద్రాపురం, అమీన్పూర్, బీరం గూడ, తెల్లాపూర్, ముత్తంగి, బొల్లారం పరిధిలోని బతుకమ్మ ఘాట్లను సైతం సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కుమార్ యాదవ్, మాజీ ఎంపిపి యాదగిరి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్‌కుమార్, పటాన్‌చెరు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జ్యోతిరెడ్డి, డిఇ కృష్ణవేణి, ఎఇలు లావణ్య, సైజన్, తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ కోతలపై రైతుల పోరు

### జాతీయ రహదారిపై రాస్తారోకో



**ప్రజాపక్షం / భీమారం/ జైపూర్:** అప్రకటిత కరెంట్ కోతలకు నిరసనగా భీమారం మండల కేంద్రంలో గురువారం రైతులు రోడ్డెక్కారు. మంచిర్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పిలుపు మేరకు మండలంలోని వివిధ గ్రామాల రైతులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. ఆవడం క్రాస్ రోడ్ నుంచి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించిన అన్నదాతలు.. అనంతరం జాతీయ రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. దీంతో రహదారిపై ట్రాఫిక్ పూర్తిగా స్తంభించి వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న విద్యుత్ శాఖ ఎఇ ఘటనా స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడారు. డిఇతో ఫోన్‌లో మాట్లాడించి, ప్రస్తుతం ఇస్తున్న సరఫరాకు అదనంగా మరో 4 గంటల విద్యుత్ అందిస్తామని లిఖితపూర్వక హామీ ఇప్పించడంతో రైతులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల్లో విద్యా ప్రమాణాలు పెంచాలి

### వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

### బోర్డు పరీక్షలకు ఇప్పటి నుంచే పకడ్బందీ ప్రణాళిక

### కలెక్టర్ భవేశ్ మిశ్రా




**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని మెరుగుపరిచి,విద్యా ప్రమాణాలను మరింత పెంచేలా ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు.చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారికి ప్రత్యేక బోధన అందించాలని సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం విద్యాశాఖపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ప్రతి విద్యార్థి అన్ని సబ్జెక్టుల్లో ప్రగతి సాధించేలా బోధన కొనసాగించాలని,విద్యార్థుల అభ్యసన స్థాయిని ఎప్పటికప్పుడు అంచనా వేయాలని అన్నారు. క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించి, విద్యార్థులు ఏయే అంశాల్లో వెనుకబడి ఉన్నారో గుర్తించి, ఆయా అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.విద్యార్థుల్లో పాఠ్యాంశాలపై ఆసక్తి పెరిగేలా వినూత్న బోధనా పద్ధతులను అనుసరించాలని కలెక్టర్ తెలిపారు. కేవలం సిలబస్ పూర్తి చేయడానికే పరిమితం కాకుండా, విద్యార్థులు పాఠ్యాంశాలను పూర్తిగా అర్థం చేసుకునేలా బోధన సాగాలని అన్నారు. ప్రతి విద్యార్థి ప్రతిభను గుర్తించి, వారి సామర్థ్యాలకు అనుగుణంగా ప్రోత్సహించాలని సూచించారు.విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా ఉపాధ్యాయులు చొరవ చూపాలని అన్నారు. బోర్డు పరీక్షలకు విద్యార్థులను ఇప్పటి నుంచే సమగ్ర ప్రణాళికతో సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. విద్యాబోధనతో పాటు పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి భోజన్న,మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు,విద్యాశాఖ అధికారులు,ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## క్షయ నిర్మూలనకు సమష్టి కృషి

### జిల్లా రెవెన్యూ అధికారి అంబదాస్ రాజేశ్వర్




**ప్రజాపక్షం /మెదక్ :** క్షయ వ్యాధి నిర్మూలనకు అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సమష్టిగా కృషి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి అంబదాస్ రాజేశ్వర్ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో నిర్వహించిన టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.2030 నాటికి దేశాన్ని క్షయ వ్యాధి రహితంగా మార్చడమే లక్ష్యమని తెలిపారు. జిల్లాలో 13 క్షయ వ్యాధి రహిత గ్రామ పంచాయతీలను గుర్తించినట్లు చెప్పారు. ప్రస్తుతం జిల్లాలో 215 క్రియాశీల క్షయ కేసులు ఉన్నాయని, రోగులకు క్రమం తప్పకుండా మందులు, వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.గ్రామస్థాయిలో అధికారులు, ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేసి క్షయ నిర్మూలనకు కృషి చేయాలని సూచించారు. అనంతరం క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేస్తామని అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

## విలేకరులకు నూతన పరిజ్ఞానం అవసరం

### మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి







**ప్రజాపక్షం/ఆదిలాబాద్:** మారుతున్న కాలానికి అనుగుణంగా జర్నలిస్టులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి సూచించారు. రాష్ట్ర మీడియా అకాడమీ ఆధ్వర్యంలో మావలలోని స్థానిక టిటిడిసి హాల్‌లో విలేకరులకు ఏర్పాటు చేసిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని గురువారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న డిజిటల్, సోషల్ మీడియా యుగంలో వార్త వేగం కంటే వాస్తవికత, విశ్వసనీయత చాలా కీలకమని స్పష్టం చేశారు. ధ్రువీకరించని సమాచారాన్ని, అసత్య ప్రచారాలను నిరోధించి బాధ్యతాయుతంగా వార్తలను అందించడమే పాత్రికేయుల ప్రధాన కర్తవ్యమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ గ్రామీణ ప్రాంత సమస్యలను వెలుగులోకి తేవడంలో విలేకరుల పాత్ర అభినందనీయమన్నారు. అదనపు కలెక్టర్ రాజేశ్వర్ మాట్లాడుతూ సమాజ హితం కోసం శ్రమించే జర్నలిస్టులు వాస్తవాల ఆధారంగా వార్తలు అందించాలని కోరారు.

### కేస్లాపూర్ నాగోబా ఆలయంలో పూజలు

ఈ పర్యటనలో భాగంగా మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి కేస్లాపూర్ నాగోబా ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు, మెస్రం వంశీయుల ద్వారా సంప్రదాయాలు, చరిత్రను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇంద్రవెల్లిలోని అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడి స్మృ తివనాన్ని సందర్శించి మొక్కలు నాటారు.

అమరవీరుల త్యా గాలను స్మరిస్తూ స్మృతివనాన్ని మరింత అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వరరావు, ఆర్‌టిఐ మాజీ కమిషనర్ దిలీప్ రెడ్డి, డి పిఆర్ఒ విష్ణు వర్ధన్, ఆదివాసీ నాయకులు మెస్రం నాగ్‌నాథ్, గణేష్, సంతోష్, జంగు, జర్నలిస్టు ప్రతినిధులు పాల్గొన్నారు.

## మాంగళ్య షాపింగ్ మాల్ ప్రారంభం

### సినీనటి భాగ్యశ్రీ సందడి



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** వస్త్ర వ్యాపార రంగంలో నూతన ఒరవడి సృష్టిస్తూ వినియోగదారుల విశ్వాసాన్ని పొందిన ప్రముఖ మాంగళ్య షాపింగ్ మాల్ తన 34వ నూతన శాఖను నిర్మల్ పట్టణంలో అత్యంత వైభవంగా ప్రారంభించింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రముఖ సినీ నటి భాగ్యశ్రీ ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్ర జ్వలన చేసి మాల్‌ను అధికారికంగా ప్రారంభించారు. ఉదయం నుంచే అభిమానులు,పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో మాల్ ప్రాం గణమంతా కోలాహలంగా మారింది. రిబ్బన్ కటింగ్ అనంతరం నటి భాగ్యశ్రీ మాల్‌లోని వివిధ విభాగాలను సందర్శించి, అభిమానులతో ముచ్చటించారు. కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నిర్మల్ జిల్లాగా అవతరించాక మాంగళ్య వంటి అతిపెద్ద గ్రూప్ ఇక్కడ శాఖను ప్రారంభించడం అభినందనీయమన్నారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు, పెళ్లిళ్లు, శుభకార్యాల షాపింగ్ కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండానే అత్యుత్తమ నాణ్యమైన వస్త్రాలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. అలాగే ఎంపి మహేష్, మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కుసుమ వెంకట రత్నంబాబు తదితరులు హాజరై నిర్మల్ ప్రజలకు మాంగళ్య సేవలు అందుబాటులోకి రావడం పట్ల హర్షం వ్యక్తం చే శారు. మాంగళ్య షాపింగ్ మాల్ డైరెక్టర్లు మాట్లాడుతూ 2012లో వరంగల్‌లో ప్రారంభమైన తమ సంస్థ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో విజయవంతంగా విస్తరించిందని తెలిపారు.

# సైబర్‌మోసాలు నివారణకు... ప్రపంచవ్యాప్త చట్టాన్ని ఏర్పాటు చేద్దాం

## ప్రధాని మోదీ పిలుపు

**న్యూఢిల్లీ :** సరిహద్దుల సైబర్ మోసాలు, పెరుగుతున్న డీప్‌ఫేక్‌ల ముప్పును ఎదుర్కోవడానికి ఒక ప్రపంచవ్యాప్త చట్టం ఏర్పాటు చేయాలని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ గురువారం పిలుపునిచ్చారు. ఇటువంటి మోసాలు ప్రజల దాకా చేరకముందే వాటిని నివారించేందుకు ప్రభుత్వాలు, టెక్నాలజీ కంపెనీలు, టెలికాం ఆపరేటర్లు, ఆర్థిక సంస్థలు కలిసికట్టుగా ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని ప్రధాని మోదీ కోరారు. సైబర్ మోసాలను ఎదుర్కోవడంలో భారతదేశం గణనీయమైన అనుభవాన్ని సంపాదించినదని, ఆ అనుభవాలను ప్రపంచంతో పంచుకోవడానికి సిద్ధంగా ఉందన్నారు. సైబర్ మో సాలు, సైబర్ నేరాలు సరిహద్దులను గౌరవించవని మోదీ హెచ్చరించారు. 'సాంకేతికత విశ్వాసాన్ని పొందినప్పుడే అది విస్తృతస్థాయికి చేరుకుంటుం ది. సైబర్ మోసాలు, సైబర్ నేరాలు సరిహద్దులను గౌరవించవని మీ అందరికీ తెలుసు. అవి ఇప్పటికే హద్దులు దాటాయి' అని ఆయన ఇక్కడ జరిగిన ఇండియా మొబైల్ కాంగ్రెస్(ఐఎంసి)–2026 కార ్యక్రమంలో ప్రసంగించిన సందర్భంగా వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైబర్ నేరాల సరిహద్దుల సరిహద్దుల స్వభావాన్ని హైలెట్ చేశా రు. ఒక దేశంలో కూర్చున్న వ్యక్తి మరొక దేశం సహాయంతో మూడవ దేశంలో నేరానికి పాల్పడగలడని తెలిపారు.'డీప్‌ఫేక్‌లు ఎంత పెద్ద సవాల్‌గా మారాయో మనం కూడా చూస్తున్నాం' అని ప్రధాని మోదీ అన్నారు. ఇలాంటి కొత్త ముప్పులను ఎదుర్కోవడానికి దేశాలన్నీ ఒక ప్రపంచవ్యాప్త చట్టంపై కలిసి పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన జోడించారు. 'ప్రభుత్వాలు, టెక్నాలజీ కం పెనీలు, టెలికాం ఆపరేటర్లు, ఆర్థిక సంస్థలు అన్నీ ఈ చట్టంతో అనుసంధానం కావాలి.భారతదేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా, రాబోయే దశాబ్దపు మొబైల్ మార్కెట్ మార్గసూచిని రూపొందించడంలో ఇండియా మొబైల్ కాంగ్రెస్ కీలకపాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు. గురువారం ఉదయం మరణవార్త వెలువడిన నటుడు నానా పటేకర్‌ను ఒక ప్రతిభావంతుడైన కళాకారుడిగా అభివర్ణిస్తూ ప్రధాని నివాళులు అర్పించారు. ఇండియన్ మొబైల్ కాంగ్రెస్–2026 ప్రారంభోత్సవ సమావేశానికి హాజరైన వారిలో కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, భారతీ గ్రూప్ చైర్మన్ సునీల్ భారతీ మిట్టల్, రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ చైర్మన్ ఆకాశ్ అంబానీ, ఆదిత్య బిర్లా గ్రూప్ చైర్మన్ కుమార్ మంగళం బిర్లా ఉన్నారు.

# మహిళా డ్రగ్ ట్రాఫికర్ నుంచి 516 హెరాయిన్ రూ.48.5లక్షలు స్వాధీనం

**ఇండోర్ :** ఓ మహిళ వద్ద నుంచి రూ.48.5లక్షలు విలువ గల మాదకద్రవ్యాలు పోలీసులు స్వాధీనం చేసుకున్ననట్లు క్రైమ్ బ్రాంచ్ డిసిపి రాజేష్ కుమార్ త్రిపాఠి తెలిపారు. వివరాల ప్రకారం, సీమానాథ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఆమె నుంచి 516గ్రాములు హెరాయిన్, రూ.48.5లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో అక్రమ మాదక ద్రవ్యాల విక్రయం ద్వారా ఈ డబ్బును కూడబెట్టినట్లు తెలిపారు. త్రిపాఠి ప్రకారం ముంబైలోని సమర్థ అధికారి సీమానాథ్‌కు తన వాదనను వినిపించుకునేందుకు అవకాశం కల్పించారు. అయితే ఆమె స్వయంగా గాని, ఆమె తరపున మరెవరైనా గానీ విచారణకు హాజరు కాలేదు. అలాగే ఎలాంటి లిఖితపూర్వక సమాధానం లేదా పత్రాలు సమర్పించలేదు. ఒక మహిళ నుంచి మాదకద్రవ్యాల కేసులో ఇంత పెద్ద మొత్తంలో నగదు స్వాధీనం చేసుకోవడం ఇండోర్‌లో ఇదే మొదటిసారి అని త్రిపాఠి తెలిపారు. సీమానాథ్‌పై మొత్తం 13 కేసులు నమోదు కాగా, వాటిలో మూడు అక్రమ మాదకద్రవ్య కేసులు వున్నాయని డిసిపి తెలిపారు. అక్రమంగా ఆస్తులు ఆక్రమించుకున్నవారు, స్మగ్లర్లు, విదేశీమారక ద్రవ్య ఉల్లంఘనలు వంటి నేరాలు సఫేమా చట్టం కిందకు వస్తాయన్నారు.




























Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Plot No 302, Venkata Sai Towers, Nehrunagar, KHAMMAM 507 002 Telangana State. RNI TELTEL /2018/76759, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com